GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
INDEXING FOR TELUGU MANUSCRIPT

Sl. No.	Particulars	Details
1	Language	TELUGU
2	Material	Paper Mss.
3	Bundle Number	TEL B 0013
4	Work Number	D 0658
5	Page No (From... To)	1 to 51
6	Name of the Work	MULLA RAMAYANAMU
7	Subject	MULLA RAMAYANAMU

B. 13
D. 28, 525
D, 583, 658
D. 1198, 3171
D. 2108, 2112
D. 1870, 2179
D. 1961,

Mollarāmāyanamu 624

D 658

మా॥ [illegible] ——

[illegible] — — [illegible] — — — ౨ -

[illegible]

[illegible]

[illegible] గ్రంథములు [illegible]

గా [illegible] గ్రంథములు [illegible]

[illegible] అనుసరించి [illegible]

శ్రీవిఘ్నమస్తు
శుభమస్తు అస్తు

౧ శ్రీమహిమాభిరాముడు వశిష్ఠమహామ్ముని పూజితుండు సూ
త్రామవర్ధనాకళాభరణరక్షకుడాశ్రితపోషకుండు దూ
ర్వామలసన్నిభాంగుడు మహాగుణశాలి దయాపరుండు శ్రీ
రాముడు బ్రోచు భక్తతతి రంజిలునట్లుగ నెల్లకాలమున్
శ్రీనగమందిరుండమరసేవితుడర్కశశాంక పతాళి స
౨ న్మానిమతీపయోబుధిననాయకుడబ్జభవామరేశ్వర
ధ్యానలసత్ప్రసన్నుడతిధన్యుడశేషవిభూషణుండు పం
చాననుడైనయట్టిమలికార్జునుడిచ్చుశుభంబు లెప్పుడున్
౩ తెల్లని పుండరీకములు తేజము మెచ్చనికన్నదోయితో
నల్లనిశక్రనీలరుచి నవ్వెడుకోమలదేహకాంతితో
నల్లని పిల్లగ్రోవిరసమంజులనాదను వీనువిందుగా
గొరతలనేవిరాలిదగ గాల్పెడుదేవుడు బ్రోచుగావుతన్
౪ మించి సమస్తలోకములు మిన్నకతాదననేర్పు మీరని
ర్మించి ప్రగల్భుడై మెరసి మేలునుగీడును ప్రాణికోటికిన్
వించి ఘటించి శాస్త్రములు వేదములున్ గొనియామజుండునా
కాంచనగర్భుడిచ్చునధికంబగునాయువు నిష్టితార్థముల్
౫ చంద్రఖండకలాపుజారువామునరూపు। గలితచంచలకర్ణకనకవర్ణ

మోదకోజ్వలబాహు మూషకోత్తమవాహు। భద్రభవదను సద్భక్తసదను
సన్మునిస్తుతిపాత్రు శైలసంభవపుత్రు। ననుదినమోదు విద్యాప్రసాదు
పరశుపరాఖ్యాసుపాశాంకుశోల్లాసు। సురతరఖ్యాతు నాగోపవీతు
౬ లోకపూజితగణవంతు నేకదంతు। నతులహేరంబు సత్కరుణావలంబు
విరులరవికోటి తేజు శ్రీవిఘ్నరాజు। ప్రథితవాక్ప్రౌఢి సేవించి ప్రస్తుతింతు
౭ కరిముఖుడుంగుమారుడు వికారపు సేతుల ముద్దుచూపుచుం
గురువులు వారుచున్నెదుట గుప్పులు దాటుచు జన్నిదోయతో
శిరమును రాయుచుంగబళిజేటినచంద్రుని బట్టితియ్యగా
గరములుబాపసల్పెడు జగంబులతల్లి శుభంబు వీవుతన్
౮ సామజయుగ్మ మింపదర జల్లని నీరుపమిండి కుండలన్
ప్రేమరువంచి వంచి కడువేడుకతో జలకంబుశాయగా
తామరపువ్వు గద్దియముదంబున నుండెడు లోకమాతయా
క్షామునితల్లి లోకములు గాచు కృపామతి నెల్లకాలమున్
౯ మేలిమి మంచు గొండ నుపమింపగ జాలినయంచనెక్కితా
హ్యాళినటుంచి వచ్చు చతురాస్యునెదుర్కొని నవ్వుచేరగా
వాలికసోగకన్నుల నిరాళియొనర్చి ముదంబుశేయునా
బాలశశాంకశేఖరి కృపామతి నిచ్చు నభీష్టముల్ దగన్
౧౦ సన్నుతవిజ్ఞానసవివేకి వాల్మీకి। నఖిలవేదాగమవాసు వ్యాసు
ఘోరాంధకారప్రభారవి భారవి సత్కాంతి హిమకర శ్లోఘు మాఘు
వివిధకళాశ్రితవిఖ్యాతి భవభూతి। ప్రకటకావ్యధురీణు భట్టభాను
మానినీలోకసమ్మదభద్రుకవిభద్రు। కవితారసోల్లాసు కాళిదాసు
౧౧ స్తుతగుణాఢ్యాము నాచనసోముభీము। నవ్యమాజులవాఙ్ఘ్యునసలుపార్య
రసికుడైనట్టి శ్రీనాథు రంగనాథు। తిక్కకవిరాజు నుతియించి డోలిమించి

౧౨ తొల్లిటియంతు పుటిసత్కవి। వల్లభులను బామకూర వాఛ్రీషవకళా
మల్లులగవితారచనల। బల్లిదులైనట్టి ఘనుల భక్తిందలతున్
౧౩ గురులింగజంగమార్చన। పరుడును శివభక్తిరతుడు బాంధవహితుడున్
ధరనాతుకూరి కేసయ। వరపుత్రిని మొల్లినామవరవాగ్విభవన్
౧౪ దేశియ్యపదములు తెనుగులు సంస్కృతుల్। సంధులు ప్రాజ్ఞులు శబ్దవితతి
శయ్యలు రీతులు బాతు ప్రబంధంబు। లంతసమానంబు లర్థదృష్టి
భావార్థములుగావ్యపరిపాకములు రస। భావసముత్పత్తి పలుకుసరవి
బహువర్ణములు విభక్తులు ధాతులలకృతి। ఛందోవిలక్షణములు
౧౫ కావ్యసంపదక్రియలును నిఘంటుల్గ్రియలు। గ్రమములేమియు నెరుగ విఖ్యాతిగావ
వరపుత్రి శ్రీకంఠమల్లేశువరము చేత। నెరిగవిత్వంబుచెప్పంగ నేర్చుదాన
౧౬ చెప్పమని రామచంద్రుడు। చెప్పించిన పలుకుమీద చెప్పెదనైనా
నెప్పుడు ఇహపరసాధన। మిప్పుణ్యచరిత్ర తప్పులెంచకుడెందున్
॥అనిమరియును॥
౧౭ వలివపుసన్నబయ్యదలావాశిగ గంధపుపూతతోడుతన్
కాలదిగగానవచ్చు వలిగుబ్బచనుంగవ వీకెనొప్పుగా
దెలుగనిచెప్పుబోలుగడు తేటలమాటల గ్రొత్తరీతులన్
పాలుపవహింపకున్నమరి పొందగునే పఫహాదిశబ్దముల్
౧౮ మును సంస్కృతంబు దేటగ। దెనిగించెదిబోటు నేమి తెలియకయుండన్
తనవిద్య మెరయ గ్రమ్మర। ఘనమగు సంస్కృతము జప్పగారుచియగునే
౧౯ తేనె సోకనోరు తియ్యనయగురీతి। తోడనర్థమెల్ల దోపకున్న
గూఢశబ్దవితతి కోరుటపనియుళ్ళ। మూగచెముడు నాడుముచ్చటగును
౨౦ కందువమాటల సామెత। లందముగా గూర్చి చెప్పనది తెనుగునకున్
బొందైరుచిచ్చెవీనుల। విందై మఱికానుపించు విబుధులకెల్లన్

॥అని మఱియును॥

౨౧ రాజిత కీర్తి మున్న రఘురాము చరిత్రము సత్కవీశ్వరుల్
తేజము మెలఁగ జెప్పుటది తెల్లియు గ్రమ్మర జెప్పనేలనన్
భూజన కల్పితంబనుచు భుక్తికి మూలమటంచు నా
రాజును దైవమైన రఘురాముని తెంచిన తప్పు గల్గునే

౨౨ వారాంగన శ్రీరాముని। పేరిడి రా చిలుక బిలిచి పెంపు వహించెన్
నేరుపు గల చందంబున। యారాముని వినుతి శాయ నర్హము గాదే

౨౩ నేరిచి పొగడిన వారిని। నేరక కొనియాడు వారి నిజకృత మనుచున్
గారణమగుటకు భక్తియు। కారణమగు గాక చదువు కారణమగునే

౨౪ సల్లలిత ప్రతాప రుణ సాగరుడై విలసిల్లు దాత్రిపై
బల్లిదుడైన రాము నరపాలకు నుస్తుతి శాయ జింహకున్
బిల్లర రాజ లోకముల చేకొని యాడగ నిచ్చ ఫలమైనే
యుల్లమ వెల్లము౦దిను చున్న పుటుక పుటు కాసనేయునే

౨౫ ॥అని వితర్కించి ముదంబున నిష్టదేవతా ప్రార్థనంబును। బురాతన కవీంద్ర స్తుతియు
నుం జేసి మొల్లి రామాయణంబునకు కథాసూత్రం బెట్టిదనినా॥

౨౬ సరయు నదీ తీర సంతత స్వంగళ। ప్రాభవోన్నత భూరి వైభవంబు
కనక గోపుర హర్మ్య ఘన కవాటోజ్జ్వల। ప్రాకార గోపుర శ్రీకరంబు
గజ వాజి రథ భట గణికాతపత్ర చా।మర కేతు తోరణ మందిరంబు
ధరణీవధూటియా భరణ విభ్రమరేఖ। దర్శించి మాణిక్య దర్పణంబు

౨౭ భానుకులదీప రాజన్య పట్టభద్ర। భాసిన వరత్నరుచిర శింహాసనుజన
గనుతికెక్కి మహా మననారతంబు। ధర్మనిలయంబు భువి నయోధ్యాపురంబు

౨౮ మదన గయూధ సమగ్రదేశము గాని। కుటిల వర్తన దేశ కులము గాదు
ఆహవోర్వీజయ శ్రీహరి నివాసము గాని। క్లేశ సమత్కరా ఖ్యతము గాదు
మందర స్పందన మందిరంబగు గాని। సంతత మంజులాశ్రయము గాదు

వైరోహన గణికా సమూహ గేహము గాని। యాదిగానికర సంయుతము గాదు

౨౯ సరవి తత్పుణ్య జన నివాసంబె కాని। కఠిన నిర్దయ దైత్య సంఘంబు గాదు
కాదు కాదని కొనియాడగలిగినట్టి। పురవరాగ్రంబు సాకేత పురవరంబు

౩౦ భూరి విద్యాప్రౌఢి శారదా పీఠమై। ప్రణుతింప సత్యలోకంబు వోలె
మహనీయమగు సర్వమంగళా వాసమై। పొగడొంద కైలాస పురము వోలె
విరచిత ప్రఖ్యాత హరిచందనాఢ్యమై। యారూఢి త్రిదశాలయంబు వోలె
లలిత సంపత్ప్రౌఢి లక్ష్మీ నివాసమై। పురువైన వైకుంఠ పురము వోలె

౩౧ రాజరాజ నివాసమై తేజరిల్లి। సరవి తొత్తర దిక్భాగ నగరమధుర
సకల జగములు గొనియాడ జగతియందు। పొలుపు మీరిన సాకేత పురవరంబు

౩౨ యిమ్ముల నపురి వప్రము। కొమ్మలపై నుండి పురము కొమ్ములు వేల్పుల్
యిమ్ముల హరి పద జలజాతమ్ములు పూజింతురా గిన జప్రశ్రీతిన్

౩౩ పరువున మురువై యుండును। సురపురమున కల్పతరులు సూపరు కింపై
పరువుగ నిండు నెప్పుడు। తురగంబుల యోధ్యాపుర ప్రదేశమ్ములందున్

౩౪ దాన గుణంబుల సురపురి। యేనాడును నమర రత్నమెన్నిక కెక్కెన్
దాన గుణంబుల మిక్కిలి। యేనుగలా పురములోన యెన్నిక కెక్కెన్

౩౫ కవి గురు బుధ మిత్రాదులు। వివిదాక్షనల ఘురమున వెలదురు మిగులన్
కవి గురు బుధ మిత్రాదులు। వివిదాక్షనల ఘురమున వెలదురు తలపన్

౩౬ భోగానురాగ సంపద। భోగులవర్తింతురందు భూనుతలీలన్
భోగానురాగ సంపద। భోగులు వర్తింతురిందు భూనుతలీలన్

౩౭ ప్రకవాన్విహోత్ర సంపన్నులౌదురుగాని। రమణీయ్య రుక్మకారకులు గారు
శుభపతి త్రోజ్వల సూత్రధారులు గాని। ధర్మాది హాస్య నాటకులు గారు
వృభంయ సంధ్యాలు నువిద్యుక్త కర్ములుగాని। చలింప నలని శాచరులు గారు
తిలకించి పొగడ సత్కవిజు కాదురుగాని। తలపంగ పక్షిజాతములు గారు

౩౮ బాడబులుగాని అస్త్రరూపములు గారు। పండితులు గాని వెజ్జులపగిది గారు

దీపకులుగాని జాతినిందితులుగారు।పరమసాహసులఘ్నురి బ్రాహ్మణులెల్లా
౩౯ రాజులుకాంతియందు రతిరాజులురూపవిలాస వైఖరిన్
రాజులు ధ్యానమందు మృగరాజులు విక్రమకేళియందుగో
రాజులు భోగమందు దినరాజులు సంతత తేజమందురా
రాజులుమానమందును పురంబున రాచకొమారులందరున్
౪౦ తగదానవిఖ్యాతి దనగు చేరులుగాని।సదతాంగకుష్ఠపీడితులుగారు
నిర్మలసత్కాంతి ధర్మసూనులుగాని చచ్ఛింపనవృతభాషకులుగారు
ప్రకటవిభూతి సౌభాగ్యరుద్రులుగాని।వసుధపైరోషమానసులుగారు
కమనీయగాంభీర ఘనసముద్రులుగాని।యురుతరభంగసయ్యుతులుగారు
౪౧ వర్తకులుగాని పక్షమేవలనుగారు।భోగులేకాని పామరులెపుడుగారు
సరసులేకాని కాలకులజాడగారు।వన్నెకెక్కినయప్పురివైశ్యులెల్ల
౪౨ పంటలభాగ్యులనంగా।పంటలుపయిపంటలమర బ్రతుకుదురెపుడున్
పంటలుపాడియుగలయా।పంటలుమొదలైనకాపుప్రజలానగరున్
౪౩ కలికిచూపులబాతకరగించనేర్తురు।బ్రహ్మచారులనైన భ్రాంతికొలిపి
మధువచోరచనలవదలించనేర్తురు।కడుమునింద్రులయినుపకచ్ఛడములు
వలపులుపయిజల్లి వలపించనేర్తురు।సన్యాసులనునైన చలముపట్టి
సురతబంధములనుచూక్కింపనేర్తురు।వ్రతములునైకౌన్స్నయతులనైన
౪౪ యుచతుప్రక్కింపనేర్తురుయౌషధములు।మరులుకొనుపంగనేర్తురుమంత్రవిదుల
ధనములంకింపనేర్తురు తక్కజేసి।వాసికెక్కినయప్పురివారసతులు
౪౫ శారదగాయత్రుశాండిల్యగాలవ।కపిలకౌశికులు విఖ్యాతిగలిగి
మదనవిష్వక్సేన మాధవనారద।శుకవైజయంతి కార్జునులుగలిగి
చంద్రార్కగుహ గిరిసంభవజయవృష।కుంభబాణాదులు కొమరుమిగిలి
సుమనసాంకృత గత్రు సురభి ఐరావత పారిజాతములు సొంపారగలిగి
౪౬ బ్రహ్మనలయంబు వైకుంఠపట్టణంబు।నాగకంకణుశైలంబు నాకపురపు

తోడనేవేళజూచిన తులలదూగి।ఘనతనొప్పారునప్పురివనములెల్లా
౪౭ కనకవిలాసకుంభములు కజ్జకుచంబుల తోవిచిత్రకే
తనములు పయ్యెదావరివిడంబున గ్రాలగనింపుసొంపులన్
కనుగవలొప్పుసొంపెసగ గాఖువిభోగులు మెచ్చభోగినీ
జనములతీరుచెల్వమరు సౌధనికాయముజాంయకప్పురిన్
౪౮ మకరకచ్ఛపశంఖపద్మములుగలిగి।దనదునగరంబు పైకాలుద్రవ్వుచుండు
సరసమాధుర్య సౌభాగ్యసరణిజేసి।గురుతువహించనయప్పురికొలకులెల్ల
౪౯ అమృతధారాప్రవాహంబు నందునెపుడు।నాక్షధేనువుదివినున్నయుచితమగనె
అమృతధారాప్రవాహంబు నందునెపుడు।పెక్కుధేనువులప్పురి బోరకలుగు
౫౦ యాకరణిసకలవిభవ।శ్రీకరమై మహాప్రసిద్ధి జెలగుచు మహిమన్
నాకపురితోడ నొరయుచు।సాకేతపురంబువెలయు జగమునుతింపన్
॥అమ్మహాస్థానంబున జగదీశ్వరుడెట్టివాడనినా॥
౫౧ తనకీర్తి కర్పూరతతిచేత వాసించె।పటుతర బ్రహ్మాండ భాండమెల్ల
తనశౌర్యదీప్తిచే నినబింబమనయంబు।పగవెల్లమాగుడుపడగజేసె
తనదానవిఖ్యాతి ననుదినంబునునర్థి।దారిద్రములువెళ్లి పోవదరమె
తననీతిమహిమచే జనలోకమంతయు।తగిలిసంతతము ను పొగడదనరె
౫౨ భుజిరకౌనియాడబాహ్యుడైపరగినట్టి।వైరినృపలోక మేసహింరణుండు
దినకరాన్వయ పాథోధివనజవైరి।నిశితకౌక్షేయవాహుండుదశరథుండు
౫౩ పాటుంపడవనీతిపరులుమన్ననచేసి।పాటించిసజ్జనప్రతతినెపుడు
మనుపడెన్నడు బోరులనుగారము చేసి।మనుచునాశ్రితకోటుఘనముగాగ
వెరపెరుంగడువయిరివీరుల బోడగన్న।వెరచుదాబూక్కెడ బోరలునముచు
తలకడ ధిప్రాతములుమారి పయికొన్న।తలగుధర్మమునొండుదప్పనముచు
౫౪ సరవిబూషింపడరిగుణషట్కములను।వెలయబోషించు నిత్యంబు విప్రవరుల

భాస్కరాన్వయతేజోవిభాసితుండు।మానధుర్యుండు దశరథక్ష్మావరుండు
౫౫ విరహాతికన్యలకరువాయుకనుగవ।వరవధూలావణ్యలక్షణుండు
వినగోరడాకనాడు వీనులాలింపడు।లక్ష్యంబు చేసి త్రయక్షరములు
చిత్తంబువెడలించి జింహాగ్రమునగోరి।పలుకడు కాశ్యభాషణములు
తలపడు పుత్రకవృత్తిధనకాంక్షనేనాడు।బంధుమిత్రాశ్రితప్రతతి జెరుప
౫౬ సతతగాంభీర్యధైర్యభూషణపరుండు।వార్తకెక్కినరాజ్యవర్తనుండు
సకలభూపాలజనసభాసన్నుతుండు।ధర్మతాత్పర్యనిరతుండు దశరథుండు
౫౭ విరహాతిశయమున వృద్ధిబొందగలేక।విషధరుండును కోరవిషముబూనె
పాపంబు క్రొవ్విబొ ధరియించనోపక।పలుమారుకడగళ్ల బడియెకరులు
కందర్పశరత్రిషి నందనోపక త్రిషి।వనవాసమున శ్రుష్టివనరుభూపె
దీపించి వలపాననోపక కూర్మంబు।కుక్షిలో పలతల గ్రుక్కికొనియె
౫౮ కుంభినీకాంత తనమీది కూర్మి విడిచి।ప్రకటరాజన్యమస్తకాభరణమకులు
బారువాణిక్యదేదివ్యచరణుడయిన।దశరథాధీశుభుజపీఠి దగిలెనంత
౫౯ ఆరాజురాజ్యమందుల।వారెల్లను నిరతధర్మవర్తనులగుచున్
భూరిస్మరణవిభవమహిమలదారి ద్రుంవెరుగశ్రేష్ఠితరినేనాడున్
॥ఇట్లుమహాధైర్యుండగు దశరథేశ్వరుండు సకలనృపలోకపూజ్యంబగు రాజ్యంబు సే
యుచుండొక్కనాడు॥
౬౦ సంతానలబ్ధికై చింతించి చింతించి।శిష్టవర్తను వశిష్ఠుజూచి
తనకోర్కెబను పింప విను మునిశింహుండు।బలికెరుష్యశృంగుని వెలమిజెప్పి
ఘనుడాతడాగి పుత్రకామేష్టియనుపేర।యాగంబుసాపింపనందువలన
వినుతికెక్కినయట్టి తనయులుగల్గుట।సిద్ధంబునామాట బుద్ధిలోన
౬౧ నిలుపుమనిచెప్పి నారాజునెమ్మితోడ।నకుటిలాత్మకుడావిభాండకునిసుతుని
యలమిరావించి పుత్రకామేష్టియనెడి।జన్నమొనరించుచున్నట్టిసమయమునను
౬౨ రావణుచేతిబాధల నిరంతరముర్బడి వే మూకలై

దేవతలెల్లగూడుకొని తెల్లమిగా నెరిగింపవారిరా
జీవతనూజుడున్నెడకు శ్రమమెడకొనిపోయిచెప్పినా
దేవుడువిష్ణుపాలికి నిదిగ్గనమోక్షానిపోయియచ్చటన్
॥ అప్పురాణపురుషోత్తముంగాంచి నమస్కరించి దేవేంద్రాదిదేవతులుజూ
పి బ్రంహాయిట్లనివిన్నవించె॥
౬౩ రావణుడు గృహ్యైతనపరాక్రమశక్తి నివీరసంపదలి
వారికొల్లలాడి త్రిదివంబును బాడుగజేయనేడుదే
వావలిదీనిభావమున నక్కడనుండగ నోడి భీతులై
దేవరగానవచ్చిరిదెదేవరచిత్తమువీరిభాగ్యముల్
॥ అనివిన్నవించిన విని వనజలోచనుండు అనుకంపాయత్తచిత్తుండై నిమిషేశ్వరు
నకిట్లనియానతిచ్చె॥
౬౪ వనజగర్భునిగోరి రావణుడుమున్ను।తపముచేశి నవరమిచ్చుతగినదనకు
ప్రాణహానెందులేకుండ వేడినాడు।లానివానరనరులచే కానకనికతన
౬౫ సందుగలిగెనుమనకు రాక్షసుల జంప।వినుడు నామాటమీరెల్ల విశదముగను
ధాత్రినాకరాజు దనకు సంతానమునకు।నానరజన్మంబు గావింపుచున్నవాడు
౬౬ ధరణీపతియగు దశరథ।నరనాయకునింటబుట్టి నరరూపమునన్
బెరిగెద మీరును మేమును।సురకంటకుమీదక్షిలావుచూపెడుకొరకున్
౬౭ కొందరుకపివంశంబున।కొందరుభల్లాన్వయమున గురుబలయుతులై
అందరున న్నిదెరంగుల।బృందారకులార పుట్టిపెరుగుడు ధాత్రిన్
౬౮ ॥అని కృపాంబుధి యైన నారాయణుండానతిచ్చిన విని వనజాసనాదిదేవ
తానీకంబుల వనజోదరు పాదారవిందంబులకు వందనంబాచరించి నిజని
వాసంబులకుంజనిరయ్యవసరంబున॥
౬౯ యిలసాకేతనృపాలశేఖరుడు తా హేలావిలాసంబుతో
ఫలకాపంప్రభవింపజేశినయధర్మబంగారుపళ్లెంబులో

పలదుగ్ధాన్నము చాలనించుకొని దా ప్రత్యక్షమై నిల్చిని
ర్మలతేజంబున పావకుండనియె ర్దవించి తానిచ్చెను

౨౦ భూపాలనీరు భార్యలకీ పాయసమారగింపనిమ్మాతనయుల్
శ్రీపతి పుత్ర సమానులు రూపులునుదయింతురధిసమాన స్ఫూర్తిన్

౨౧ పాయసంబు రెండు భాగంబులుగ జేశి అగ్రసతులకిచ్చి అందులోన
సగముసగముదీశి సామి ఆతల్లికి పెట్టెరంత గూడి ప్రియముతోన్

॥కౌసల్యకైక సుమిత్రాదులకు గర్భంబులు నిలిచినా॥

౨౨ ధవళాక్షులనుమాట తథ్యంబుగా వింప తెలుపెక్కి కన్నులు తేటలయ్యె
నీలకుంతలులకు నెరశినయామాట నిలుపంగ నెరులపైనలుపుచూపె
గురుకుచలనుమాట సరవి భాషింపంగ తోరమై కుచములు నీరపట్టె
మంజుభాషిణులనుమాటదప్పకయుండ మెలతల పలుకులు మృదువులయ్యె

౨౩ కామినులనుమాటదప్పక కాంతలందు మీరి మెల్లైన రుచులపై కోర్కెలలరె
సవతిపోరనద మలోన సారెసారె వ్రాకివింతలు వెట్టు చిట్టుములు పైడమె

॥మరియును॥

౨౪ తనుమధ్యలనుమాటదప్పింపగా బోలు పోరలేక నడుములు పొదలజొచ్చె
కుచములు బంగారు కుండలోయనుమారు కల్లగా నగ్రములు నల్లనయ్యె
చంద్రాస్యలనుమాట సరవి మాపగ బోలు కళలవిలాసంబు నలుకమయ్యె
సుందరులనుమాట సందియముగా బోలు గర్భభారంబులు కాంతి దప్పె

౨౫ ననుచుగనుగొన్నవారెల్ల నాడుచుండ కట్టుచీరెలు వేగంబె కట్టుచుండ
అలసతుల జూచి యందరు మనములలర చూచుచుండంగ గర్భముల్ గానుపించె

౨౬ ॥యిట్లు దుర్భరంబులైన గర్భంబులు వహించి కౌసల్యాది కాంత త్రయంబును
చైత్రమాసంబున శుక్లపక్షంబున నవమీ భారంబున పునర్వసూ నక్షత్రంబున
కర్కాటక లగ్నంబున శ్రీరామలక్ష్మణ భరత శత్రుఘ్నులంగాంచిన తదనంతరంబున
తదనుగర్తవ్యంబులు పలక్షించిన నపుడు దినంబులు నరిష్టంబులు లేక గడపిన

౨౭ ప్రతిదిన ప్రవర్ధమానులగుచున్న కుమారచతుష్టయంబునకు కాలోచిత

కృత్యంబులు గుచాలోపనయనంబులు గావించి పెంచుచున్న సమయంబునా॥

౨౮ వఖనాడు శుభగోష్టిను భూశ్వరుడు మంత్రిహిత పురోహితులను నెలమి జేరి
బంధువర్గము రాయబారులు చారులు పరిచారకులు నెల్ల సరవి జేరి
గాయకులును మంత్రిగణములు మిత్రులు సతులు సుతులును సరవి జేరి
సరసులు చెతురులు పరిహాసకులు కళావంతులు కడునొక్కడంక జేరి

౨౯ కొలువ గొలువున్నయత వచ్చి కుశిక పుత్రుడర్ఘ్యదివించి తనువచ్చినట్టి కార్య
మధిపు కెరుగింప తనలోనయులికి యులికి వినయమొప్పార నిట్లని విన్నవించె

౩౦ రాముడు దనుజులయడ సంగ్రామము శాయగలడేని నుచితంబగునే
నే మిమ్ము గాలచి వచ్చెద నో మునిరాజేంద్రుయరు గుముచిత్త ప్రౌఢిన్

౩౧ అనినం గౌశికు దాత్మనవ్వి వినుమా రాజేంద్ర నీచాతగా
దనరాజైన నురాక్షసుల విపుల బాహా పాప బాహుబలుల్
ఘనుడా రాముడు దక్క వారి గెలువంగా రాదు నిమ్మంచు నీ
వనుమానింపక పంపుమింక క్రతురక్షార్థంబు భూవల్లభా

౩౨ అని ప్రియోక్తులు పలుకుచున్న విశ్వామిత్రకులపవిత్రుండైన దశరథుండు మారా
డనోడియపుడు॥

౩౩ మునినాథువెంట సూత్రాముడు నలజడి బెట్టుచున్నమూర్ఖనికయిరా
మునిభరతాగ్రజు లక్ష్మణు నిందగ నిందించెన్

౩౪ వారి వీక్షాని కౌశికుండు వచ్చునయ్యెడ ఘోర కాం
తారమధ్యమునందు నెక్కతె దైత్యకామిని భీకరా
కారమెప్పగ నట్టహాస వికాస మేర్పడ వచ్చునా
క్రూర రాక్షసి జూచి యా మునికుంజరుండా గిరామునిన్

౩౫ తాటకి వచ్చెను అల్లదె ఆడది రాయనుచు మేలమాడక నీవీ
పాటుంబడ నేయుము నిన్ తాబాటున బయపడుచునున్న సమయము నందున్

॥రామచెంద్రుండు తనమనంబునా॥

౮౫ యీ ఆడదాని నేయగ నాయమ్మునకెంత ఘనము నగరే సురలున్
భ్రీయనితో యుచు నమ్ముని నాయకు భుంజుమొరి శితనమనంబున నలుకన్

౮౬ వేటుగానె రామచెంద్రుడు సూటుగ నాకవిష్టు కొలసురల గ్గింపన్
పైపాతకసమ వక్షస్థల తాటకి నత్యంత లీలధరణిం గూల్చెన్

౮౭ ॥యిట్లు తాటకిం గీటణంగించి నమ్ముని మేటి సంతోషంబున రాముని గొనియా
డుచు నాశ్రమంబునకే తెంచి రాఘవ సౌమిత్రుల సహాయంబు గా యజ్ఞంబు
శే యుచున్న సమయంబునా॥

౮౮ ఆకాశవీధి నెలకొని రాకాసులు గురిశిరపుడు రక్తము పలలుం
బాకొ శుకు యజ్ఞముపై భీకరముగ మునిగణంబు భీతింబొందన్
॥అట్టి సమయంబునా॥

౮౯ అంబరవీధి నిల్చి త్రిదశాంతకు నంతయు నే చిరక్తమాం
సంబులు గాధినందను నియజ్ఞముపై గురియంగ నంతలో
నంబరరత్నవంశకలశాంబుధి చెంద్రుడు రామచెంద్రుడు
గ్రంబున ధ్వంసె చండబలు సత్రుల తమ్ముడు దాను నెక్కటై

౯౦ ॥యిట్లు రామచెంద్రుండు సౌంద్రశీల ప్రతాపంబు మించ యింద్రాదులం ద్వంచిన
నమ్ముని యంద్రుండు నిర్విఘ్నంబుగా యజ్ఞంబొనర్చి రామ సౌమిత్రులం బూజించు నట్టి
సమయంబునా॥

౯౧ ధరణీసుత యను కన్యారత్నం బరిణయమొనరించు జనక పార్థివుడిల భూ
వరసుతులను రమ్మని స్వయంవరమొగి చాటించె యల్లవారులు వినగన్

౯౨ ॥యిట్లు స్వయంవరం మహోత్సవ ఘోషంబు నపరితోషంబునొంది విశ్వామిత్రుం
డు రామ సౌమిత్రుల మిధిరానగరంబునకుం దోడ్కొనుచను మార్గంబునా॥

౯౩ ముదితాపశివెను వెంటను వదలక చనుదెంచు నట్టి వడి శ్రీరాముం
పదరజము సోకిచి త్రుం బాదవగక నుపట్టైనెదుట నొకయె చలంబున్

౯౪ కడుపదనైయె పుదమ్మై గడలుచు బంగారు ప్రాదె గరిగిన రీతిన్
పొదలుచు లావణ్యస్థితి సుదతీ రూపట్టు నిలచె సురచిర లీలన్

౯౫ ఆ మునివల్లభుండు గొనియాడుచు బాడుచు వేడ్కతోడ శ్రీ
రాముని జూచి యిట్లనియె రామ భవ ద్భూళి సోకి యీ
భామిని రాయి మున్ను కులపావన చూడగ నొప్పె నొక్కనీ
నామ మెరుంగు వారలకు నమ్మగ వచ్చును భుక్తిముక్తులున్

॥అనియక్కాంతారత్నంబు ప్రాక్పవృత్తాంతంబంతయు నునమ్మను జెంద్ర నందనుల
కెరుగింపుచు మిధిలా నగరంబునకుం జనియెనపుడు॥

౯౬ ద్రవిళ కర్ణాట ఆభ్ర యవన మహారాష్ట్ర రాజకుమారులు తేజమలర
పాండ్య ఘూర్జర లాట బర్బర మళయాళ భూప నందనులు విస్ఫూర్తి మీర
కాశ్మీర కేరళ సింధు కాశి కోసలవంతి ధరణీశ పుత్రులు శరదలంక
మగధ మత్స్యక శింగ మాళవ నేపాళ నృపతనూభవులు యెన్నికకు నెక్క

౯౭ మరియు నుత్కళ కొంకణ మత్స్య పాంఢ్ర వత్స గాంధార సౌరాష్ట్ర వంగ చోళ
రాజ్యముల నోపు భవ్యక్షరాజసుతులు వచ్చిరక్కామిని స్వయంవరమునకును

౯౮ కొందరు పాలకీల మరి కొందరు తేరుల నందలంబులం
కొందరు కొందరశ్వముల కొందరు మత్తగజేంద్ర సంఘముల్
కొందరు సర్వడోలులను కోరికె నెక్క నృపాల నందనుల్
సందడిగాగ వచ్చిరి భుజంబు భుజంబును త్రోపులాడుచున్
॥అట్టి సమయంబునా॥

౯౯ గురుభుజశక్తి గల్గ పది కోట్లబలంబుల బంపవారునా
హరుని శరాసనంబు గనియాడుచు గొంచు వచ్చి స
స్థిరముగ వేదిమధ్యమున జేర్చిన వానికి భూపదీక్షముల్
విరులును గంధమక్షతలు వేడుక నిచ్చిరి చూడనొప్పుగన్
॥అట్టి సమయంబున జనక భూపాలుండు రాజలోకంబునం గనుంగొని యి
ట్లనియె॥

౧౦౦ కొంకక సావధాన మది గూర్చి వినుండిది మత్తనూజకుం

పుంకువ జేశి నాడవి విధోజ్జ్వలమైనధనంబుగా నయా
శంకరుచాప మెక్కిడిన సత్వఘు నుండగు వారికిత్తునీ
పంకజనేత్రి సీత నరపాలకులార నిజంబు చెప్పితిన్
౧౦౧ అనుచుబలుకుచున్న అవనీశ తిలకుని|వాక్యములను నుజ్జి వసుమతీశ
సుతులు దాము దామె మదిలోనె జెలగుచు|డగ్గరంగ బోయి ధనువుచూచి
౧౦౨ విల్లో కొండో యనుచును|తల్లడపడి సంశయంబు దలకొని మదిలో
బల్లిదులగు నృపనందను|లెల్లను దా దాలనుండిరెంతయు భీతిన్
౧౦౩ కొందరు డగ్గర నోడిరి|కొందరు సాహసము చేశి కోదండమునం
దందీ పేనగి కొందరు|సందులు గొందులను దూరి సత్వము లేమిన్
౧౦౪ గ్రాలి దూలెడిమాత్ర గానెంత సోపక|త్రముదామెశిగ్గుల తలలు వంచి
నాగలించిన లోను గాగ వెన్గలపైన|భీతస్తులై మది భీరు వోయి
కరముల నందంద పొరలించి చూచిన|కదలక యున్న చీకాకుపడుచు
పాషాణమున్నట్టి పగిది మాత్రవమేమి|గానరాకున్నను కలువరించి
౧౦౫ రాజసూనులు కొందరు తేజముడిగి|జగతిరాజుల మోసపుబ్బంగ దలచి
జనకుడీ మార్కి గావించె బాలుననుచు|తొలగిపోయిరి దప్పుగా ధనువువిడిచి
౧౦౬ యిది పర్వతాకారమా విల్లు కనువిచ్చి|తేరి చూడగరాదు దేవతులకు
అటుగాక మునిశేషకటుకుని దనువఱు|హరుడుగావలగాక హరియుగాక
తక్కినవారికి దరమె యీ కోదండ|మెత్తెదమను మాటవయ్యాలకల్గు
దీనిడగ్గర నేల దీనికోడగ నేల|పరులచే నవ్వుల బడగ నేల
౧౦౭ గురుతు చేశియు తమలావు కొలదితామె|తెలియవలెగాక వ్రారకేతి మరనేల
వారుల సొమ్ములు దమకేల దొరుకు ననుచు|తలగిపోయిరి రాజనందనులు నగుచు
॥అంత విశ్వామిత్ర మునీశ్వరుండు రామచెంద్రుని ముఖావలోకనంబు చేశినా॥
౧౦౮ కదలకుమీ ధరాతలమ కాశ్యపపట్టు భగీంద్ర భూవిషా

గ్రవదులను బెట్టు కూర్మమ రసాపతి భోగడువీ కులేశులం
వదలకపట్టు ప్రష్టిధర వాసుగి కచ్ఛప ధాత్రి వర్గమున్
పాదవగబట్టు డీకరులు భూవరుడీశ్వరుచాప మెక్కిడన్
౧౦౯ ఉర్వీనందన కైరా|మోర్వీపతి యెత్తునపుడు చాపంబర్థిం
బట్టుడు దిగ్దంతోర్వీ|ధరణీ కిటు ఖణీంద్రు లూతబలిమినిన్
॥అనిలక్ష్మణుండు పలుకుచున్న సమయంబునా॥
౧౧౦ యినవంశోద్భవుడైన రాఘవుడు భూమీశాత్మజులవేళ్కతో
తనువీక్షింప మునీశ్వరుండలర కోదండంబుచేనందిచు
ప్పునమోపెట్టి గుణంబు వెట్టి ఘనబాహాశక్తి తోడీగిశినం
తునిసెం చాపము భూరిఘోషమున వార్ధుల్ మ్రోయ చందంబునన్
౧౧౧ ధనువు దునిమినంత ధరణీశ సూనులు|శిరములెల్ల వంచి శిగ్గుదరరి
శీతమేను వంచె శ్రీరామచెంద్రుని|పొగడెనపుడు జనకభూవిభుండు
౧౧౨ ॥యిట్లు రామచెంద్రుని సత్వసంపన్నంబునకు మెచ్చి సంతోషించి జనకభూవిభుండు
వివాహంబు శేయవాక్టైరమ్మని దశరథేశ్వరుపేర లేఖలు వ్రాయించి పంపిన
అంయోధ్యాధీశ్వరుండైన దశరథుండును కులపావి కాత్రయాసమన్వితుండు
నుంబోవి దివ్యరథంబెక్కి మిధిలానగరంబున కేతెంచిన జనకుండె దుర్గాని దోడ్కొ
౧౧౩ నివచ్చి రామలక్ష్మణభరతశత్రుఘ్నులకు తన ప్రియకుమార్తెలు సీతాయూర్మిళా
మాళవి|సుకీర్తుల నొక్కసుముహూర్తంబున వివాహంబు చేశి దశరథాది రాజలో
కంబున బహుమానంబుగా నవరత్నభూషణంబులు చీనిచీనాంబరంబులు గంధద్రవ్యం
బులం బూజించి అనిపె|నంత మరలి సాకేతపురంబునకు వచ్చు మార్గంబునా॥
౧౧౪ పరశురాముడప్పుడువచ్చి నీనామ|మెవ్వరనిన మొలకనవ్వుతోప
వినుదశరథుండయితడు నా పుత్రుడు|రాముడంప్రభూరభీమబలుడు
॥అనివినుపించినక్రోధావేశంబునా॥
౧౧౫ రాముడనేనైయుండగ|నామీదనొకండు గలిగెనా మరియెతే

నేమా యొరణ మెునళుగ। రామా రమ్మనుచు పరశురాముడు బిలిచెర్
॥ పిలచిన రాఘవుండతనికిట్లనియె॥
౧౧౬ బ్రాంహణుండవీవు పరమపవిత్రుండ। వట్లుగాక భార్గవాన్వయుండ
వైననిన్ను దొడరి యాహవస్థలమున। జగడవడమ నాకు తగవుగాదు
॥ అనిన పరశురాముండిట్లనియె॥
౧౧౭ శస్త్రము దాల్చి నందగునె సన్నుతికెక్కిన భార్గవుండనర్
శస్త్రముగాదు నాకెదిరి సంగరభూమిని నిల్చినంతనే
శస్త్రము ఖంబులం నృపుల చక్కగ జేయుదుగాని యప్పుడుం
శస్త్రము శాస్త్రముం గలద సాహసవృత్తి నిరమ్ము పోరగన్
॥ అనిన విని రాఘవుండిట్లనియె॥
౧౧౮ వినుమా వంటి నృపాలుకైనక ల్గవీరత్వముం జూపగా
నను పాగాకమహానుభావుడవు నిస్తాలంబులో మీరగా
నెన యంధర్మమెనీకు జూడ మరి నీవేమన్న నామాటకుం
గలగుం బంతముగాదు మాకు నిక నీ గర్వంబు మీవట్టునర్
॥ అని విని సంతోషించి భార్గవుండు రాముని కిట్లనియె॥
౧౧౯ శివుని చివుకువిల్లు శ్రీఘ్రంబె యలనాడు। విరిచినాడ ననుచు విత్రవీగవలద
నేడు నాదు వశమయినయీచాప ।మెక్కువట్టు తెలియు మింతె చాలు
౧౨౦ రాముడు నీ ముడంచును ధరాజను వెల్లను తింప బింటపై
బీ ముని బాపము న్విరిచి ప్రేవెదవందులకే మి నేడు శ్రీ
మహిళేశుకార్ముకము చే కొని యెక్కిడితేని నేడునీ
తో మరి పోరు సల్పెడ ప్రోతురణస్థలి నీశతిరమ్ముర్
౧౨౧ అనితన చేతి విల్లు నృపులందరు జూడగ నందియిచ్చినం
ధనువున గూడ తేజము ప్రతాపము రాముని జెంది జెందినం

జనవరుడా శరాసనము సయ్యన యెక్కిడి వాడి బాణమం
తనదాడిగెందు నేతునని దోవలు జూపి నత్వుంచె గ్రక్కునర్
౧౨౨ ॥ యిట్లు మహాప్రతాపమ్మున దోవలు త్రుంచి భార్గవరాముని నర్గళప్రతాపం
బును దోర్గర్వంబును ద్రుంచి నివారించి నిజయంబుసైకొన్న నిజకుమారుని గాంగాని
యాడి కౌగలించుకొని దశరథుండు కుమారచతుష్టయంబుతో అయోధ్యానగరం
బు ప్రవేశించి సుఖోన్నతి రాజ్యంబు శేయుచున్న సమయంబునా॥
౧౨౩ పారావారగభీరికిం మృదుల సత్పుత్రాళికి నిత్యవి
స్తారోదార విహారికిర్ సుజన రక్షాదక్షారికిం
సారాచారవిహారికిర్ మధురిపుక్ష్మా పాలసంహారికిం
యేరీ సాటి నృపాలకుల్ దశరథోర్వీనాథ జంభారికిర్
౧౨౪ ॥ అని కానియాడదగిన నృపాలశేఖరుండు అతిధర్మంబున రాజ్యంబు శేయుచుండె
ననుటయు విని నారదునకు వాల్మీకమహాముని శ్వరుండు అటుమీద వృత్తాం
తం బెట్టిదని యడిగినా॥
౧౨౫ జలజాక్ష భక్తవత్సల। జలజాసన పాదవినుత జలజాత సుధా
జలరాశి భవ్య కోట్జుల। జలజాకర చారుహంస జానకి నాథా
॥ గద్య॥ ఇది శ్రీ గౌరీశ్వర వరప్రసాద సూరిజన వినుత కవితా చమత్కార అతు
సూరికేసంశెట్టి తనయ మొల్లి విరచితంబైన శ్రీమద్రామాయణ మహాకావ్యంబునం
దు బాలాకాండ సర్వము న్నేకాశ్వాస సమాప్తము॥ - - - - -

అవిఘ్నమస్తు

శుభమస్తు

౧ శ్రీనారదమహాత్ము నీశ్వరుండు వాల్మీకున కెఱుంగించిన తెఱంగ ఱుంగించెదా॥
౨ తనసుమంత్రాది ప్రధానులతోఁ గూడి। సుఖగోష్ఠినుండంగ నఖిలమునుల
జారంగరప్పించి సమ్మదంబున వంశ।గురునితో దశరథ ధరణినాథు
డనియని భూభార మంతయు నొక్కంత।యేలితి బాలుడే యేకహాళ
ప్రటుగాక పగతుల నవలీలగెలిచితి।నిలిపితి ధర్మంబు నిష్ఠతోడ
౩ నింతబాలదె ఆశకు నెంతకెంత। రామచంద్రుని ధరణికి రాజుగాగ
మీరు చూడంగ బట్టంబు భూరిమహిమ। కట్టవలయును మంచిలగ్నమున వెలగ
౪ అనుచు గురునికి జెప్పియానందమునను। దనరసాభార్య మంగళద్రవ్య సమితి
కూర్చుడంచును మంత్రులకెల్ల దెలియ। జెప్పి శృంగారమిప్పురి జేయుడనియె
॥ అట్టిసమయంబునా॥
౫ పగలు ప్రాగ్భావమున నుండి గగనవీధి। చమరదిక్కు కునేగగా శ్రమము దోప
చెమట వెట్టిన స్నానంబు సేయ నరుగు।కరణి నపరాబ్ధి కోదివాకరుడు గ్రుంకె
౬ మేలిమి సంధ్యాకాలమ్ము। వ్రాలిన చీకటియు గలసి వరుణుని వంకన్
నీలము కెంపున నతికే।ప్రోలికె జూపప్రెన భోమణి దలకన్
౭ వారక కలవి భ్రమములు। కోరికములు పుట్టినట్టు గురుతర కాంతిన్
తారకములు తలచూపెను। చోరక నికరంబు లెల్ల సృగ్గము నుండన్
౮ కారుమొగులతి కౌతుకచంద్రాస। నీవి భాతి యింద్రనీలమహిమ
పోకపట్టు వార్త్రలు మరుతరంబు। నంధకారమెల్ల నవనిగలయ బర్వె

॥ అట్టిసమయంబునా॥
౯ తలవరులం నిజాధిపులతఫ్కనేర్పున కన్ను ద్రుప్పి అ
త్తలను దపిన్న పాపలను దారతనేర్పడ నిద్రపుచ్చి ని
ర్మలకర కంకణావళులు రట్టుగ దా మటుప్రాయనీకవి
చ్చలవిడి జేరియుంచిరొగిజారలతగ్గులు మధ్యరాత్రులన్
౧౦ సురతప్రకేళిలేక పతిహుస్సర నుం జేరియించు కాంతయున్
సరసమెఱుంగు చంద్రముఖిసామటు దంటయు బేదకత్తెయున్
పరపురుషాది వస్త్రలు బాయనికోమలి భారుకట్టునం
బరగిన భామలాదియు పభర్తలగూడి చరించిరయ్యెడన్
౧౧ భానుసహస్ర సత్కిరణపంక్తులను ద్భవమయిన యాబ్రహ
బ్జానుని వెంట చెళ్లడుక బడ్డ సుధాంబుధి మీది మీగడన్
భారిసమీరదు చేరెతలి ప్రాక్దిశంగను పట్టుదానిపై
పేనగదా బోడమేను బింబము తూరుపు పర్వతంబునన్
౧౨ కుముదములుం చకోరములు కోమలు సత్తుముచంద్రకాంతముల్
రమణ జలంగ వెన్నెల తిరంబున జేసె జగంబు లుబ్బగా
కమలములుం వియోగమధికంబుగ బోరుల చక్రవాకముల్
రమణ జలంగి వెన్నెల తిరంబుగ గాచె జగంబులుబ్బగన్
౧౩ నారదు వైరి సన్నునులు నాకమహీజములయ్యె భూజముల్
శారద వైరి భామినులు శంకర శైలములయ్యె దుర్గముల్
క్షీరములయ్యె నీరములు పన్నగనాయకు వైరి నాగముల్
వారిదవర్గమెల్లు బిలవర్గములయ్యెను పండువెన్నెలన్
౧౪ కొడుకుదయించె నంతనద గ్గోలసుధాంబుధి మిన్నుముట్టిన

పుడు జగమెల్ల విపుకౌన పూర్ణతి జెందియు సాంద్రచంద్రికల్
పుడమికి పాలవెల్లి గతి బాఫ్ఫెసలారగ జెంద్రుడాప్పైనా
వుడుపతి మేనకుత్సయన నొప్పెపయోనిధి పద్మనాభుడున్
॥అప్పుడూ॥

౧౫ కోరిచకోర దంపతులు గుంపులు గుంపులు గూడి వంతనన్
గోరిన చంద్రకారసము పేర్కొని కోర్కెసు పొట్టకొద్దిగా
పార చేశియుబ్బయులు బట్టకా చెంచుపుటంబు చెత్తచుం
చేరము వారుచుండు మరి ప్రేమ జరించి వధూటికోటికిన్

౧౬ వెన్నెల తీగె లేకానలు వేడుకముక్కుల ద్రుంచి తెచ్చికా
ర్తాన్త్రప్రియాంగనాతతికి కూరిమినోరికి కేళికిం
సన్నక్రకంఠనాళముల సన్నలు చేశి సుఖించు నింపులం
తిన్నని చంద్రకాంతమణి దిన్నెల వాడ చకోరదంపతుల్

౧౭ పాకశాసను బావుంతి బంతి వీకి నెగరవైచిన చందాన నేమి జెప్ప
పాండువర్ణంబుతో పూర్వభాగశీమ సాంద్రమాతంగ వేగున జుక్కపొడిచె

౧౮ రవిచనుదెంచెను చనరో దివియలు నక్షత్రసమితి తిమిరము శశియుం
పరమటికి సన్నరితిని కువలయమున గూళ్ళకోళ్ళు గూయగ జొచ్చెన్

౧౯ వదలక పద్మరాగమణి వజ్రగ దర్పణి పట్టు నేర్పుపెం
పొదవగ తూర్పు కొండవడి నొప్పుగ దాపె జగద్గురుండు దా
త్రిదశవరేణ్యు కష్టి దురతేకువ నిచ్చిన దర్పణంబు దా
నుదయము నొందె భానుడు సముజ్జ్వల కోకనదప్రదీప్తులన్

౨౦ ॥ఆ రాత్రి రాజశేఖరుని చిత్తంబు మెప్పించి యచ్చటుయెరుంగి కైకయిట్లని
యె॥

౨౧ వసుమతీశ నాకు వరమిచ్చి తప్పుట తగవు గాదు మీకు తలపులోన
మరచినారదే మొదము న్నించి తొల్లింటి యా వు విద్యవలయు యాక్షణంబ

౨౨ జననాథ నా కుమారుని వినుడా పట్టంబు గట్టు రాముని మునిగా
నను పుడుము దివనమున పదు నాలుగేండ్లు వర్తింపంగన్

౨౩ ॥అని ప్రార్థించిన విని పార్థివేంద్రుండు చెల్లపడి తల్లడిల్లుచు నల్లంబు గలం
గి ముసుంగిడి అజ్జడియ పలుకులకు మారాడ నోడి యూరకున్న సమ
యంబున సుమంతుండేతెంచి సార్వభౌమ రామచంద్రుని ప్రబలుంగా బట్టంబు
గట్టు సుముహూర్తం బాసన్నంబాయె మిమ్ము నచ్చటకి వేంచేయు నవధరిం
పుండని వశిష్ఠుడు విన్నపంబు సేయుమనియె ననిచెప్పిన విని కయిక యిట్లనియె॥

౨౪ అనిలో ముందు కృపాలు చిత్తమునకుం ఆహ్లాదముం జేశినా
తనయుం బట్టము గట్టు రాఘవుల పద్నాల్గేండ్లు కాంతారమం
దును వర్తింపగ వేణుకున్న వరము లిత్రోయంగరాదెంతయున్
వనశీమమ్ముని వృత్తినుండనిడు తే హైలంబు యారాము నిన్

౨౫ అన్నిపలుకు కైక పలుకులు విని వేగన మరలివచ్చి విన్నవిధంబున్
దనకగ వశిష్ఠతోడను విను పించె సుమంతుడట్టు విధమే పుడగన్

౨౬ ॥అని నవిని వశిష్ఠాది సద్విజ ప్రముఖులును సుమంతాది ప్రధాన జనులును
తత్పట్టణంబు విన్నశేయు సన్నయెరింగి రామచంద్రుండును రాజచిహ్నంబులు
త్యాగించి జటా విభూతి వల్కలంబులు ధరియించి ధనుర్ధరుండై యున్నంతయు
న్ముద్రా ప్రసూతయు నుందోడురా తల్లులకు నమస్కరించి వశిష్ఠానుమతంబు
న ఆశీర్వాదంబులు గైకొని ఆస్థానంబునకు వందనంబు సేశి వనంబునకరుగు
నప్పుడు పురజనంబులు పురపురంబొక్కి రాజశేఖరుని దూషింపుచు కైకను
నిందింపుచు మూకమూకంబులై శోకింపుచుండ విని దశరథేశ్వరుండు పు
రోహితామాత్య బంధువర్గంబులతోడ రాముండేగిన మార్గంబునం జనిచ
ని రాముండు పోయిన పుత్రశోకంబున నాకంబునకుం జనియెనంతట॥

౨౭ చనుచు రాముండు సరయూతటమున గుహునిగాంచి యతని గుస్తరించి

తడయకోడవెళ్లి దాటుంపుమనుచుంతనల్లు శేయదలచియాత్మలోన
౨౮ సుడిగొనిరాముపాదములుసోకినధూళివహించి రాయియై
య్యెడనాకకాంతయయ్యెనదిపన్నుగనీతనిపాదరేణువి
య్యెడవడిసోకినన్నదియయల్లగునోయని సంసయాత్ముడై
గడిగెగుహుండురాముపదకంజయుగంబు (భక్తియుం బు) పెంపునన్
౨౯ ॥యిట్లు రామచంద్రుని పాదప్రక్షాళంబు చేశి వోడయెక్కించి తమ్మునితో నప్పలి
రెందాటుంచినా॥
౩౦ రాజశిఖావతంసుడగు రాముడు తమ్ముడు దానుసీతయా
భరద్వాజమహామునింద్రపదవారిజముల్ గని మ్రొక్కి నాతడం
భోజహితాన్వయాబ్ధిపరిపూర్ణసుధాకరుడైన రాముని౦
బూజలొనర్చి కందఫలమూలముల్ బరితృప్తి జేశినన్
॥మరునాడర్కోదయంబునా॥
౩౧ ముదముతోడ దన్ముని భరద్వాజుండు భక్తినన పరాము భద్రుడంత
జనియె సతియు భ్రాతృసహితుడై సన్ముని కూటమునకు చిత్రకూటమునకు.
౩౨ ॥యిట్లు కూ(ఱ)చి కరుగుత్రోవనురుషులనేకులం గాంచి మ్రొక్కుచుం జనియె
ననుటయు విని నారదునకు వాల్మీకమహామునీశ్వరుండు అటువిూదకథా
వృత్తాంతం బెట్టిదనియడిగినా॥
౩౩ జలజాక్షభక్తవత్సల। జలజాసనవినుతపాదజలజాతసుధా
జలరాశి భవ్యకోజ్వల।జలజాకరచారుహంస జానకినాథా
॥గద్య॥ఇతి శ్రీగౌరీశ్వరవరప్రసాదసూరిజనవినుతకవితాచమత్కా
ర ఆతుకూరికేశంశెట్టితనయమొల్లవిరచితంబైన శ్రీమద్రామాయణమహా
కావ్యంబునందు అయోధ్యాకాండసర్వమున్నేకాశ్వాసము॥ — ॥

శ్రీవిష్ణుమస్తు
శుభమస్తు

౧ శ్రీనారదమహామునీశ్వరుండు వాల్మీకునకెరుంగించిన తెరంగెరుంగించెదా॥
౨ ఘనుడా రాముడు చిత్రకూటమున వేడ్కం జేరియున్నంతలో
ననుదంతావళి వాజిరత్నరథనానాయాదియానంబుతో
తనసన్మంత్రిసబంధవర్గములతో వాక్యంబులం గూడి వే
చనుదెంచెం భరతుండు రాముకడకున్ సద్బుద్ధి సంపూర్ణుడై
౩ చనుదెంచి రాముని చరణంబులకు మ్రొక్కి కైకచేశినయట్టి కలహమునకు
కష్టంబువిడిచి యీపగిది ఘోరారణ్యమునకు రాబడె మీరుమునులుపగిది
అదిగాక దశరథుండత్యంతమగునట్టి పుత్రశోకంబున పొక్కి పొక్కి
త్రిదశలోకంబునకు దేవేంద్రుగనబోయె ననిచెప్పి వినిరాముడంతలోన
౪ భరతశత్రుఘ్నసౌమిత్రిధరణిసుతయు గూడి దుఃఖించి (దుఃఖించి) కొంతదడవు
కాస్త్రవర్గంబు చేమానిరంతమీద భరతుడిట్లనె శ్రీరామచంద్రునకును
౫ రాజువేనట్టి పిమ్మటరాజ్యమునకు కార్యమెట్లౌను మీరెరుంగనిది గలదె
యిట్టి సమయానబట్టంబు నిలుపుకొనగ తిరిగివేంచేయుమనినయా భరతునకును
౬ జనకుడుచేశినట్టిమితిచక్కగతీర్చి కణంకతోడనే
వచ్చినదాక నీవు నీభూతలము చేకొని రాజ్యము సేయునాడుమా
టగాదనకుమటన్న నాళ్లనన నాతని కిందన పాదుకాయుగం

బానరగని బైబొమ్మనుచు నుర్వికి రాజుగ బంపెనాతనిన్

౭ ॥యిట్లు భరతుని భరతాగ్రజుండు మానయించి నాగలోకవాటంబగు చిత్రకూ
టంబు గడచి సౌమిత్రి భూసుతయునుంగూడి పోవునెడనెడ వడవిమధ్యంబున వి
రాధుండను దైత్యాధముండు అపరాధంబు చేసి డగ్గరి జగతీ తనూభవ నెత్తుకొని
గగనంబున కునిగశిపోవునెడ వాడి బాణంబున వానిశిరంబు ద్రుంచి గరుడాస్త్రం
బున మరలి నాయ్యునదించి జనకనందన భయంబు బాపి ప్రియంబు చూపి పొంచ్య
నాయ్యున నాత్రేయ మునీశ్వరుండు నాశ్రమంబున కుంజని ఘనంబుగా జేయు పూ
జలు గైకొని రాజశేఖరుండు మునీంద్రులకు దైత్యులవలన భయంబు లేకుండ అభ
యంబిచ్చి మన్ననంగొన్ని దినంబులా మునియాశ్రమంబున నిలిచి యతండు రు
శరభాది మృగోత్త శరదరణ్యంబు జొచ్చిపోవునప్పుడు॥

౮ యితనికి పొదబారతయుయెటుకి వచ్చెనుపట్టు భద్రుడే
సతి నవరూపరేఖలను చక్కని దయ్యును యిట్టిదుర్దశల్
ప్రతివసియించు వెట్లు రతిరాజసమానులు వీరిసేలయా
గతిబడద్రోచె బ్రహ్మయని కాంతురు బంచురయోధ్యరాజులున్

౯ నడవనేరని కొమ్మ అడుగులు పొక్కఁబొక్కె శంకర స్థలమున గర్కశముగ
వీచిన చేతులు వ్రేళ్లు నెత్తురు గ్రమ్మ బోటి మెలుకెంపులబోలెనమర
వడిగాలి సుడివడి వాడిన వేదిగె భావంబు గతిమెని బావదరిగె
పూర్ణచంద్రుని కాంతి పున్నమ చేకువ కనుపట్టు నెమ్మోము కళలుమరచి

౧౦ యిట్లు శీతరాముండు యుర్వీమీద సత్పురుషి బోవె లక్ష్మణ చక్రవర్తి
పంచవటిజాయ జనుచుండ ప్రమదమెసగ॥

౧౧ అచ్చట గొన్ని దినంబులు ముచ్చటపడి యుండదలచి ముని ముఖ్యులచే
మెచ్చిక తమ్ముడు దానును కచ్చర నాక పర్ణశాల గావించి వెస్

౧౨ అందు రామచంద్రుడనుజన్ముడును దానును కొన్ని వాసరంబులున్న వేళ
వేషధారియటకు వేవేగచనెసూర్పనఖయెయనగ దైత్యనాతియొకతె

౧౩ ॥రామునింగని ప్రేమంబున తన్నుగామింప రమ్మనిన రాఘవేంద్రుండు సౌమిత్రిం జూ
పనతండు మాయన్న నభిలాషించుచుంటే శి నాకు దోషంబుగాన నీవా రామునికడకుం
జనుమన్న నట్లు చేసిన రామచంద్రుండునుం లక్ష్మణుని జూపకోపించి యద్దనుజ కాం
తమను జెంద్ర సూనుల దండింపందలంచిన సన్నయెరింగి భరతానుజుండు దాని నాశి
కాకర్ణంబులుం గోశివేశిన నది నెత్తుటం జొత్తు పాపయుంబోలి ఖరదూషణాది సో
దరులకుం జెప్పినం గెరలి వారలాక్షణంబున॥

౧౪ పదునాల్గువేల దైత్యులు ముదమున సోదరులు గొలువ మండుచు కనకా
స్పదమగు రధములతోడను కదనంబున రాముకడకు ఖరుడే తెంచెన్

౧౫ ఖరుడు వచ్చినట్టు కలకలంబాలించి రాఘవుండు తనదు రమణియొద్ద
తొలగకుండ ననుజు తోడుగానొనరించి బెదరకంత కలని కెదరిని లిచె

౧౬ ఆవేళా ఖరుడుగ్ర వృత్తిలయకాలాభిల ఘోరాకృతుల్
క్రైవారంబుగ వాజి సంఘములతో దైత్యారి తో భూరిరో
షావిర్భూతమనస్కుడై నడచె మార్గారంభ సంరంభుడై
దేవవ్రాతము భీతి బొంద కలగన్ తేజంబు పొంపారగన్

౧౭ ॥యిట్లు ఖరుండు చనుదెంచి భయంకర రణంబు సేయు సమయంబున॥

౧౮ అప్పుడు రామభద్రుడు భయంకర రౌద్రరసంబు కన్నులం
నిప్పులు రాలుచున్నెరయ నిర్జరులార్వ విచిత్రనస్త్రముల్
కుప్పలుగాగ నేయుచును కుంజర వాజి రథావళుల్ధరం
గుప్పలుగూర్చుచుం రుధిరధారల దెచ్చె సురాదివర్గముల్

౧౯ కరి తురగ స్యందనములు పరివారము దెగిన పిదప బలుకోపమునం
కరికరి పడుచును నెదిరిన ఖరకరవంశజుడు ద్రుంచె ఖరుగని శిరంబున్

॥ ద్రుంచినంగని దూషణుండు తీవ్రంబున॥

౨౦ రోషించి రామభద్రుని దూషించుచు వచ్చినట్టి దూషణు ఖమీదం
భూసురులు నుకడు సంతోషింప వాని శిరము ద్రుంచెంగణకం

౨౧ త్రిశిరుడంత గెరలి దివ్యాస్త్ర సంపద। రాముమీద జూపి రణమొనర్ప
మూడుశరములందు ముదలించియటు వాని। మూడుతలలు ద్రుంచె ముగ్గరమున
౨౨ ॥యిట్లు ఖరాది రాక్షసుల శిక్షించి విజయంబు గాని ధనువెక్కుడించి మరలి పర్ణ
శాలకేతెంచి రాముండును। దమ్ముండును సమ్మదమ్మునం గలసియున్న సమయంబున॥
౨౩ చంచలమున నంత శూర్పనఖ సయ్యన లంకకునేగి రావణుం
గాలుపునగాంచి మ్రొక్కి దన్ను ప్పపసూనులు జేసిన చాతలువి
నుపించి వారు తమతండ్రియనుజ్ఞను వచ్చి కానలో
పలదిరుగాడు భావమును పన్నుగ నేర్పడ జెప్పి ప్పుర్తున్
౨౪ ఆరాజు భార్యవిభ్రమ। మేరాజుకు మార్తైలందు నెరుగమయా
ధారుణి లోపలి కామిను। లారమణికి సాటి చాలరభినుతి శాయర్
౨౫ కన్నులో కలువలో కాముభాణంబులో। తెలివిగా నింతికి తెలియరాదు
పలుకులో కిన్నెర పలుకులో చిలుకల। పలుకులో నాతికేర్పరపరాదు
అపూర్ణాంశు బింబమో అద్దమో సెప్పోము। పెంపుతో సతికి భావింపరాదు
కుచములో బంగారు కుండలో చక్రవాకమ్ములో చెలియకెరుంగరాదు
౨౬ కురులో నీలంబులో తేటుగుంపులో క్రొ। మిరుదు పువినంబులో పెండిపోదరోయరుగా
అనుచుగొందరు సంశయమందుచుండ। వెలది యొప్పారె లావణ్య విభ్రమవుల
౨౭ కలదో లేదోయనుచును। పలుమరు నెన్నడుము చూచి పలుకుదురితరుల్
బలిమో కలిమో యనుచును। పలుమరు జఘనంబు చూచి పలుకుదురితరుల్
౨౮ షట్పదంబులపైకి సంపెంగ పుష్పము। జలజాతములపైకి చందమామ
కిసలయంబుల మీదికి కలరుచ కోరంబు। సింధురంబులపైకి సింహములును
దొండపంటు చవికి దొడ్డరా చిలుకలు। అలరుతేటులపైకి నంచ పిండు
పండువెన్నెల నిగ్గుపైకి చకోరాళి। అలరు తమ్ములపైకి పావకేని
౨౯ మరుదురైవంబు చేశినవమాట్లు ఘనశ్రీ। అవికన్నాసాన నాన అలికచరణ

పురయు సౌజాతలగ్నావచన వస్తు। సాషిత గువారి గుకములు సతికి నమరె
౩౦ బంగారు నీరు నిలువున। బొంగారుచునుండ నజుడు పూబిన వేళ్కం
శృంగార మెల్ల నిలువున। బొంగారుచునుండ కరువు బోశిన మాట్కిన్
౩౧ ॥యిట్టి వయోరూపంబులుంగనుపట్టినట్టి కాంతారూపంబు నీకు శిద్ధించె నేని
నీవు త్రిభువనంబులు విజయంబు చేశినదంతె సంతోషంబని నవిని కామా
శుగంబులందగిలి కామాంధుండై కన్నులంగానక తన్నుగాని తన్నుదానే మరచి
యొక్కలగంబు చాలించి పుష్పకంబెక్కి మారీచు కడకుంజని। ప్రార్థించి నీవు కన
౩౨ కమృగంబవై జనస్థానంబునకుం జని దశరథనందనుండగు రాఘవుండున్న ప
ర్ణశాలకుం బొడగట్టిన నతండు నిన్ను వెనుకొనిన నటునీవు యనేకరూపం
బుగా గానిపోయి మాయంబైన తాను రామభార్యం గానివత్తునని విని। స
ప్పతిలక మారుపుత్తరంబిచ్చిన రావణుడు గ్రంక్షైమండిన నతండు ఆసయెరిం
॥కనక మృగరూపంబు దాల్చెనక్షణంబా॥
౩౩ వాడ వెల్లను బంగారము। వాడ వెల్లను రత్నసమితి బోరిన మెరుపుల్
నాడ వెల్ల మెరుపు మెలగెడు। కడ వెల్ల విలాస రేఖ గడలు కొనంగన్
౩౪ ॥యిట్లు కనక మృగాకారంబునకై కాని పర్ణశాల కడ మెలంగునపుడు॥
౩౫ కనియును వినియును నెరుగము। కనకామృగము నుచు మనకు ఆదిలోనైనం
కనకామృగమద్భుతమిది। కనకామృగమేమి శాయగలదోయనుచున్
౩౬ ॥అనుచు కనుగొన్న మునిజనంబులు మనంబునందలంకు నెడ నమృగంబు
ను మృగనేత్రియగు ధాత్రిసుతగనుంగొని దానికభిలాషించిన సన్నెరెయెరింగి
భూమిజకు సౌమిత్రిం గాపిడి। రాఘవుండు వెనుగొనిచనునపుడు॥
౩౭ తనుబట్టనోయ్యన వెనుకొనిచనుదెంచు। నిలకేనతలపుదా తెలిసి తెలిసి
చేరువ మెలగుచు పారమేయుచు దాశి। మెల్లన యెంతెంత మెలగి మెలగి

తననీడ గనుగొని దానె దిగ్గున దాటు। భయమున పరువెత్తి పరశి పరశి
యెదురుకైన బోవక యలయించి దూశిత రుచులొరశి యొరశి యొరశి
౩౮ చాలకెక్కించి చూచుచు చెలగి చెలగి। చూపనందను దప్పు గాంపోయి పోయి
యచలగానంగరాకమాయంబునెంద। యులమి మాయమృగంబౌట యెరిగి యెరిగి
౩౯ యేచిన కినుకను బలునా। రాచము సంధించి రాఘవుడు తామా
రీచుని దైత్యాధముకుల। నీచుని గూలనేశె నిర్జరులలరన్
౪౦ ॥ వాడును గూలుచు సౌమిత్రి హా లక్ష్మణా యనిన స్వరంబు విని జనకనందన మనంబు
ననలికిపడి లక్ష్మణు నెంబిలిచి యిదో అన్నకేమి కీడు వాటిల్లెనో నిన్నుదలంచె। నీవునం
బోయి రాముని శ్రమపక్షదెలసి రమ్మనిన నతండు నుందలంకకయిట్లనియె॥
౪౧ యేమిటికింత భీతి మది నొప్పగదోచ బనేమి నీకునీ
భూమిని రాము నందు నొకభారము జెందదు జెందెనేనియుం
భూమి వణంకదె నభము భోరున ప్రోయదె తారకంబులుం
తామరసాప్త బింబము సుధాకర బింబము వెల్లడుల్లవే
౪౨ అంతప నయ్యెనే నిదను జాంతకు మంతకు మన్మధాంతకుం
బంతము విారగా గలచి పన్నగ మర్త్య సురేంద్ర లోకముల్
బంతులుగట్టి గూల్చిరిపు భంజను రాముని గందకుండన
త్వంతచెర నీకు దెచ్చి మది భీతివహింపగ నేలకో మరీ
౪౩ ॥ అని లక్ష్మణుండు పలికిన జనకరాజనందనయు గినిశి వినరాని వాక్యంబులం
దూలనాడిన నతండు రాముండు చనిన మార్గంబునం జనియె నిక్కడ॥
౪౪ సన్యాశి వేషమలరగ। నన్యాయము దలపుకొనుచు నసురేంద్రుడు దా
కన్యారత్నము గనిసా। జన్యత నాశీర్వదించె శాంతము దోపన్
౪౫ దీవించెను మునియనుచును। భావించుచు జారవచ్చు భామిని నపుడా
రావణుడా రథముపైకిని। వేవేగన బిచి గగనవీధిం జనియెన్

॥ అయ్యవసరంబునా॥
౪౬ అసుర గొంచుబోవ నవనీతనూభవ। వెరచి పలికె దిశలు వినగనంత
సీతనాదుపేరు శ్రీరాఘవుల భార్య। నన్ను గావరయ్య మిన్నకుడుడు
౪౭ దేవగణములార దిక్పాలవరులార। వృక్షజాతులార పక్షులార
కుటిలదానవుండు గొంపోవుచున్నాడు। కరుణతోడ నన్ను గావరయ్య
౪౮ అనుచు బలుకుచున్న యావార్తరవమిట్లు విని జటాయువనెడు విహగనాథు
డరుగుదెంచి కలహమత్యుగ్రముగ జేయ। రావణుండు పక్షిరాజు గినిశి
౪౯ అసురవిభుండు వైచిన శితాస్త్రము ఖంబున నొచ్చి పక్షియుం
గాసరకచ్చైత్య వల్లభుని గుండెలు గూలగదన్నె నంతలో
ఖచరనిశాచరుండు ఘనఖడ్గము ద్రిప్పుచు పక్షియుగ్మమున్
వసుధబడంగ ద్రుంచి కడువేగమె లంకకునేగె నత్తరిన్
౫౦ వనచరులొక గిరిచేరువ। వనమున జరియింప జూచి వసుధాసుతయున్
తనచెరకొంగు తునకను। తనసొమ్ములు మూటగట్టి ధరణి వైచెన్
౫౧ అంతట లంకకు దైత్యుడు। సంతోషముతోడ నేగి సయ్యన నట్లుం
త్పగహావనశేమునుధా। వన కాంతలను దోడు కావలి బెట్టెన్
౫౨ అత్తరి రాఘవుండు తనునాసల బెట్టుచు గొంచుబోవగా
చిత్తము నొచ్చియా మృగము శ్రీఘ్రమునంబడ నేశి దానిని
త్తత్తియు రేశివింయు కొనదెచ్చెడి వేళ పయోజమిత్రవం
శోత్తముడల్లగానబడె నొక్కడు లక్ష్మణుడంత ద్రిప్పిరన్
౫౩ పోడగని గుండెఝల్లుమని బుద్ధిగలంకుచు రామచంద్రుడ
య్యపుడను గ్రుద్ధుడై పలికె నాతని నాకడ కేల వచ్చితి
క్షడనిను పర్ణశాలకడ కావలి పెట్టినచో ఘెరాంటునిం
ప్రడిజ డింపి శారదగునె భూరిమృగోత్కరము మద్యశేమల్
౫౪ అనుచు బలుకున్నయన్నకు। గ్రమ్మిల్లి। వినయవాక్యపఙ్ఙికి విన్నవించె

జనకతనయ పలుకు చందంబు మొదవెత్తి। లవవు రపకుండ లక్ష్మణుండు
౫౪ ॥ అనియిట్లు లక్ష్మణుండు పలికిన విని ప్రస్తరణంబున చిన్నబోయి దుర్నిమిత్తంబులు
గనుంగొనుచు తదనంతరంబున నాశ్రమంబునకుం జని అక్కడ॥
౫౫ పర్ణశాలలోన పరికించి పరికించి। సీత గానవేక చిన్నబోయి
చింత్తమెల్ల గలిగి శ్రీరామచంద్రుండు। పలువరిం జాచె భ్రమసి భ్రమసి
౫౬ నిభృత విలాసంబునెమ్మిన భ్యాశించు। గురుకుచ కానవే హరిణియిపుడు
నీ మంజులాలాప నిచయంబు గైకొన్న। సుకుమారి కానవే పికవరేంద్ర
నీ నిండు సంతాంతి నెమ్మోము గలయట్టి। రుచిరాంగి కానవే రోహిణీశ
నీ పక్షవిస్ఫూర్తి వేలధమ్మిల్లంబు। సఖియనుగానవే షట్పదంబ
౫౭ స్తనభరంబులు నీదు పొక్కిటకు దగిన ట్టి సతి గానవే చక్రవాకనాథ
నేరదు వెస్పుగా నడువడి నీయట్టి రమణి గానవె నీవు మరాళరాజ
౫౮ ఘనసారభూజంబ కానవే నీమంచి। గంధంబునలమేని కరయుంవరాన
కదలకాతరు రాజ కానవే నీ మేని। మెరుగపెండుడల మాపానసే త్రి
పలశిఖ్ల చప్పక ప్రిష్టంబ కానవే। వేలవి నీదు పుష్పవిలాస నాస
కమనియ్యలతవల్లి కానవే నియట్టి రమలుల శోభిల్లు కంబుకంఠి
౬౦ భ్రమక ధరణిరుహాధీశ కానవె నీ ఫలస్ఫూర్తి కంఠంబునేల వేణి
కళికలను మించు నకుంత కానవమ్మ నీదు కోరికె నిబ్బదంతి నీరజాస్య
౬౧ వనజాస్య నినుగూడి వర్తించునవహార। వనములు శృంగారవనములగును
పృథివి ధనీతో గూడి వరియించు కాలిన్య। శయ్యలన్నియు పూదు శయ్యలగును
కలకంఠి నీ చేతి కందమూలాది భోజనములు మధురభోజనముల గును
గురుకుచ నినుగూడి చెరియించు నటువంటి। తపములు సత్పుణ్య తపములగును
౬౨ కలికి నీతోడ భోగింప జాలినట్టి। భోగమెల్లను దేవేంద్ర భోగమగును
పృథివిధపాడ గట్టి గదె నాకు జూడవలయు। కన్నులను గానరావెందు కమలవదన

౬౩ యేమృగంబును గన్నంతే నాక్షిగానవే। అనిపె క్షభంగుల నడుగుచుండు
యేమానుబాడ గన్నవామాక్షిగానవే। అనిపె క్షభంగుల నడుగుచుండు
యేయుర్రి బాడగన్నతొయ్యలి గానవే। అనిపె క్షభంగుల నడుగుచుండు
కలని భీతి బొందు తలకును మదిలోన। సొలయు మూర్ఛబోవు నలయునలుగు
౬౪ సీత గానవేక శ్రీరామచంద్రుండు। విరహతాపవహ్ని వేగివేగి॥
॥యిట్లు సీతావియోగంబునం బలువరిం చుచున్న రామచంద్రునిం గని సౌమిత్రియి
ట్లనియె॥
౬౫ దీనుని కైవడి నూరక। మానము చెడి వగద గదుమను జేశ్వరయీ
కానల భూములు వెదకగ। కాదని మీదటను వగవ కారణమెందున్
౬౬ త్రచ్చెద నాగలోకపురి వాసులగుండెలు నాకలోకముల్
వ్రచ్చెద శేషవర్గముల గూల్చెద కప్పల కొండ కైవడిన్
వ్రచ్చెద మర్త్యలోకము ను వారడనే గతి నైన క్రమ్మరన్
దెచ్చెద శీతవీక్షణము దేవరచిత్తము వచ్చునట్లుగన్
౬౭ పింపెద దైత్యసంఘముల శిందరవందర జేసి బ్రహ్మ బా
ధింపెద లోకపాలకుల త్రెళ్లగవేశెద భూతలంబు గ
క్రింపెద శైలజాలములు కీలణగించెద భూమినందనం
గాంచెద తల్లడిల్లకుము కంజహితాన్వయవార్ధిచంద్రమా
౬౮ భూతలమును నాకసమును। పాతాళము వెదకియైన బాధించైనం
సీతం దెచ్చిన పిమ్మట। నీ తమ్ముడననుచు మెచ్చుని ఖిలోర్వీశా
౬౯ ॥ అని పలుకుచున్న తమ్ముని శౌర్యధైర్య గుణంబులకు సంతోషించుచున్నంత జన
స్థానంబు వెడలి జనకనందన నన్వేషింపుచు దక్షిణాభిముఖుండై చనుచును ముందట॥
౭౦ పక్షములు తాళ్లు ద్రుంగిన పక్షీంద్రుని జూచి రాము భయపడు మదిలో
రాక్షసమాయె యనుచును। శిక్షింపగ దలచినంత శీఘ్రమె పలుకున్
౭౧ విూతం డ్రికినతి మిత్రుడ। నోతండ్రీ నన్ను నేయ నుచితమె నీకుం

నాతగుపేరుజటాయువు। సీతాపరనమ్మెరుగుచిత్తములొసర్గ్
॥అనిచెప్పిమరియును॥

౨౨ వినుమీరాఘవ పంక్తికంధరుడు దోర్వీర్యంబు సంధిల్లగా
జనకక్ష్మాపతి నందనుం గొనుచు నిచ్ఛావృత్తి తోనేగగా
వనితారత్నము దీనయై పలుకర వాక్యంబు వేర్పుయగా
విని పోరాడగ ప్రాప్తపర్చ్యె మరియా వేళంబు భూవల్లభా

౨౩ అని సీతతెరగు తనపని। జననాయకుడైన రామచంద్రునితో దర్ప్
వినుపించి యజ్జటాయువు। తనువురించుగ నంతకాలధర్మము నొందెన్

౨౪ ॥రామచంద్రునకు సకలంబును నెరింగించి తనశరీరంబు విడిచిన పక్షిరాజును భక్తి
యుక్తంబుగా అగ్నిసంస్కారాది విధులందీర్చి దక్షిణాభిముఖుండై చలించి చ(ర)రూపంబునను
స్వకబంధుని వధియించి చనుచును। ముందరా॥

౨౫ ॥చని యెదుటను రాముడు కనియె మహాముఖోగ్ర కలుషాగమహా
శనిరూపంబున దగునా। ఘనముక్తివధూ విలాస కబరిం శబరిన్

౨౬ కాంచి ప్రేమ్రుక్కిన యద్ధామి కాంతునకును। మించిన భక్తిపూజ గావించినంత
శబరి తోడుత మాకార్య సరగిదెవియ। వినయమున జెప్పనా కాంత విన్నవించె

౨౭ యినుకులాధీశ సుగ్రీవుడనెడువాడు। కపికులశ్రేష్ఠు డత్యంత ఘనుడుతలప
అతని తోడ పొందుగావింపు డన్నపనులు। భక్తనాధుకు నంతనిస్సంశయంబు

౨౮ ॥అనిచెప్పి పేర్కొన్న నమ్మనుజేంద్ర నందనుల టపంపాతటంబునకుం జని
రయెననుటయు విని నారదునకు వాల్మీక మహామునీశ్వరుండు తదుపరి కథా
వృత్తాంతం బెట్టిదని యడిగినా॥

౨౯ జలజాక్ష భక్తవత్సల। జలజాసన వినుత పాద జలజాత సుధా
జలరాశి చంద్రకోజ్వల। జలజాకర చారుహంస జానకినాధా

గద్య॥ యిది శ్రీగౌరీశ్వర వరప్రసాద సూరిజన వినుత కవితా చమత్కార అత్తుకూరి కేశవశెట్టి తనయ మొల్లవిరచితంబైన శ్రీమద్రామాయణ మహాకావ్యంబునందు అరణ్యకాండ సర్వము నేకాశ్వాసము॥

అవిఘ్నమస్తు
శుభమస్తు॥

౧ శ్రీనారదమహామునీశ్వరుండు వాల్మీకునకెరింగించిన తెరంగెరింగించెనా॥
౨ పంపాతటంబున బాణాసనాయుధపాణులైయున్న భూపాలసుతుల
కనుగొని భీతిల్లి కమలాప్తసూనుండు। వాలిపంపున వీరు వచ్చిరనుచు
కలగి తా రుష్యమూకంబుననుండగ వెరచి। మలయాచలవిపినసీమ
కరిగి వారలరాకతెరగెల్లనరసి। రాఘవనాత్మజుని వేగం బంపెనంత
౩ వచ్చిరాముని శ్రీపాదవారిజములకర్థి ప్రణమిల్లి మీరెవ్వరయ్య యిటకు
నేమికతమున రాబడె నామవేమి। అనుచునడిగిన సౌమిత్రి నతనికనియె
౪ దశరథుండనురాజుతనయులమాతని। పంపునతపమాచరింప గోరి
వచ్చి కాననభూమి వర్తించుచోట నీరాజుదేవిని నేఁడు రావణుండు
కుటిలవృత్తిని నెత్తుకొనిపోవ నాజాడ। వదలక దిక్కులు వెదకవచ్చి
శబరికి మాకాకబంధంబుదెలియంగ। జెప్పిన నర్కజు జూతగాని
౫ మీకు సఫలంబుగాచెందుమీరలేగి। వేగ సుగ్రీవు పొందుగావింపదన్న
వచ్చినారాము కనుగొనవలసి యిటకు। అతడు రాముండు సౌమిత్రియంద్రే నన్ను
౬ తలపనీరాజునకునెందు ధాత్రిలోన। వినుమహా సాక్ష్యంబు పైనట్టి పనులు చేవ
సూర్యవంశోత్తముండు మహాశూరుదితడు నీకుచేరెమిచెప్పుమా మాకునని న
౭ వాయుదేవుని ప్రార్థించి వేయుగతుల। అంజనీదేవి గావించె నన్నర్థితోడ
అర్కజుని మంత్రినై యుందు ననుదినంబు। వినుము నాపేరు హనుమంతుడనెడువాడ
॥ అని చెప్పియప్పుడు విన్నవించె॥

౮ వినుడు మహాత్ములార అరవిందమహాప్తజు దోడితెచ్చెమి
మ్మున బాడగనుపింతునని ప్రముక్తుచు వేగిక పంపుడు జేరి తా
జనిన తెరంగు వారిగను చందము నే ఖుడజెప్పి గొబ్బునన్
పనిగొని వచ్చిరాము పదకంజములం గనుపించెనంతటన్
౯ ॥సుగ్రీవుండును రామచంద్రుని పగదీర్చువాడై భావంబూహించుకొని తనపగవాడైన
వాలినింజంపందలంచి। వాలితనసందుపూర్వవైరంబు తెరంగు రామునికి తెలియవి
న్నవించె। వాలి మహాసత్వశాలియగునతండు మాబాతండెగుటకు తెల్లంబుగా
దుందుభికళేబరంబెత్తినను సప్తతాళంబులొక్కబాణంబున ఖండించినను। నాకున
మ్మికయగునని విన్నవించినను। విని రామచంద్రుండు మందస్మితసుందరవదనా
రవిందుండగుచు నాయ్యన అంగుష్ఠముఖంబున దుందుభికళేబరంబు పదియో
జనంబులు వెగరవైచుచుడయు। సప్తతాళంబులొక్కబాణంబున దెగనేయు
డయును। సుగ్రీవుండు భయకంపితహృదయుండై నరాఘవేశ్వరుల పాదారవిం
దంబులకు వందనంబాచరించి జనకనందనకనకాభరణంబులు చూపి నంజూ
చి మూర్ఛిల్లి గొబ్బునందెలిసి అర్కకులేశ్వరుండర్కజునకిట్లనియె॥
౧౦ పగనీకెక్కడదింకను। నగవరనగభేది సుతుని నాయస్త్రమునన్
దెగనేతు నమ్ము మనుచును। జగదీశుడు పలుకు నంత సంతోషించెన్
౧౧ ॥యిట్లు ప్రమాణవచనంబుల నయ్యుబలాగ్రగికి నిజ సామంతంబు సంతో
షింపం జేసిన నతండును రామచంద్రుని కార్యంబుకు సహాయుండంగా నోడం
బడి నమ్మహాశ్వరు ననుమతంబున యుద్ధసన్నద్ధుండై కిష్కింధానగరంబున కుం
జని తద్వారంబున శింహనాదంబుచేశినం। గెరలి యాదేవేంద్రతనూభవుం
డు బనుదెంచునంత నయ్యిరువురుంగదిశి। భుజంబుల పుశింపుచు గర్వాలాపం
బులు మారాడినా॥
౧౨ శైలంబుల్ వడిరు ఘుమం కడుమహాఘుంకారముల్ మ్రోయగా

బారంజేరుచు భీకరోద్ధతులచే ఫాలంబులవ్వ్రయుచుం
వాలాగ్రంబున మోదుచుం బటువిడిం వక్త్రంబులం రక్తముల్
వాలియు నర్కపుత్రుడు వడింగోపాత్ముడై పోరఁగన్

౧౩ ఆలమున పొంచి రఘుపతి। వాలితకపిరాజ్యశాలి ప్రస్ఫుటకేళిం
శూరాళిపదభక్తిశీలిని। వాలిం నొకకోల నేల గూలఁగ నేశెన్

॥తదనంతరంబ॥

౧౪ తారాపతి శేవించుచు। తారాపతి ధవళనేత్రితగనర్కజునిం
తారాదేవిని పురికిని। తారార్కముగాగ రాజతనయులు నిలిపిరొ

౧౫ నిగ్రహముమాని నృపతిశుభగ్రహలగ్నంబుయొందుపట్టముగట్టెన్
విగ్రహరాజోపగ్రహ। సుగ్రీవుని హిమధామసుగ్రీవుడుగన్

౧౬ ॥యిట్లు సుగ్రీవుని కపిరాజ్యపట్టభద్రునిం జేశి। వాలితనూభవుని యువరాజ్య
పదంబు గనిలిపి నంత వర్షాకాలంబు వెళ్లునంతకు దానును మాల్యవంతంబు నను॥
నుండ నియమించ చనియె। నయ్యవసరంబున॥

౧౭ బ్రంహాండమగులగా పటపటధ్వనులచే। నురములతంతకు నురువునుండ
కడు భయంకరముగ వడిమ్రోయుమ్రోతలు। పిడుగులాలాడకుప్పలు బుండ
క్రొమ్ముకలంతంతే శికణములతోడ। ముతగూడ। కరుదుగట్టుచు వడగళ్లు రాల
కారవిదయ్యంబుల మరపించుకైవడి। విద్యుత్ప్రకాశంబు విస్తరిల్ల

౧౮ ముసుగు వేశినచందాన మొగులుగట్టి। మీఁదినలుపెక్కి చీకటు కారుకొనగ
మించి కడవల నురకంబు ముంచితెచ్చి। కుమ్మరించిన గతివాన గురిశె జగతి

౧౯ యేరులు కాల్వడదట్టెను। బారెనునదృములు పండె ఫలవృక్షంబుల్
మీరి ఫలించెను ధరపై। వేరులుగా సురభులెల్లయిప్పుడు ప్రజకున్

౨౦ ॥అంత వర్షాకాలంబున నమ్మహాకాంతుండు శీతావియోగంబున నంబార
లుచు। నోపలేక విభ్రాంతచేతస్కుండై యిట్లనియె॥

౨౧ పలుమారు నే హస్తపల్లవంబులచేత। నవివేణి నావేడిమాన్పవేల
నళినాక్షి పరిరంభనాక్రీడ దెల్పినీ మదిమెప్పి నానాపిమాన్పవేల
చెలియ యద్దరామృత శేవకై నీయల్క। పడిదప్పి నాదప్పి గడపవేల
భామ తాపానల పరితాపముడుపని। తనువునా తనువునంబెనుపవేల

౨౨ అనుచు సీత బిల్చి నంధుండపరికించు। దిక్కులాలకించు నిక్కిచూచు
బయలు కౌగలించు బలువరించు
దశరథాత్మజుండు తన్నుదామరచుచు।

॥అని మరియును॥

౨౩ కూరలు నోరికిం రుచులు గూడుటదప్పెను దుంపతోడులుం
గారము దోచె జింహకును కమ్మని తేనెలు చేదులయ్యె శృం
గారము చిత్తమంతయును కంటుకినిద్ర వహింపదేమి శృం
గారముతోడ సీత బాడగానమి జేశిన రామచంద్రుకున్

౨౪ తాలిమి దూలిపోయె పరితాపము నందిరుగాడు నాక్షబో
కాలును నిల్వద్రాక్షనధికారము చాలకయక్షుడుర్ మహా
జ్వాలి వహించి చిత్తము విచారము దోచును భూమిపుత్రికై
మెల్లన జేశి రామునకు మిన్నక లేదురు గొన్నకైవడిన్

౨౫ ॥యిట్లు విరహతాపానలంబునం బొరలుచున్న సమయంబునా॥ కా
ర్తీకమాసంబు చనుదెంచిన రామచంద్రుండు బలంబుల గూర్చుకురమ్మని సు
గ్రీవుపాలికి సౌమిత్రి ననుప నారాముతమ్మునింగూడి తారాసమేతుండైచ
నుదెంచి రాఘవేశ్వరుల పాదారవిందంబులకొరగి తోడుచూపం దానం

౨౬ గెనెల్లనినా। పదులును। నూరులును। వేలును। బదివేలును। పదిలక్షలునా।
కోట్లులుం బదికోట్లును। పద్మంబులును। మహాపద్మంబులును। ఖర్వంబులు
నుమహాఖర్వంబులు। శంఖంబులును మహాశంఖంబులును। సాగరంబు
నంగడచి వెళ్లుకుమిక్కిలియైనడెబ్బదిరెండు శిరిశాన వెల్లువలంగల కపిబ

౨౭ లంబుల తోడుచూపిన రాఘవేశ్వరుండు మిత్రనందనుం గారవించి కౌగ

లించుకొని సీతాన్వేషణంబు శాయంగల వానరోత్తముల బలుపుర నే
బ్బి దేశాలబంప్రమనిన నతండట్ల శేయందలంచి। తూర్పునకు మైంధాది వీ
రులును। పశ్చిమమునకు సుషేణుని వృత్తరంబునకు శతవలిని। వీరలకుం దోడు
౨౮ గా వానరవీరులను। లక్షలక్షలయేర్పరిచి జానకి జాపేర్పడించి అందరికి
అన్ని ఆనవాళ్లు తేటి కిచ్చిన వారునమ్రొక్కి నిలిచియున్న సమయంబున। రా
మచెంద్రుండు వీరలు వా క్కొక్క నెలలో రమ్మని అనిపి। హనుమంతు నిం బిలి
చి నీవు దక్షిణంబునకుం బొమ్మని అనుప। న ప్డు రామభూపాలుండు అత
౨౯ ని విశ్వాసంబునకు మెచ్చిన వాడై దగ్గరం బిలచి నీవు శౌర్యవంతుండవు। గావున
నీ బాత మాత్రయోజనంబు వీడేరునని చెప్పి తనచేతి అంగుళియ్యకంబు
అతనిచేతి కియ్యచ్చి యీ ముద్రిక జనకరాజనందన చేతి కిచ్చి। ఆ జానకి శి
రోరత్నంబు మాకు అన వాలు దెమ్మని అనుప। నతనికి దోడుగా నంగజ జాం
బవంతుల నుగూర్చి అనిపె ననుటయు విని। నారదునకు వాల్మీకమహామునీ
శ్వరుండు అటు మీదకథా వృత్తాంతం బెట్టిదనియడిగినా॥

౩౦ జలజాత భక్తవత్సల। జలజాసన వినుత పాద జలజాతసుధా
జలరాశి భవ్యకోజ్వల। జలజాకర చారుహంస జానకి నాథా

శ్రీ గద్య॥ యిది శ్రీ మల్లేశ్వర వరప్రసాద సూరిజన వినుత కవితా చమత్కా
ర ఆతుకూరి కేశవ సంశెట్టి తనయ మొల్లి విరచితంబైన శ్రీ మద్రామాయణ మహా
కావ్యంబు నందు కిష్కింధాకాండ సర్వము న్నేకాశ్వాసము — శ్రీ — శ్రీ

అవిఘ్నమస్తు
శుభమస్తు

౧ శ్రీ నారద మహామునీశ్వరుండు వాల్మీకునకెరుంగించిన తెరంగెరుంగించెదా॥
రామునకు మ్రొక్కి యక్కపి రాజకరుడు। తత్క్షణంబున వెడలిరి దక్షిణంబు
౨ వెతుకువారకుచు వానరవీరవరులు। పంతములతోడ నత్యంత సంతసమున
౩ మునుదావేగిన దిక్కులు। పనుపడి వెతుకంగ జనిన బలిముఖు లెల్లం
జనకజగానక వచ్చిరి। మనుజాధిపు కడకు జనిన మార్గమునందుర్
॥ అట్టి సమయంబున॥
౪ గిరులును నదులును వనములు। బరికించుచు బట్టణముల బహువిధగతులం
దిరుగుచు నెముకుచు వచ్చిరి। కరువలి సుతుడాది కపులు గ్రక్కున నెదుర్
౫ ఆలోగాంచిరి సత్కపి। గాలముకరి శరభ శింహ శార్దూల మృగా
భీలము జన్యక దంబా। శాలయెగున్నమ్మహేంద్ర శైలము లీలర్
౬ ॥ యిట్లు మహేంద్రశైలంబు గనుంగొని రాయుం జని అక్కడా॥
౭ అత్తరి వానర ప్రకర మార్ధరణీసుత గానలేక దుఃఖారతులై
వగం బాగలి యయ్యెడ తద్గిరి నుండి సం
పాతియనం బ్రసిద్ధమగు పక్షికులేంద్రుడు రావణుండుదా
సీతను గొంచుపోవుగతి జెప్పెను లంకత్రోవయుర్
౮ ఆ పక్షీంద్రుని చేత నుబ్బాపలనయునే శ్రీరామచెంద్రుని దేవిం
పాపాత్ముడైన నైరృత్యుడు। వే పట్టుకు చన్నత్రోవ విని కపులెల్లర్
౮ ॥ మహామోదంబునం బొంది యమ్మహేంద్ర శైలారోహణంబు చేశి ప్రరో భాగంబు
నా॥

౧౦ ఆకపిమంత్రుల నందరి। భీకొని దినరుచుల జృంభితాక్షతభంగా
నీకమహాఘన భయదా। కారునకు ప్రకాశుదాశరథీ శుర్
॥యిట్లుగనుంగాని॥
౧౧ తమతమ సత్వస్థితులును। గమియింజెదికొలది తమరుకనుగానిమదిలో
భ్రమయుచు బలికిరి కపిసం। ఘములంత జాలకలకల పడుచుర్
౧౨ యీవార్ధి దాటసత్వము। మావలననుజాలదింకమారుతివినుమా
పావని వనుతుం జేయు। నివలనంగాక వారులు నేరరు దాటర్
౧౩ ॥అని ప్రార్థించిన వారలమాటలకు సమ్మతించి వాయుతనూజుండిట్లనియె॥
౧౪ పావనమూర్తిరామ నరపాలకు పంపున నష్టి దాటెదర్
దేవవిరోధిచే బడిన దేవిని జూడగ గానకుండినం
లావున గడ్డతో బెలికి లంకయు దెచ్చెదనట్లు దప్పినం
రావణు బట్టి దెచ్చెదను రాముని సన్నిధికె న్నిభంగులర్
౧౫ ॥అని వారిమనంబులు సంతోషించుగా బిర్దురువక్షానింబి। తమతండ్రియైన వా
యుదేవునకు త్రిమూర్త్యాత్మకంబైన లోకబాంధవునకు। వింధ్యనమస్కరించి రా సముద్రంబునకు
మసామిత్రులమనంబున నిడుకొని మ్రొక్కి బంధువర్గంబులం గాగవించుకొని వారిబా
తదీపెనలం బొందిగమునోన్ముఖుండై॥
౧౬ మొగము బిగించి పాదములు మొత్తముగానటునూని మ్రొక్కివా
దుగ మొగమెత్తి భీకరకతోరరవంబున నార్చిబాహుల
తృగణితలీలనూబవలయంబుల వాలము త్రిప్పి గ్రక్కునం
గిరి యున భంబు శృంగె కపినాథుడు నింగికి నేగెరి క్షునర్
౧౭ ॥యిట్లు నింగికి నెగసి పోవు సమయంబున పావనికష్టంబుగా మానవరూపంబైన
నాకపర్వతంబును। సరయును నాగజనని యు। ఛాయాగ్రహియును। శింహిక
యును। నతిక్రమించి సువేలాచలంబున కరుగుదెంచి అక్కడ అలుపుదీర నా
క్క యుంకువ నించుక విశ్రమించు సమయంబునా॥
౧౮ చేరికిసాటియోదనుజ భీకరభాషలు భద్రనాగఘీం

కారనినాదముల్ హయనికాయము కాహళధ్వనుల్
వీరమృదంగనాదములు విశ్వభయంకరలీల లంకలో
భోరుకలంగదాశ్వసన పుత్త్రుడు చాలంయు నాలకించుర్
౧౯ కోటుకి మిక్కిలైపరగు కుంజరవర్గము ఘోటకంబులర్
కోటుకి మిక్కిలైపరగు గోత్రసమూహము తారథంబులుం
కోటుకి మిక్కిలైపరగు ఘోరనిశాచరకోటికోట్లతో
సాటికి నొక్కడు సప్పురము సాహసవంతుడు గాంచెముందటర్
॥యిట్లుగనుంగొని మనంబునా॥
౨౦ ఘోరాకారులు కామరూపులు మహాక్రూరాత్ములత్యుగ్రులా
శూరుల్ వీరుల కన్నుగ్రామి పురిలో జొచ్చె తెరంగెట్లకో
యీరూపంబున బోవగా గనిన వారెగ్గెమి గావింతురో
నారిరత్నము సీత నాకు పొడగానర్ యెట్లు సిద్ధించునో
॥అని తలంచుచున్న సమయంబునా॥
౨౧ శంకెపయోజబాంధవుడు గూళ్లకు పక్షులు జేరె నెల్లెడం
పొంతముదీసె తామరలు పూచెను కల్వలు తారకంబులుం
బింకము జూపి కాంతినవ బృందము కూరికి జీకటుబ్బెనే
వంకను జారచోరకులు ప్రాలి చెరించిరి కాముకంబునర్
౨౨ ॥యిట్లు నిశీసమయంబునందు తనమేనిగాత్రంబు అణుమాత్రంబుగా ప్రోచి
యుగ్గిరిదిక్కున నల్లన పురిదావరంబు చేరి హరికలువ మోహనంబుగా పురప్ర
వేశంబు సేసి॥
౨౩ మేడలు రచ్చకొట్లములు మద్దెలు మంచెలు నాటకూటముల్
మాటుల్ చుటంగళ్లు గోపురావళుల్ నాపురి
వాడలు నేలి నేహములు విప్రవయంబులు వేశ్యవాడలుం
మేడలు లాదిగ నటుసమీరతనూజుడు బొచ్చిచూచుచుర్

౨౪ మరువులు సందులు గొందులు।యిరువురుబారకా నిబోట్లు నేకాంతంబుల
తెరువులు నంతః పురములువెరవకక పికుంజరుండు వెతకం జొచ్చెన్।
౨౫ గాలి వలెదినకరకాంతివిఖ్యాతిగా।ధూమకేఖలీలదూరజొచ్చె
అసురపురములోన అక్కడి క్కడయన।కకవియదిరిగి వెదకే కపివరుండు
॥యిట్లుతిరిగితిరిగి వెదకుచు తనమనంబునా॥
౨౬ మాయాబలుడగురాక్షస।నాయకుడిటపట్టితెచ్చు నాడతనిమహా
కాయముసుగ్రాకృతియెని।తొయ్యలితనతనువువెడలదారగెన్నకటా
౨౭ అటుగాకీతడు వాండుదేశములకియ్యబ్జా క్షిపెట్టింపెనో
ఘనయంత్రస్థితివార్ధి మధ్యమున దాకౌటల్యడై దాచెనో
పటుబాహూబలశక్తినాగభువనప్రాప్తేశమందంపెనో
చెటులోగ్రాకృతి రాముబాణములకుంభీతిల్లియెందుంచెనో
॥అనివితర్కించి మరియును॥
౨౮ ఘంతువిధాతదండ్యములుధూర్జటుశైలముబొత్తవిష్ణునిం
బోరి జయింతుగ్రహంబులందిరుగగ నైతుసమగ్రపయోధులేడుగా
వింతునుడుగ్రజంబులనువెళ్లలు వెట్టుదు భ్రాతలంబుగ్ర
క్రింతుయహింద్రులోకమునుగీట్టడ జేయుదుసాహసంబునన్
౨౯ కొట్టుదునింద్రపాతకుని గుండెలువ్రత్తు కృతాంతు జెందుదుం
మట్టుదు దైత్యునిం వరుని మానముగొందుదుగానిదూలగా
బట్టుదుకిన్నెరేశ్వరుని ప్రాణముకల్గుదు శూలిదోలుదుం
బట్టులు ఘంతురావణుని సారసలోచన జూపకుండినన్
౩౦ యీమాట్లు జేయ దేవ।స్తోమంబులుచంద్రవదనుచూపెదరుండ్రే
యేమిటుకికీడదగదని।రాముడువద్దనినమరలిరమ్మనుచున్నన్
౩౧ ॥అనిబహుప్రకారంబుల నుద్యోగించుచు నొక్కగోపురారోహణంబుచేశిన
సమయంబునా॥
౩౨ పావనిగనుగొనెనపుడు।పావనివిఖ్యాతసుగుణభవ్యోపేతం

సేవితదనుజవ్రాతను।భూవనితాజాతనిత్యప్రాతంసీతన్
౩౩ ॥యిట్లున్నవారలుమునిచేశులుగాతలంపునసష్టేడలపైనుండిడిగ్గిసూక్ష్మాకారంబు
నైకానిశింశుపావృక్షంబుచరాచి॥
౩౪ శిడిగల వ్రిక్షముక్రిందను।జడగలయాజనలబడలి జడనగుమేనుం
బడలికచిత్తముగలయా।పడతుకగనుగొనుచునుండె పావనిగనర్క్
౩౫ పతిబాసినట్టియాకలకంఠిపలుమారు।వివిధమాయలచేత వేగివేగి
వీరదానవకోటివికృతవేషంబులు।గనుగొనిచిత్తంబుక్రాగిక్రాగి
తనకుదిక్కువేమితలపోశితలపోశి।లోలోన మిక్కిలిలోగిలోగి
కర్ణకఠోరంబుగానాడుపలుకుల।దారగెడికన్నీరుదోగిదోగి
రాముబలువరించురాముని చేర్కొను।రామరామయనుచురమణబలుక
౩౬ రాముబలువరించురాముని చేర్కొను।రామరామయనుచురమణబలుక
కపివరుండువినియుకమనియ్యరత్నంబు।సీతయనుచుబొంగచిత్తమునను
౩౭ ॥అట్టిసమయంబునరావణేశ్వరుండుసీతాప్రేరితహృదయుండైశీరోదకంబు
మజ్జనబాడిదివ్యాంబరంబులుధరియించికర్పూరసమ్మిళితంబైనశ్రీగంధంబు
౩౮ పూతబూశిపారిజాతప్రశవంబులుముడిచి।దివ్యంబగుతాదినవ్వటువైడు
జవ్వాదిమెత్తిపదిశిరంబులరత్నకీలితంబులగుభూషణంబులుధరియించినవర
౩౯ త్నస్థాపితంబగునాడ్డాణంబును।బిరుదునూపురంబులును।నలంకరించిచంద్ర
హాసకలితుండైకందర్పవిలాసుండగుచు।కిన్నెరకింపురుషగరుడగంధర్వామరశిద్ధ
౪౦ విద్యాధరాంగనలు।వుభయపార్శ్వంబులనాలవట్టంబులువట్టి।మాణిక్యకచట
త్రంబులును।తాలవృత్తంబులును।వింజామరులును।ధరియించికొందరుక
౪౧ రదీపికాసహస్రంబులుగైకొని।ముందరపిరుందరనేతార।అశోకారామం
బుకేతెంచునప్పుడుగంధవాతూలంబునందూలుపుష్పలతికంబునంబోలి
౪౨ వడవడవణంకుకు।తనసుందరాంగంబుహస్తారువక్రకేశంబులంగప్పినణంగి
యుమునింగియు।నిగురుగప్పిననిప్పుచందంబునమాళిదూసరంబగురత్న
౪౩ కీలితంబుపగిది।మేఖుచిష్టంబగుచంద్రబింబంబురీతిప్రత్తడింబొదివినపశ

డిసలాకుభాగునమరుగుపడియున్నజానకింగనుంగొని॥
౪౪ సీతగనుగొనిరావణుడాతతనయవాక్యసరణినాతికుతూహలమున
చేతోభవునిశితాంబకపాతంబుననొచ్చినొచ్చిపలుకంజొచ్చెన్
౪౫ తోయజదళాక్షిననుకాయజుడుకెంబవటిసాయకములేచ్చికొనియేయదొణంగెన్
తోయజదనంబుననుమేయరుచితోడనుడురాయుడాగిమించిడిగాయదొణగెన్
గోవెలలుగీరములుగూయగనవిద్రుయమువెల్లెడలజూచిననుప్రేయగజెలంగెన్
నాయడకృపారసముబాయకవివేకముననియ్యెడనునుండుమిరినాయమెలతాంగీ
॥అనిమరియును॥
౪౬ లలకేశ్వరుడువాయనంబుగానిచ్చినలంబితశినీబనాంబరములు
దక్షిణాధీశుండుదగకానుకంపినసురభికర్పూరాదిపరిమళములు
పాతాళముననుండిఫణిసార్వభౌముండుప్రత్తెంచినటువంటిభూషణములు
దివిజాధినాథుండుదినదినంబునునిచ్చుపారిజాతాల్లాసప్రసవచయము
౪౭ కలవునాయింటయేప్రొద్దుకడమలేకదేహవరవృత్తిగావించినూహమలర
కాముకేళిసుఖంబులగలయుటొప్పువదలుపక్షంబురామభూపాలుమీద
౪౮ యవ్వనివీటుకియేడువారాసులుపెట్టునికోటకైపెట్టుపేరుగు
యవ్వనిసేవింతురింద్రాదిదేవతలనుచరబలముకైయనుదినంబు
యవ్వనిచరసాలయేప్రొద్దునుందురుగంధర్వసురయక్షగరుడసతులు
యవ్వనిబండారమిరవందవిలశిల్లునవనిధానంబులువివిధభంగి
౪౯ సకలలోకంబువెల్లనుతాసహావృత్తిరమెవ్వనికిజెల్లుపుష్పకంబెక్కితిరుగ
నాకెతగుగాకకలరెయొనాటునైనమద్భుజాశక్తిప్రతిబాల్పునద్భుతంబు
౫౦ పుశనుండులోగిరిసన్మార్జనముశాయునబ్ధినాయకుడుకలయాపిజల్లు
పావకుండరుదెంచిపాకంబులొనరింపశమనుండుడగ్గరిశావశాయ
పాతారికల్పకాప్రసవంబులొసగంగదనుజేశ్వరుండకైదండవిడగ
నరవాహనుండుతానగరివెత్సమువెట్టియూశానువీభూతినెలమినియ్య

౫౧ గురుడుపంచాంగమెపుడుసరవిజెప్పనమరకిన్నెరగంధర్వయక్షభుజగ
శిద్ధకింపురుషకాంతలుజేరికొలువవయిభవంబునజెలువందువాడధరుణి
౫౨ యెత్తినశంకరాచలముహీనబలంబులబంతికైవడిం
మొత్తితిసకుడిష్వతులమూగినసర్వమువిచ్చిపోవగా
నొత్తితిశత్రుభూవరులనుగ్రరణంబునభూమిద్రెళ్లగా
యెత్తితిభోగికంఠమునువిూరినకాళమమేటికీర్తులన్
౫౩ జడలుగట్టుకొతపసులచందములనుతమ్ముడనుదానుఘోరదుర్గములయందు
క్రూరగాయలుగూళ్లుగాగుడుచునట్టిరాముడేరీతిలంకనుకాగలండు
౫౪ యింకజాయవేరుయాడంగనోపరుకట్టువేరుమట్టుపట్టవేరు
జలధిదాటుశక్తిజాలదునరులకువచ్చుత్రోవజెప్పువారిజాక్షి
౫౫ దానవులెపుడుచూచినమానవులనుగెలువగలరుమదినూహింపన్
మానవభక్షకులైయ్యునుదానవులనునరులుగెల్వదరమేజగతిన్
౫౬ జగతీశుడుమానవుడటునగకేభుజశక్తితోడనాకెదిరింపన్
నగధరానగదధనుండోనగభేదోకాంతకాంతనాకెదిరింపన్
॥అదియునుంగాక॥
౫౭ నీకన్నులసౌభాగ్యమునీకుచములగల్గుమేలునీముఖముకాంతిన్
నీకరములలావణ్యమునాకస్త్రీలందులేరునాకుర్జూడన్
౫౮ సురకాంతలసరిరారుయక్షసతులంచూచింపకింనెరభామల్
సరిరారుశిద్ధవనితలనాయంబుగాదెన్నగా
గరుడస్త్రీలసమానమెన్నగలడెగంధర్వలోలాక్షులం
మరియేలనినుజెప్పిచెప్పతరుణుల్మత్తేభకుంభస్తనీ
౫౯ క్రీడాలంకారముగానాడుముభయముడిగిమధురమైనవల్దూర్తిన్
వేడిశిలనేలుకన్నులజూడముసీకన్నువెత్తిసుదతీనన్నున్
౬౦ ॥అనిపలుకుచున్నదుష్టభాషణంబులకురోశిత్రుణంబుచేబట్టియుల్లనియె॥

౬౧ పతి దేవరగానెప్పుడు। మతి దలపుచు నుండునట్టి మగువం జెరుపం
ప్రతినగలయట్టినీతో। ప్రతివచనములాడుకంటె పాపముగలదె
౬౨ పర దారరతులు గోరెడు। పురుషుల కాయువు నశించు పుణ్యముచెడు స
త్పురుషులు దూషింతురు తుది। నరకంబుల గూల నేయి నాయము వినవే
॥ అరియును గాక॥
౬౩ తన సాహసంబు తానే। కొనియాడిన నతడు హీనగుణుడనియనగా
నినునీవ పొగడుకుంటివి। వినగూడ వుధర్మశాస్త్ర విపరీతంబుల్
౬౪ సంగర రంగమందు నతిశౌర్యము నంరఘురాముతోడ మా
తంగ తురంగ సద్భటశతాంగ బలంబుల గూడి పోరగా
రంగుగ నోపకిప్పుడు। విరాధఖరాదుల పాటు చూచియున్
దొంగిలి నన్నుదెచ్చి వివిధోక్తుల నన్ను నుతింప బంతమే
౬౫ కూకట్లు ముడికి నైకురులు గూడని నాడు। బెదర కతాటకి పింపైమడచె
గాధేయు డొనరించు క్రతురక్షణముశాయ। పెక్కండ్రదైత్యుల నుక్కణంచె
అవనిపై విలశిల్ప అఖిలరాజన్యులు। వే వెడెత్తగ లేని విల్లు విరిచె
ఘోరాటవులలోన గ్రువ్వరుసమయాన। ఖరదూషణాది రాక్షసుల జంపె
౬౬ పాదరంజమున నాకరాయి పణతి జేశె। లీలమాయామృగంబు నగూలనేశె
రాపుచెంద్రుండు మేదినీ రక్షకుండు। రామభూపాలుడాది నారాయణుండు
౬౭ అట్టి రామునికీయబ్బియనగనెంత। లంకయనగనెంత దైత్యుల పొంకమెంత
నీవనగయెంత నీలావుచంతయంత। చెప్పనేటికి నీవైచూచెదవుగాక
౬౮ వీరాలాపములాడనేల వినుమా విశ్వప్రకాశంబుగా
పారావారము గట్టి రాఘవులు కోపస్ఫూర్తి దీపింపగా
ఘోరాజిన్ని నుడాశిలావు కవిమింకోటీరయుక్తంబుగా
క్రూరాస్త్రంబుల మస్తముల్ దునిమి భుక్తుల్ వెట్టి భూతాళికిన్
౬౯ ఆరూఢప్రతిమానవిక్రమకళాహంకార తేజోనిధిం
శ్రీరాముం సుగుణాభిరాముదెగడుం జేకొన్న నిన్నాజిలో
దారాచారుడవంచు నిష్ఠురగతిన్ దండించు ఖండించుము

మొల్లిరామాయణం॥ - - - - సుందరాకాండ॥

స్థిరశైలైన బొచ్చివచ్చు నలుకం నేడెల్లి నోహించు మిా
౨౦ ॥ అనితన్నుచేరకింగానక వీరాలాపంబులాడ రావణుం దొడుపుదప్పినకాలాహిచందం
బున ను గ్రుండ్రిమండియిట్లనియె॥
౨౧ ఆడదిగాకని కూరిమి। పాటించిన యంతకైన పైకొనివచ్చే
మా పాడించక నాలుక। తూటులుగా జేయకున్న దోషము గాదే
౨౨ వయ్యాడక నాముందర। కయ్యానకు కాలు ద్రువ్వగనిగ నదినిం
దయ్యాలకు బలి వెట్టెద। ప్రయ్యలు గానరికి యల్లవారలు జూడన్
౨౩ కాకున్న దీనిబలి మిం। జేకొనదన కాంక్షదీర భావజకేళిం
జేకొని విడిచిన పిమ్మట। నైకొనునట్లైనగాక గర్వముపేర్మిన్
౨౪ భీమాటోప భుజప్రతాప మహిమన్ భీమాచలం బెత్తి సా
త్రామ జ్యేష్ఠ దినేశ సంఘముల సంగ్రామంబులో జొచ్చియు
ద్దామ ప్రౌఢి జలంగు చుండెడు కళద్దాముండు నాముందటం
రాముంగీముసు జెప్పగిప్పనగరారా కెందుబింబాననా
౨౫ అఖిలలోకములకు నాయాజ్ఞ చేశితి। వికహాళి గంపుప్పుకంబె క్కితిరుగు
వేల్పుమూకల బాతబెట్టి వేయించితి। దితివంశవల్లభుల్ నుతులు శాయ
గణములతో గూడ కైలాస మెత్తితి। పటుపైన పుష్పుల బంతి కరణి
వనజగర్భుని బాతవరములు గైకొంటి। దండిమైన త్యుగ్రతపము చేశి
౨౬ చరలువట్టితి గంధర్వ సిద్ధసాధ్య। భుజగ సుర యక్ష కిన్నెర గజగ మనల
యిట్టి సామార్థ్య మెవ్వని యందు గలదు। మహిమనాకంటె రాజసమానమెందు
౨౭ నాకునెదిరింప నాకపేత నారుని నొద్ది। వెరవకిప్పుడు దుర్భాషలరచుదీని
జింహ మొదలంటబట్టినే శితకతోర। ధారదును మాధారణాబారవైతు
౨౮ ॥ అని ఝుంకింపుచు త్రేయ నంకించుత రి సుందరులు గొందరడ్డంబువచ్చి॥
౨౯ సురవరుశోధనుం జయుడొ సూర్యతనూజుడొ యాతుధానుడో
శరధివిభుండొ గాఢ్పుపుర శాసన మిత్రుడొ భోగివర్గమో
గురుభుజశక్తి నీవు గాని కోపము చూపగనీకు నింతయి

త్తరుణిపయిం బ్రతాపమున దారుణకర్మము జేయ జెల్లునే
౮౦ యేటికి యిటువలె గినియగ। గాటపు తుష్టుంకెనలు బాలుకరవాలముకై
యాడది యుక్కుమెవముమునీ। మాటికి మన్నించి కావు మాయిక జాలున్
౮౧ ఆనిశాంతవచనంబుల బ్రియంబులుచెప్పిన నప్పుయోరుహాక్షులను మన్నించి యసుర
జేశ్వరుండు వైదేహి కావలియున్న యేకజటి ఝజట త్రిజట ఘుర్ముఖి నయోముఖులాదిగా
గల దైత్యకామినులం గనుంగొని॥
౮౨ యెడయ్యె రెండు మాసములోడబర చుడు నేర్చిన ట్లు యెడబడకున్నం
గడి ఖండలుగా గోయుచు। పడతున భక్షింపు డింతి పలలంబెల్లన్
॥ అని రోషించి ఖ్ఖినా కారుండై పలికినా॥
౮౩ తనపతి నిందించుటకును। తనప్రియములు చెప్పినకత క్కినమీర్ద
తనుజంప మన్నమాటలు। కినకుల వల్లభుని దేవి యెలుగెత్తేడ్చెన్
౮౪ జానకి శోకింప సాధ్వికిన్నెరయక్షు। గరుడోరగామర కాంతలెల్ల
వెంటనే శోకింప విని గంధవహ పుత్రు। డాత్మలో చింతించి యాగ్రహమున
యీదుష్ట దైత్యుపై యిప్పుడు లంఖించి। చెండాడ నా చాత జిక్కనే ని
కయ్యంబు వెస గుగా కసత్తు ముదూరి। బలువిడి వీనికి లోబడితి నేని
౮౫ సీత గానలేక పక్షించి శ్రీరామ। భద్రుడేట్లుండు నో సీతయు ప్రాణమెడలు
లక్ష్మణుండును ఆలస్య ముడిగి తెగుదు। రింతైన కార్యంబు తెరగుదప్పు
౮౬ అని పవనాత్మజుండు దివిజారి పయిందిగ వ్రేల గాదు భూ
తనయకు నాదు రాకవ సుధాకరు వేఁఴు నెరుంగ జెప్పి మా
ర్థి చూతఁబని వతానక్షితి నూరకయుండె నప్పుడ
ద్దనుజ విభుండు వోయెనిజ ధామముకుం వనితా సమేతుడై
౮౭ ॥ అప్పుడు యామినీచరకామినులా రావణానుమతంబున బహువిధంబుల మధురా
లాపంబుల మిధ్యలాను కూతురుని బోధించి। సాధించ నోపక యలసి యొక్కింత వ
ప్పు నిద్రించిమెల్లా నిత్రిజట యిట్లనియె॥

౮౮ కలగంటిన్ వినుడింతులార ఘనలంకాద్వీప మీయబ్ధిలో
పలరార్చ మనరావణేశ్వరుని శుంభత్ రత్నకోటీరముల్
కలనం గూలర ఘూద్వహుండెలమితో గంధేభ మున్నెక్కియు
జ్జ్వలకాంతిన్ విలసిల్లి సీతగొని పోవం మిన్నకెన్నిప్పుడే
౮౯ శుద్ధాత్ముడైన రాముడు। శుద్ధాంత పుదేవు గాగ శుభశూచకముల్
సిద్ధమయి తోచుచున్నది। శిద్ధంబిమ్మాట వేదశిద్ధాంతముగన్
౯౦ కావున నిక్కోమలి యెడ। కావలియున్నట్టి మీరు కతి నోక్తులుగా
నేమియు నాడకు దేవియు। రక్షించు మనకు దిక్కు గుమీరన్
॥ అని చెప్పి మరియును॥
౯౧ అమ్మా వెరవకు మదిలో। నిమ్మాలెడవేక్కసుండు నీకని విభుడుం
నెమ్మది నినుగొ వును। మమ్మందర మనుచు మమ్మురు వక కరుణన్
౯౨ అనుచు దనుజకాంతలందందనెడబాసి। నిదురబొందిరంతనదరి సీత
తనకు దిక్కు లేమి తలపోసి దుఃఖింప। పవనసుతుడు మనుజ భాషపలికె
౯౩ పృశ్నాడు వెసరా ఘవ్రు। లు న్నాడా కపుల గూడి యున్నత గతి వ
చ్చె న్నాడిదె నిను గాంఛో। చున్నాడిదె నిజము సుమ్ము యుర్వీతనయా
౯౪ ఆ మాటలాలించి భూమిజ తనలోన। వెరగంది శింశుపా వృక్షమదరి
చూడంగనప్పుడు సూక్ష్మరూపంబున। నుడికిపై శాఖల నడుమనున్న
కపికుమారుని రూపమపురూపముగ గాంచి। సొంతంబు నొంద హర్షంబు నొంది
దనుజమాయలు చాల తరుచు వేగుట జేసి। మారాడనేరక యూరకున్న
౯౫ భావమూహించి తన్నతా దేవి యాత్మ। నమ్మకుండుట జేసియా కొమ్మమీద
నుండి దిగువకు లంఘించి ముందువేత్తు। మ్రొక్కి నిలుచుండి కరములు మోడ్చి పలికె
౯౬ తమ్ముడుగూడి పుణ్య హిమధాముడు రాముడు వచ్చి మాల్యవం
తంబున సైన్యసంఘము ముదంబున గొల్వగనుండి భూమి పై
మిమ్ముల జూచి రమ్మనుచు మేటుల గ్రాంధర బుచ్చి దంతమా

త్రంబున మమ్ము గొందరను దక్షిణ భాగము జూడ బంపుచుం
౯౭ అంగన పొడగనజాలుదు। సంగతిగా పోడవనుచు సయ్యన నావే
నుంగరమంపెను శ్రీరఘు। పుంగవుడిది కొమ్మటంచు భూమిజకిచ్చెన్
౯౮ యిచ్చిన జూచి రామ ధరణీశ్వరు ముద్రిక తానెరింగి క
న్నిచ్చకు వచ్చి మెచ్చి తరుణీమణియాత్మగతంబు నందునీ
విచ్చిన దాని భావమును వల్లభు బంధము నెల్లనే ఖడం
జెచ్చెర నంతయుం దెలియజెప్పుము నమ్మిక పుట్టునట్లుగన్
॥అని విచారించి యిట్లనియె॥
౯౯ నిను నిశ్చయింపజాలను। వినుపింపుము నీ విధంబు విభుని తెరంగుల్
ననవిడు పావని తెలియగ। వినయంబుగ విన్నవించె విస్ఫుట భణితిన్
౧౦౦ రాముని దాగురించి నిను రావణుడెత్తుక వచ్చు వేళ నీ
హేమమణి భూషణావళులు యంత ఋష్యమ ధాత్రి వైచినం
నే మది వుచ్చి దాచునెడ నీ పతి అచ్చట కేగుదెంచు బో
తామరసాక్ష నందనుడు తామవి జూపిన జూచి మెచ్చియున్
౧౦౧ అర్కసంభవునకు అభయంబు కృపజేసి। దుందుభి కాయంబు తూలమెత్తి
యేడుదాళ్లను సర్వమేకంబుగా వ్రచ్చె। వాలినద్భుత శక్తి గూలనేసి
సుగ్రీవునకు తార చూరగా నొప్పించి। అంగదును వరాజ్యమందు నిలిపి
వారలతో గూడ వానర సైన్యంబు। వెసగా కొలువంగ నేగుదెంచి
౧౦౨ మాల్యవంతంబునం దుండి మను జవిభుడు। నిన్ను వెతుకంగ నందర నన్నిదిశల
బనుప దక్షిణ భూభాగమరయ మేము। అంగదుని తోడ గొందర మరుగుదెంచి
౧౦౩ వారి పంపున నవలీల వార్ధి దాటి। వచ్చి సకలంబు నరసి యీ వంకగంటి
రావణుడు వచ్చి నిన్నను ప్రియము తోడ। పలుకులప్పుడు నున్నాడ పాదపమున
౧౦౪ ॥యివ్విధంబు నంబలుకు నప్పుడు నమ్మక అతనింగనుంగొని రాముండే రీతివాడు అ
తని చందంబు చెప్పుమనుటయు మ్రొక్కి యిట్లనియె॥
౧౦౫ నీలమేఘచ్ఛాయ బోలు దేహము వాడు। ధవళాబ్జపత్ర నేత్రముల వాడు

కంబు సన్నిభమైన కంఠంబు గలవాడు। చక్కని పీనవక్షంబువాడు
తిన్ననైన సుపట్టు దీర్ఘబాహుల వాడు। ఘనమైన దుందుభి స్వరమువాడు
పద్మరేఖల నేరుపదయుగంబుల వాడు। బాగైన యట్టి గుల్ఫముల వాడు
౧౦౬ కపటమెరుగని సత్యవాక్యముల వాడు। రమణ రాముండు శుభలక్షణముల వాడు
యిన్నిగుణముల రూపింప నాసగువాడు। వరుస సౌమిత్రి బంగారు వంటువాడు
యుండుదేమును గురియించి పరుస జేసి
౧౦౭ పురుతరాటవి నుండి మహోగ్రతపము। వాయుదేముని గురియించి పరుస జేసి
అంజనీదేవి గాంచె నన్నర్థితోడ। అర్కజుని మంత్రి హనుమంతుడనెడువాడ
౧౦౮ ॥అని తాత్పర్యంబు పుట్టునట్లుగా విన్నవించి దేవినీ చేపుండిచ్చిన నూతనాంగుళీయకం
బు మీకు నొప్పించితి యింక నాకురిక్త హస్తంబులం జనుటదూతమార్గంబు గాదు। గా
న మిమ్ములదర్శించి నందుకు రామునకు నమ్మిక పుట్టునట్లుగా మీ శిరోరత్నంబు
దయసేయవలయు। ననిన విని కుశేశనయనయిట్లనియె॥
౧౦౯ నానాథు క్షేమమంతయు। ధీనిధి నీ చాత వింటి తెలియగ నానీ
నీ నిజరూపము చూపక। నే నారత్నంబు నమ్మి నీ కియ్య జుమీ
౧౧౦ చుక్కలు దలపువులుగా। నక్కజముగ మేను పెంచి నంబరవీధిన్
వెక్కసముగ చూపట్టిన। నక్కోమలి ముదము బొంది నాత్మస్థితికిన్
౧౧౧ ॥యిట్లు మహోన్నత రూపంబు చూపి యప్పటియట్లు సూక్ష్మరూపంబు నైకొనిన న
మస్కరించిన హనుమంతునకు నద్దేవి తన శిరోరత్నంబు కృపచేసి యిట్లనియె॥
౧౧౨ రవికులవార్ధి చంద్రుడగు రాముని క్షేమము చాల వింటినా
వివిధములైన పాట్లు పృథివీపతికిం దగ జెప్పగల్గెనే
డవిరళ భంగి నీ వలన నచ్చుగ నే నుపకారమేమింకన్
దవివియె నరులేదు వసుధా క్షితి వర్ధిలు బ్రహ్మకల్పముల్
॥యిట్లు దీవించి మరియు॥
౧౧౩ యేయెడ జూచిన ధరణీ। నాయకు శ్రీ పాదయుగము నా చిత్తములో
బాయవని విన్నవింపుము। వాయుతనూజుండ పుణ్యవంతుడ తెలియన్
౧౧౪ యిల్లడు రావణుడే తెంచి కపటభేది। గర్వముగ జేసినట్టి కళ్లలాడె

నన్నియుమునీవు చెప్పులార విన్నతెరగు। పతికిదయపుట్ట విన్నపము శేయుమనుచు

౧౧౫ నిడుదపెన్నెరువేణి జడలుగా సవరించి। మాశినజీర్ణ వస్త్రంబుగట్టి

భూమిరంజంబు విభూతి పూతగదాల్చి। తనదివ్యమూర్తిచిత్తమున నిల్పి

నిరశనస్థితితోడ నిల్చిభూశయ్యల। ప్రవశించి నిదురయేర్పడగవితచి

తారకబ్రహ్మమంత్రంబుపఠియించు। కరినరాక్షస వృగావిలోకన

౧౧౬ మహితలంకామహాద్వీప గహనసీమ। తపముశేయుచు నున్నాను తన్నుగూర్చి

నాకుప్రత్యక్షమగుమనినాథు నకును। విన్నవింపుము సత్యసంపన్న నీవు

॥అనిచెప్పిమరియును॥

౧౧౭ జనకుని బొంగి రామనరచంద్రుని నన్నను తల్లిమారుగా

ననికొలువంగనేర్చుగుణగణ్యుడులక్ష్మణునీతిపారగుర్

వినగనరాని మాటలవివేకమునందనునాడినట్టియా

వినుతమహాఫలంబనుభవించితినంచును జేరిచెప్పుమా

౧౧౮ ఆ మాపులుమదిబెట్టక। నామానము కావుమనుచునయగుణోధాముడు

రాముని తమ్ముడు సౌమిత్రికి చెప్పవయ్యసాహసవర్యా

౧౧౯ ॥అని జనకరాజనందనం విన్నపించిన విని హనుమంతుండిట్లనియె॥

౧౨౦ యినుడుదయించకమున్నే। వననిధిలంఘించి మనుజవల్లభుకడకుం

నినుగొనిపోయెదనిప్పుడు। జననీవిచ్చేయుమనిన సంతోషమునన్

౧౨౧ నీవంతవాడవాదువు। నీవెంటనువచ్చితేనినెగడవుకీర్తుల్

రావణుకంటెనుమిక్కిలి। భూవరుడేదొంగయంచుభూనుతచెరితా

౧౨౨ ॥అదియునుంగాక రామచంద్రుని దప్ప నంతఃపరంబైనపరపురుషులనంతను। అటుగాన నా

కురాదగదు అయిననుజెప్పెదనాకర్ణింపుమా॥

౧౨౩ దొంగిలిదెచ్చిన దైత్యుని। వంగళముగ వానివాని నివార్చి

సంగరముఖమున జంపక। దొంగిలిగొంపోవదగదు దారలపనెందున్

౧౨౪ ॥మరియు రామచంద్రుండు జగదేకవీరుండును। కోదండదీక్షాగురుండును। రాక్షసకు

లాంతకుండును। నగుటం జేశి రాణివాసద్రోహియైనరావణుని నావాహముఖంబునవి

ఖ్యాతిగా జంపి కొంపోవుటధర్మంబుగాన। నీవు రామచంద్రునకు నిజభృత్యుండవు

౧౨౫ ద్యుండవు। గాన నీవెంటనరుగుదెంచుటకుతప్పులేదు। అయిననుపగదీర్పకవచ్చుట నుచితం

బుగాదుగాన నీవు రాఘవేశ్వరులకుయున్నియుందెలియవిన్నపంబుచేశి తడయక తోడ్తె

చ్చి రమ్మని ఆనిపిన నమస్కరించి హనుమంతుండిట్లనియె॥

౧౨౬ నీ విభుడబ్ధిదాటుధరణీతలనాథులు సన్నుతింపగ

సుగ్రీవసుషేణముఖ్యబల బృందముతో నరుదెంచి నీమనిం

రావణునాజిలోదునిమి రాజసమొప్పగ నిన్నుగొంచునీ

క్షేమముతోడ నీపురికి నాయన నేగు నిజంబు నమ్ముమా

౧౨౭ ॥అని విన్నపంబుచేశి సముద్రోత్తైయద్దేవి చేతదీవెనలుబొంది మరలి చనువాడై తనరాక రావ

ణుండెరుంగవలయునని తలంచి॥

౧౨౮ మేదినీసమముగా మేడలుగూలించి। కేళీగృహంబులు నేలగలపి

కమలాకరంబులు గలచి గారలుచెట్టి। వృక్షజాతంబులు విరుగదన్ని

పుష్పగుచ్ఛంబులు పుణికిపారగవైచి। తేనెలురాల్చి పూదేనె నుడిపి

పాదరింళ్లపాదవులు చెదరంగను గ్గాడి। జపురంబులు గూలజరచినురిచి

౧౨౯ వనముకావలిరాక్షసవర్గములను। వీరవరులను యెనిమిదివేలజంపి

సీతకాపున్నరాక్షసస్త్రీలు బెదరి। పారిపోయిరి రావణుపాలికంతా

॥యిట్లురావణుంజేరి॥

౧౩౦ దేవా నేడొకవుక్కటు। మేవెరమునవుండివచ్చి నెరుగము సీతా

దేవింగని మాటలాడియు పోవుచు వనమెల్లచెరికి పోవైచెవెసన్

౧౩౧ వనముకావలిరాక్షసవర్గములను। దండినొక్కని విడిపోవకుండబట్టి

మరవి భుజశక్తినందర నతచివాడు। వావియున్నాడు సాహసవంతుడగుచు

౧౩౨ ॥అని విన్నవించిన క్రోధరక్తలోచనుండగుచు। వింశతిలోచనంబుల విచారించి వాడురా

మునిపంపున జనుదెంచిన దూతవానిం జంపుండని పదివేలదైత్యులం బంచినా॥

౧౩౩ వుగ్రాకారుండనుచు దశగ్రీవుండనుపదనుజసంఘంబులు దా

రాగ్రహమున జనుచుబలో। దగ్రక్రోధులునైవడిని దాకిరి కడిమిన్

౧౩౪ తాకిననంత వాయుజుడు తానదలించి గభీరశక్తితో
వీకనెదర్చి వేగరణవీధి నిశాచర సైన్యమెల్లనా
క్షాకుని వేడబట్టి సముదగ్రబలంబున పోరబారగా
తోకను జుట్టి మోదుచు బలు దుర్గములందును మోదెనందరన్

౧౩౫ అందును బావకమిగిలిన క్రొందరు పరతెంచి దైత్యుకాలుడు నమ్మో
అందరి ప్రింగెను దానవులందరికి నీవీడు రాక్షసాశనుడగుచున్

౧౩౬ ॥ అని విన్నవించిన దనుజేశ్వరుండు మండిపడి పింగళాక్షుని దీర్ఘజింహుని నస్త్రవక్షుని శార్దూ
లముఖుని వక్రనాశునిం బనిచిన వారునుం తమతమ బలంబులుం గూడుకొని రథారూఢు
లై వచ్చి యార్చుచు దాకి శస్త్రాస్త్రంబుల డరించిన సరకుగానక యప్పవనజుండు దప్పుంబు
౧౩౭ నం బేర్చి వాలమల్లార్చి యెదిర్చి బలంబులం బరివరులు గాదోలి పింగళాక్షునిం ద్రుంచి
దీర్ఘజింహుని దీర్ఘనిద్ర బుచ్చి వక్రనాశుని పరాక్రమంబునం జంపి నస్త్రవక్షుని భస్మం
బు జేసి శార్దూలముఖుని మర్దించి విక్రమంబున గర్జించి మకరతోరణంబెక్కి యా
ర్చుచున్న సమయంబునా॥

౧౩౮ చావకమిగిలిన దైత్యులు రావణు కడకేగి వడిని రాహుత్తులతో
శ్రీవాయుజు సాహసమును వేవిధముల జెప్పనతడు విస్మయపడుచున్

౧౩౯ కుటిలభ్రూకుటి దుర్నిరీక్షణములన్ క్రోధానలజ్వాలలు
త్కటమై పర్వగ మండి మంత్రిసూనుల మహాగర్వాంధులం క్రూరులం
పటుబాహాబలులార్యులం బనిచె శుంభద్వీర మాహోపమ
ర్కటు పోరింద్రము మీదనుద్ధవిడి సంగ్రామంబుగా వింపగన్

౧౪౦ శతకోటిసన్నిభ ప్రతిమానుడైనట్టి శతజింహుడత్యంత సాహసుండు
రోషానలాభీలశేషాహినైనట్టి రుదిరాక్షుడత్యంతరూపహితుడు
పరగంగకానన పావకుండగు నట్టి ఖడ్గరోముడు మహారణసుసుండు
కఠిన శాత్రవలోక గజశింహుడగు నట్టి శూలదంష్ట్రుడు లయకాలహరుడు

౧౪౧ వ్యాఘ్రబలుడును పృథుకరాహవజయుండు స్తనితహస్తుడు సాహసోద్ధారబలుడు
వీరలార్వురు లత్యుగ్రవేషములను బ్రూడి వెడలిరి ఘనరథారూఢులగుచు

౧౪౨ తమతమ బిరుదులు నెరపుచు తమకంబున వెడలిరధిక దళములుగొలువం
ఘుమఘుమ భేరీరవ సంభ్రమములతో మంత్రిసుతులు పావనిమీదన్

౧౪౩ ॥ సింహనాదంబులం బరంబునం జలంగ గజతురంగ శతాంగ భటులం గూడి శస్త్రాస్త్రంబులం
బొదవినా॥

౧౪౪ వాలమల్లార్చి బ్రంహాండగోళమెల్ల వగలనార్చుచు భుజయుంగ బకుళించి
రణముశాయంగ మకరతోరణము డిగ్గి మంతుకెక్కిన శ్రీహనుమంతుడంత

౧౪౫ వాక్షాక్షరథముతో వక్షాక్షరథమును విటతాటనంబుగ విరుగగొట్టి
వాక్షాక్షగజముతో వాక్షాక్షగజమును చాపచుట్టగబట్టి చాతగొట్టి
వాక్షాక్షహయముతో వాక్షాక్షహయమును వాలముఖంబున గూలగొట్టి
వాక్షాక్షమూకతో నాక్షక్షమూకను వడిద్రిప్పి చక్కులు వారగొట్టి

౧౪౬ బాహుబలగర్వమున జేసి ప్రమదశీమ మంత్రిసూనుల నెల్లను మడియగొట్టి
మకరతోరణమెక్కి విక్రమము మెరసి భీకరాకారుడై యుండె పెచ్చుపెరిగి

౧౪౭ అరణవీధికి నలుగక పారినహతశేషులెల్ల బలువిడి రాజ
ద్వారము చని బాబలిడిరి ఘోరాజని మంత్రిసుతులు గూలిరటంచున్

౧౪౮ ॥ వారి పాటు విని రావణేశ్వరుండు ధారాళాజ్యధారలం బ్రజ్వరిల్లు హుతవహుండునుం
బోలి మండిపడి ప్రహస్తానుజుండగు జంబుమాలిం జూచి నీవా వానరాధముని వధియిం
చిరమ్మని అనిపినా॥

౧౪౯ అప్పుడు జంబుమాలి భయహుంకృతి వీరరసంబు కన్నులం
నిప్పులురాల మండిపడి భూమి నినూర్పుల బల్బి చిత్రమై
యొప్పుగ యొప్పుచున్ రణము వేమరు కుద్దిగజవాజబృందముల్
నిండుగ వెంటరాగ కపివీరు నెదుర్కొని విక్రమంబునన్

౧౫౦ ఎదిరించి వాయునందను ప్రదరంబుల తోడ బలుక పవనజుడలుకన్
గొదగొని బలవమ్ముల నన్నిటు చదియంగా మోదె నొక్క వాలము చేతన్

౧౫౧ రథమును గ్గుజేసి రథసారథుని జంపి రథతురంగములను పృథుల శక్తి

బట్టునేలరాచి బట్టురా గొట్టిన। జంబుమాలి నిశిత సాహసమున
౧౫౨ అడిదంబులుగా నిపుడమికి। లంఘించి వాయుపుత్రుని ఫలతటం
బడనేశిన ధరణింబడి మూర్ఛబోయి తెలిశి బలియుతుడు దగ్గ్
౧౫౩ ఆలంబున నాతని కర। వాలంబు మునద్రుంచి పైచె కరభుజ శక్తిన్
నేలంగూలగ విక్రమ। శాలిం నటు జంబుమాలి సాహసకేళిన్
౧౫౪ సాహసము వెలయ సమరో। త్సాహంబున దుష్టకపిని జంపుచునున్నన్
బాహుబలాఢ్యు నాహవ। సంహారు వీరు నక్షయకుమారున్
అనిన విని నయ్యతండు॥
౧౫౫ చిత్రమాణిక్య రంజిత నేత్ర విభవంబు। బాలభానుప్రభాభాసురంబు
భీకర ధ్వజదండ బిరుదాల వాలంబు। శస్త్రాస్త్ర పరికర సంయుతంబు
బంధురాష్ట్రక జవరంభవోపేతంబు। కుటిలదికబల దుర్గోచరంబు
ఘనన భోమార్గవిఖ్యాతైక గమనంబు। వరతపోలబ్ధాది వైభవంబు
౧౫౬ నైన రథమెక్కి జవవారణాశ్వశుభట। వీరకాహళ శంఖారవములియ్యె
కదలె హనుమంతు మీద నాగ్రహమెసంగ। ముదముదైపోరె నక్షయకుమారుడంత
౧౫౭ అటుచని పావని గనిదిక్త్రటములు బెదరంగ నార్చి దండిడి భూభృ
త్తటము పయిం గురియువర్షోత్కరధారలరీతి నంపవానలు గురిశెన్
౧౫౮ వాయుజునెయు నంపగమి వాలముఖంబున ద్రుంచె ద్రుంచినం
వాయుజుమీద గ్రమ్మర నవార్యబలంబున నేశెనేశినం
వాయుజునుగ్రదైరుని మెవాని శరావళి నెల్ల నన్నిటన్
వాయుజునాటనేశె గడువాడిశరంబుల నక్షుడుగ్రతన్
॥అక్షేశనా॥
౧౫౯ కాలమహాజమందులరథంబులు నెల్లను గూలమోదినం
నేలపదాతియై నిలిచి నేర్పున వాడిశరాళి నెల్ల మారుతిన్
పాలమునుంచె నొంచినను పావని యార్చియు తేరిదానవుం
దూలగ ముష్టిచే బొడిచె దోర్బలశక్తి రణాంగణంబునన్

౧౬౦ పొడిచిన మూర్ఛిల్లి వడిదేరి దైత్యుండు। గదగొని పైచె వక్షంబు గుదియ
పైచిన మారుతి వడిజాలి గదపుచ్చు। కొని వాని దేహంబు గుదియ నేశె
యేశిన తన వింత మెనరించుకోవాడు। గగనంబు నెగశె నక్షణమునందె
వాయుకుమారుండు వదలక తనవెంట। నెగశి నగదగొని యేశె నతని
౧౬౧ నతడు గద ద్రుంచు ఖడ్గాన నతులశక్తి। వాడు మారుతి తొడలు నాద్భంగ నడచె
అంతమూర్ఛిల్లి హనుమంతుడంత దెలిశి। పట్టుకొని వాని ధాత్రిపై గొట్టిచంపె
౧౬౨ అంత హతశేషులగువారలరుగుదెంచి। సంభ్రమంబున దానవచక్రవర్తి
సమ్మదంబున గాలు వెల్ల సొమ్మసిలగ। బహువిధంబుల హనుమంతు బ్రస్తుతించి
౧౬౩ అక్షుడు దెగె నస్మదక్షుండు దెగ వారె। నటు ప్రజంఘుడు నారణములోన
స్తనితహస్తుడు ప్రుగ్గె శార్దూలముఖుడీల్గె। కింకరవర్గంబు కీటణంగె
శార్దూలకబళుండు చచ్చె దుర్ధరుడీల్గె శతమయుండరిగెను సమసెవక్త్ర
నాశుండు రుధిరాక్షుడాశకు బెడబాసె। శూలదంష్ట్రుండు పోరిలో చూర్ణమయ్యె
౧౬౪ మడిశె యూపాక్షుండు జంబుమాలి గినిశె। పింగళాక్షుని చేశెల్ల బలము బాశె
వనము కావలి రాక్షసవర్గమణగె। దీర్ఘజింహుండు నేటితో దివికి బోయె
౧౬౫ ॥పేశ్వర విన్నవించెద ననసురేశ్వరుండు తనమనంబున॥
౧౬౬ వీని వానరుడంచు నాతని విశ్వశింపగ జాలదీ
దానవావళి ద్రుంగ బుట్టిన దయ్యమో యిటుగాక పై
శావనరుండిటు వంటు రూపున వచ్చినిచ్చెనొ కాకయీ
మేను పైకొని విష్ణుడిడకు మేటియై చనుదెంచెనో
౧౬౭ కాకయప్పురమైన శ్రీకరకంతుడిచ్చెను బుయా
నాకవల్లభుడెల్లకాలము నాకు నోడిన భీతిపై
లోకభీకరులైన రాక్షసలోకమెల్ల నణంచగా
నీకరాళ పుమూతమిప్పుడు యీడ కంపగవచ్చెనో
౧౬౮ కాకతక్కిన వారలెవ్వరు గర్వసంపద మీరగా
నాకుదీ కొనిడ్రాకతోరణము శ్రాయగనోపరే

లోకమందున కెూతువెక్కడ నాంచు దానవ వీరులం
బోకమీనికి గ్లైనే నియు జూరబు ప్పైద సర్వముర్
౧౬౯ ॥అనియిట్లు బహుప్రకారంబుల జింతింపుచు అక్షయకుమారునికింబలువరిం
పుచుంన తండ్రిచిత్తంబెరింగియింద్రజిత్తుండిట్లనియె॥
౧౭౦ దేవతులతోడ గూడను।దేవేంద్రుని గెల్చినట్టిదేయిది నీకుం
దీనత నేటుకి యిటువలె।దేవాచిత్తంబులోన దీనుని భంగిన్
౧౭౧ వానరుని కొండచేసుకొ।ప్రాణికచింతింపనేల భుజబలశక్తిన్
వానింజంపెదనొండెను।దీనుని గావించి పట్టితెచ్చెద నొండెన్
౧౭౨ ॥నావుడు రావణేశ్వరుండు ఆతని వచనంబులకు మనంబలరి అవునీవు విరించి దత్తవ
హవరుండవు।చాపవిద్యాప్రవీణుండవు।సంగ్రామవిధుండవు।భుజపరాక్రమవంతుండ
వు తపోధన సామార్థ్యుండవు।నైపుణ్యుండవు।దేవేంద్రవిజయుండవు।మత్సమాన శా
ర్య బాహుశ్యవగుటం జేశి।నీకసాధ్యంబు లేదు గావున నీచాత మత్ప్రయోజనంబు దీరునని
పలికి నీవు బోయి పగర సాధించిరమ్మని పనిచినా॥
౧౭౩ మానికృతపనియ్యమయవిలాసముతోడ।కెంబట్టుబిరుదుపెక్కెములతోడ
సరిజెప్పగారాని శస్త్రాస్త్రములతోడ।బలువైన దివ్యచాపంబుతోడ
నాహవకోవిదుడైన సారధితోడ।బలసత్వ జవతురంగములతోడ
కనుపట్టు తనదివ్యగగనయానముతోడ।బాలసూర్యోదయప్రబలతా
౧౭౪ గలిగి విలశిల్లు రథమెక్కి గంధనాగ।తురగరథభటవంది సందోహభటహ
భేరికాహళు దుందుభి ధ్వనములాలయ।మేఘనాథుండు హనుమంతు మీదవెడలె
౧౭౫ పెక్కలగు గుర్రములు నెక్కుడు మెరంగులగు చక్కపురథంబుల
కిక్కిరిసి రాగ కదురక్కసులు చేరి యిరువంకలను గొల్వకడు నుల్కననుమీరిబలమొక్కడగునంతన్
తెక్కెడల భూతములు చుక్కలుగి రాలన్ శిలలుక్కశలనాదములు పిక్కటిలమ్రోయన్
పెక్కెములు డించిసుర లొక్కెడల రాగదళ మక్కజముగానడవ దిక్కులువణంకన్
౧౭౬ ॥యిట్లు భయంకరాకారంబున కంఠ హుంకృతులును।మదేభ ఘీంకృతులు నలబరం
బు చలంగంబొంగి చనుదెంచు చున్నసైన్యంబు గనుంగొని తోరణస్తంభంబు కైదిగ్వారణం

బడర।భూరిభూతంబుగా నాభినా॥
౧౭౭ కలగిరిదేవగణంబులు।జలనిధులు గలంగెనదులుచంచలమొందన్
జలజాప్తచంద్రులారిగిరి।జలధరులును పరియలగుచు చదరకు బర్వెన్
౧౭౮ అప్పుడు దానవవీరులు।నిప్పులువలె గురిశెనట్టి శితశాస్త్రములం
గప్పిరి వర్షాకాలము।గప్పిన నచలంబువోలె గపివరుమీదన్
౧౭౯ అంపవర్షంబు తనమీదజొంపములుగ।శిలగురియింపనవియెల్ల వెక్కగానక
భువికి లంఘించి యటుడద్భుతముగాగ।వాలమల్లార్చి యొకమహాసాలమెత్తి
౧౮౦ తేరులన్నియు నీరాటు తేరులుగను।గుర్రములునెల్ల కాల్ప్రేని గుర్రములుగ
యేనుగులునెల్లనెడరూపు పేనుగులగు।దళములన్నియు మరిపారుదళముగాగ
౧౮౧ ॥యిట్లు సరసంబుగా జూచి బలంబులకు దికి॥
కరిఘటంబుల మీద కదిశి మావంతుల।తోడ గూడగ బట్టి తునియగొట్టి
బలవులమీదని బ్బరముగా గుప్పించి।వాలముఖంబున గూలగొట్టి
గుర్రంబు పాజులకును దాటి రాతుల।కలయంగబట్టి చక్కలుగ గొట్టి
రథములకైతి త్రుంబు గాలంఘించి రథికులతోగూడ పృద్ధివిగొట్టి
బలవులమీదని బ్బరముగా గుప్పించి వాలముఖంబున గూలగొట్టి
౧౮౨ పటహనిస్సహాణుకాహళ భ్రమహ మలియ।త్రాక్కి శస్త్రాస్త్రనిచయంబు తుమురుచేశి
శస్త్రములద్రుంచి పడగలు ధాత్రిగలపి।పవనసూనుండు సాహసప్రౌఢిమెరశి
॥అట్టి సమయంబున॥
౧౮౩ అనలముఖి తినుండి దివి జారితనూజుడు తేరుదోలిన
య్యనిలజు మీద నేశె వివిధాయుధపంక్తులువానినెల్లదు
త్తునియలుగాక నేశెవాయుజుడు దోర్బలశక్తిని దైత్యుడేశినం
దును మాడెవానిశిఖంబులునన్నిటివాయు సూనుడున్
౧౮౪ గిరులును పావనినింపుచు।తరువులనేయంగ నినిశి దానవుడప్పుడా
దురమున నడుమనె త్రుంచెను।శరజాలము చూతదన్నిచణకకయుండన్

౧౮౫ గంధవహ పుత్రుడ పుడాగ్రహంబు తోడ।రథము గూలంగదన్ని సారథి నిదునిమి
గు(ర్రి)ములజంపి కాతుల రూపణంచి।మేఘనాధుండు గని శిసమార సుతుని
॥ఘింకారంబునం ప్రతి ఘటించినా॥
౧౮౬ వాయువ్యాస్త్రం బంతట।వాయుతనూభవుని మీదవడి నేశెనయా
వాయువ్యాస్త్రముదూలెను।వాయుజుడనిచంప నోడి వారక కరుణ౯
॥అది (వి)ధా బోయునం ప్రతి ఘటించిన॥
౧౮౭ రౌ(ద్రం)బడరగనేశెను।రౌ(ద్ర)క్రంబతని మీద రూఢిగనతడా
రు ద్రుని బీజంబనుచును।రౌద్రాస్త్రము దేలిపోయె రభసంబొప్ప౯
౧౮౮ ॥ అప్పుహాస్త్రం బుదభి పోలుటకు నాశ్చర్యంబు నొందిమరియును॥
౧౮౯ సురఖచరయక్ష కిన్నెర।గరుడోరగ శిద్ధ సాధ్యగంధర్వగణం
బరుదుపడి చూడ నిక్కర।భరమ్ము దాడి గెశేనపుడు బ్రంహాస్త్రంబు౯
॥అయ్యవసరంబున॥
౧౯౦ సప్తాంభోధులు గలగెను।సప్త ద్వీపంబులడలె శైలములడెలె౯
సప్తానిలములు వణకెను।సప్తాస్వుడు మారుపడియె జగములు దల౯క
౧౯౧ ॥ఇట్లు బహుప్రకారంబులు కాలాగ్నిమిణుగురుల్ చదరిపడగ బ్రంహమండలం బుబ
ట్టుకొనపై నుమంటలు పురం బెగయనేతెంచు బ్రంహాస్త్రంబు చూచి హనమంతుండు దనలోన॥
౧౯౨ తనకు చిన్ననాడు దయచేశిన టువంటు।వనజభవుని చేతి బ్రంహమంత్ర
మంతయు పఠియింప నదిచంపకతని।జుట్టు పైచె నవని మీద
౧౯౩ ॥ఇట్లు కట్టువడిన హనుమంతుంజూచి మేఘనాధుండు తనలోనా॥
౧౯౪ యీ బ్రంహాస్త్రము తాకున।కే బలగయుతుడో పడితడతనికి ఘనుడ్డే
బాహుబలుని గాచుట।నాబలిమికి తాడ వుగాదె నాకులు మెత్తు౯
పెక్కంద్రు దానవులనుం।బెక్కాడిన వీనిబట్టి సాహస వృత్తి౯
రక్కసులకేని కడకును।చక్కన గొంపోవు నదియు చందము గాదే
౧౯౫ అనుచును సత్వసంపదరయుంబున బాంగుచు మేఘనాధుడ
య్యనిలజు గొంచునేగి దివిజారి సభా స్థలి కద్భుతంబుగా*

ఘనరథ దంతి ఘోటక నికాయ భటావళి శస్త్ర దీప్తలం
ధనరగ శంఖ కాహళ వితాన రవంబులు మిన్నుముట్టగ౯
౧౯౬ ॥ఇట్లు గొనిపోయి రాక్షసేశ్వరుండైన రావణేశ్వరుని సముఖంబునం బెట్టిన పావనిగనీ॥
౧౯౭ కుటిల భవా కుటి శేఖా।స్ఫుటధూమ విలాస పవన భూత్కృతి జనితో
త్కట దోషానలకీలుత్కట నేత్రాడగుచు బక్కె కటువులు గదుర౯
౧౯౮ యెవ్వడవోరి నీకు విభుడెవ్వడు చెప్పుము నాంటు మైన
వ్వనరాశిదాటి వడినేపనిగల్గియు వచ్చితీవు పే
రెవ్వడు సత్వము న నేటికి బెరికితి మద్వనంబు నీ
వెవ్వని పంపునందు నిమిత్తియ్యెడ రావలి సూరిగాత్రుల౯
౧౯౯ అమరవల్లభు భోగ మంతయుజే కొని।వీతిహోత్రుని శిరి వీరుబుచ్చి
జముని కింకరులచే సంహారమొనరించి।రాక్షసాధీశ్వరుశిక్ష జేశి
అంభోధినాధుని గంభీర ముడిగించి।దోర్బలంబున గాలి బారదోలి
వింతనాధుని పురము విభవంబు కొల్లాడి।శూలహస్తుని నొక్క మూలకదిమి
౨౦౦ అమరగంధర్వ కిన్నెరయక్ష భుజగ।గరుడ గుహ్యక ముని శిద్ధ వరులనెల్ల
పట్టిముప్పెట్టి చెయ్యించినట్టి నన్ను।విన్నయంతనె గుండెలు వగులకిట్లు
౨౦౧ శరనిధి దాటువచ్చు టయు బాలకనాపురి జొచ్చియు౯
వెరవక బట్టి మైవనము వేళ్లకు ద్రుంచితి ద్రుంచ ప్రమ్మరం
బిరుదప్రవోలె రాక్షసుల పెక్కుల జంపియు చంపి నెమ్మదిం
కరి కరితొండ నాయదుట గర్వముదక్కియు పల్కులన్నియు౯
౨౦౨ ఖండించెద నీ చేతులు।తుండించెద నడుము రెండు తునకలుగాగ౯
చెండించెద కత్తులచే।దండించెద నూనెలోన వారక నిన్ను౯
౨౦౩ ॥ఇట్ల(గ)కోపాలోపంబునం పలుకుచున్న రావణేశ్వరుని నొక్కచిరికి గొనక హనుమంతుం
డిట్లనియె॥
౨౦౪ యినతనయుని నిజమం(త్రి)ని।జనయ్యెనట్టి రామచెంద్రుని దూత౯
ఘనుడగు వాయుతనూజుడ।వినునే హనుమంతుడనగ వెలశిన వాడ౯

౨౦౫ రామునిపంపునవచ్చితి। రామునిశేషంబు నీవురంబున నున్నా
రామునసతికెరుగించియు। రామునికడ కేగుచుండి రాజస(ప్ర)త్తిర్
౨౦౬ నారాకనీకుదెలిపియు। జేరంబున వనముకలయ జెరికితిశక్తిన్
పోరాజనాకు నెదిరిన। వీరులపై క్షంతృగొట్టి వెలిశితిగణకర్
౨౦౭ నిను జూచితిరిగిబోయద। ననివమనమున పట్టువడితి మనుజాసననీ
యనువెల్లగంటునింకను। వినుమా నాబుద్ధితెలియ వివరముతోడర్
౨౦౮ ఘనుడవునీతవంతుడవు తాశ్యమెరుంగదు సాహసంబునం
నినునే విరించిపోలుటకు నిర్జరవల్లభుడోపలేడు నీ
ధనినజగ(త్ర)యంబు ధరనద్భుతరూపముచెప్పరాదునీ
యనుపమభోగసంపదలు గానియాడగశఖ్యమెరావణేశ్వరా
౨౦౯ కడవేనిబలము ధరనెక్కడవేని మహాధనంబు కరితురగంబుల్
కడగానరాని సంపద। చెడకుండగరాని బుద్ధిచెప్పెదవినుమ
౨౧౦ కుదియించిశింహాంబు కోరలు పెరుకంగ। శేషాయిదాడలు చీరపైవ
పీడించిదంభోళి పిడికిటబట్టంగ। కలినకాకోలంబు గడిగొనంగ
చెలగి(బ్ర)ంహాండంబు చిప్పులుగాదన్ని। హుంకారమునబడబాగ్నినురుక
అంబోనిధానంబు అరిచాతనణతంగ। గిరివర్గముల తల(త్రుం)దుశాయ
౨౧౧ గలమహాబాహుసత్వవిఖ్యాతి విపులు। చండభుజదండ సాహసోద్దండ విజయ
కాలరుద్రావతారసంగ్రామమూర్తి। దేవతులు కపులు సత్కీర్తియుతులు
౨౧౨ ॥అదియునుంగాక। దశరధరాజనందనుండును। కౌసల్యాగర్భసంభవుండును। తా
టకప్రాణాపహారుండును। విశ్వామిత్రయాగరక్షకుండును। అహల్యామోక్షదీక్షాగు
రుండును। హరకోదండవిఖండితుండును। జామదగ్ని బాహుబలభగ్నుండును। విరాధ
విరోధుండును ఖరదూషణత్రిశరచ్ఛేదనుండును। మాయామృగసంహారుండును కబం
౨౧౩ ధాంతకుండును। వాలిమర్దనుండును। సుగ్రీవస్థాపనాచార్యుండును। ధనుర్విద్యాగ్ర
హుండును। అమోఘబాణుండును। రాక్షసకులాంతకుండును। కరుణాలంకారుండు
ను। నాకుస్థాపయాజోధిచంద్రుండును నగురామచంద్రుండు తలంపగ్

౨౧౪ వారకనీతనిచ్చి రఘువల్లభులో శరణంబువేడినన్
చంపమికేనియడకపుడు నేనెఱుగా
బారపడంగజాలుదు శుభజ్ఞతి నమ్ముము నమ్ము కూరికిం
పోరగజాలితని పోరిపుచ్చకమానదు నిన్నురావణా
౨౧౫ నావుడుమండి దైత్యకులనాయకుడు(గ)విలోచనంబులం
పావకవిస్ఫులింగములు పైకొనిపారగ వైరవీరడై
త్రావలిజూచివీరలు మహాలిశిఖంబులవీనిజంపుడు
అవలరాముడల్లుచు చయాతురుడై చెడిపోరునట్లుగన్
॥అనివినివిభీషణుండిట్లనియె॥
౨౧౬ దూతపనిబూనివచ్చిన। దూతలతమనోరికెంతదోచినయట్లే
దాతలనాడుదురాడిన। దూతలజంపంగవలదు దుతినెట్లైనన్
౨౧౭ కాకుండినమీ చిత్తమ్ములోకో పోపముదీరునట్లు లోకులు బెదరన్
దాకునతల్లుదుబాలును। వీ దండించి విడిచిపెట్టుడు చాలున్
౨౧౮ నీతివాక్యసరణి నెరయంగవినిరావ। ణేశ్వరుండుకోపమెడలిపలికె
వీనిత్రోకగాల్చి వెడలంగత్రోయుడు। ప్రొద్దుపట్లనెరుక పోవగాదే
౨౧౯ ॥యిట్లు అనతిచ్చినవినిరా(త్రిం)చరులు వీనిసభామధ్యంబు వెడలంగానిపోయి నాక్షపోటు॥
౨౨౦ వాలమునిండ కోకలు జవంబునగట్టిగబట్టిచుట్టిపై
తైలముతోక జల్లిసరదాపడి వారులుచూడ పావక
జ్వాలలదనిల్పి బాల్పిడివాడలవాడల(ద్రి)ప్పుచుండవా
తూలభవుండు వెసదూలకవహ్నిజవంబు శేయుచున్
౨౨౧ అగ్నిదేవుడపుడు ఆత్మలోజింతించి। హితుడునాకులోకహితుడు పవను
డతనిపుత్రుడైన హనుమంతునకునేను। శీతుడైతుననుచుచల్లనయ్యె
౨౨౨ ॥అపుడచ్చటి వృత్తాంతంబులంతయు తనకావలియున్న కాంతాజనంబులవలన
వినిచింతాభరక్రాంతయై జనకరాజనందన కరముశోకించి కరంబులుముకిళించి
జగద్హితకార్యార్థుండును। కాకుత్స(ప్రి)యానుచరుండును। మత్ప్రాణబంధుండును। హ

౨౨౩ నుమంతునకు నత్యంత శీతలుండగు వ్వని అగ్నిదేవునకు నమస్కరించె నయ్యవసరం
బున అగ్నిమంత్రంబులు బ్రంహ మంత్రంబుల నుచ్చరించ పావనికి వైశ్వానరుండుచ
ల్లనయ్యె బ్రంహపదంబులు నూడె నయ్యవసరంబునా॥

౨౨౪ కాలువకూటంబులకు గుప్పించి గజవాజిశాలల మీదికి చాకళించి
అంతఃపురంబులకు గంతులు వైచుచు సరవి నాట్యంబు సాలలకునురికి
చవికల మీదికి సాహసంబున ప్రాకి వశిడి కోష్ఠంబులు సారదినెక్కి
బందారమిళ్లకు నుప్పైకొని లంఘించి మెరుగారమేడలమీదికురికి

౨౨౫ వాడవాడల వీధుల వాలవహ్ని హరుడు త్రిపురంబు గాల్చినయట్టి లీల
నాక్షగృహమును వెక్కకు దక్కనీక దానవేశ్వరుని పురము దగ్ధంబు చేసి

౨౨౬ అంభోరాశిని వాలవహ్నిలతి శైత్యంబాపుగా విఁచియ
య్యంభోజాననశీతగాంబియును నత్రిత్తాంతంబు తెల్లంబుగా
గంభీరధ్వని విన్నవించుచు నమస్కారంబు గావించి సం
రంభంబొప్పగ జూచి పోవుచును ధీరప్రౌఢ హనుమంతుడున్

౨౨౭ పోయెదు వాయుజు నెక్కడ పోయెదు నా చాతననిన పోనీకక్తం
బాయుడ వచ్చిన లంఖిణి కాయము వగులంగ బాడిచె కడువడిగణక్

౨౨౮ ॥యిట్లు లంఖిణిం జంపి సువేలాచలం బెక్కి శింహనాదంబు శేయుచు॥

౨౨౯ ఉడమాధరశృంగంబున అడుగులవని సూని త్రొక్కి యద్భుతశక్తిన్
జలరాశి దాటెకపివరు మిడివింటన్ పషిడి వుండ మీటున భంగిన్

౨౩౦ ॥యిట్లు కుప్పించియ పురంబె గశి వాయువేగంబున జనుచు నరియబ్ది మధ్యంబున సూనా
దంబ సుశైలంబున తనమేని దాహంబు దీర్చుకొని సముద్రంబు దాటి యవ్వలికిం జని
యెనప్పుడు॥

౨౩౧ వచ్చిన పావనింగని జవంబున నంగదు డాదిగా గకపువెల్లను
జెచ్చెర భక్తితో నెదురుబోయి రయంబున నందరు గౌగలించి వా
రచ్చటు కౌశ్యమంతయు ప్రియంబున దన్నడు గంగబోయవే

వచ్చిన చందమేర్పడగ వారికి జెప్పెను దప్పకుండగన్

౨౩౨ రఘువరుడిచ్చిన ముద్రిక రఘువల్లభు దేవికిచ్చి రభసంబుననా
రఘువరునకానవాలుగ రఘువల్లభుదేవి చేతి రత్నము దెచ్చెన్

౨౩౩ అని చెప్పినవిని యంగదాదులు మహాఆహ్లాదముం బొందిపా
వని బాహాబలసత్త్వముల్ పొగడుచున్ వర్ణించుచుం మెచ్చుచుం
పునరాలింగన మాచరించుచు మరీ భూషించుచున్
మమతంబాడుచునాడుచుం బలువిడింగర్వంబులం దాటుచున్

౨౩౪ నేనే చాలుదు రావణాసురుతలల్ నేలంబడం గొట్టగా
నేనే చాలుదు వాని పట్టణము మున్నీటం బడం ద్రోయగా
నేనే చాలుదు దుష్టదానవతతిం నిర్భీతి దండింపగా
నేనే చాలుదు నంచు బంతములు ఫ్రాస్యంబులకుముందూరుచున్

౨౩౫ ఆ రాత్రి కేనులందరు మారుతితో గూడ నిశ్చిమరునాడనుచున్
ధీరత దుర్ధరశైలము చేరందులనిత్రుచేశిచిత్తములలరన్

౨౩౬ ॥అమ్మరునాడు మధువన ప్రవేశంబు శాయ నుద్యోగించి జాంబవంతునిం బిలిచి నీవు రామహి
తుండవు సుగ్రీవునకు సఖీవుండవుగావున మా కునాక్కబుద్ధియాసతి ముక్షుత్తబాధవశంబు
నం బారలికవులు మహాదగ్ధులై యున్నవారుగావున మనము సుగ్రీవుని మధువనంబున ప
ళ్లఫలంబులు బరితృప్తులమై రాము సన్నిధి కరుగుదమని అంగదహనుమంతులు పలుక
జాంబవంతుండు పరమహర్షంబునం బొంది వపులంబుర స్వరించుకొని మధువన ప్రవేశం
బు చేశినా॥

౨౩౭ వొక్కడా కొని కొనికొమ్మనూచిన పండ్లెల్ల చేకొనితేర భక్షించునొకడు
వొక్కడొక్కడు కేవుచున్నట్టి తేనియ కకొల్లాడి త్రావునొకడు
వొక్కడొక్కడు కోయుచున్నట్టి కాయలు మిన్నకకీలూది మ్రింగునొకడు
వొక్కడా కొని గోళ్లనొలిచిన బవురెళ్ల పుక్కిళ్లు కొలదిగా బ్రాక్కునొకడు

౨౩౮ తరువుపైనుండి తరువుకు దాటునొకడు పట్టుకెటువంటి చెట్టైన ప్రాకునొకడు
కొంమగూళ్లుండు త్రోవకున కొరకునొకడు పెద్దపొదవున నుండి కుప్పించునొకడు

౨౩౯ కాయలు ద్రెంచుచు లాడుచును గంతులు వైచుచు పువ్వుదీగెల్
ఉయ్యెలలూగుచు తరువులూపుచు పిళ్లను పాట్లు కొట్టగా
మేయుచు వెక్కిరింపుచును మిన్నక దాటుచు తోకలెత్తుచుం
కూయుచు కూకవెట్టుచును గుంపులు గూడి కపింద్రులెంతయున్
౨౪౦ వనమెల్ల గాశిజాయగ వనపాలకులేగుదెంచి వడిగోపముతో
తనునడ్డలింపగవచ్చిన వారల హనుమంతుడు మొదలుగ నాగ్రహవృత్తిన్
౨౪౧ మెడవట్టి వనములోపల వెడలగ నటు పారద్రోచి వెదలుపుటన్నన్
తడయక తమ్మేలినయా యొడయల కడకేగి వారలు గ్రతతోడన్
॥అప్పుడు॥
౨౪౨ దధిముఖులల్లి మండిపడి తాదనవారలు గూడివచ్చి బి
విధముల జఘునట్టి కపివీరుల గగ్గొని కోపమెత్తియా
మధువనమెల్ల లూటిగొన మర్కటవల్లభు నానద్రోయమ
మృధముల జేయనంత ఘనులంచును బారదురిట్లుద్ధతిన్
౨౪౩ ॥యిట్లు దండింపుచున్న దధిముఖుపై నంగదాది బలిముఖులు గినిసి ఆగ్రహంబున॥
౨౪౪ కొందరు గరచియు బాడచియు కొందరు తలవట్టియీడ్చి కానుచుగోళ్లం
కొందరు ద్రుచ్చియు దన్నియు నందరు నొప్పించి వారలాగ్రహమెసగన్
౨౪౫ వ్రయ్యలువారగ జేశిన గ్రయ్యన రక్తములు గ్రమ్మగా వడితోడన్
కుయ్యో మొర్రోయని వారయ్యడను సుగ్రీవుకడకు నరిగిరి భీతిన్
౨౪౬ అరిగియు రామసౌమిత్రులం గూడియున్నదిహిరనందనుం గనుంగొనియీ వృత్తాంతంబం
తయు దెలియ విన్నవించిన వారల నారకించి సుగ్రీవుండిట్లనియె॥
౨౪౭ దేవర పంపున జని వారే వెరపు సీతగనిరొ అటుగాకున్నం
నావనముగాశి చేతురె పావని మొదలైన వీర బృందములతో గాంభీర్యపాథోనిధీ
౨౪౮ నారీరత్నము కనుపడు సంతోషము గలిగినట్టులా వునగాకే
గంతులు వెల్లనె వారికి నంతేమియు బోవవలదు నృపతికడకున్
౨౪౯ ॥యిట్లు రామచంద్రుండు వినగ వారల నూరార్చి వారలదుండగంబులు వారికెయుండు

గాని వారలందాక్షానిరమ్మని అనిపినంజని అనుమంతాంగదులం గని అవనీశ్వరుం
డీక్షణంబున రమ్మనియానతిచ్చె పదండని దాక్షాని పోవునప్పుడు అంగదాదులకు నెదు
౨౫౦ రుగా వానరవీరుల అనిపిన వారలం గూడి చనుదెంచి రామచంద్రుని పాదారవిందం
బులకు దండప్రణామంబులు చేశి సౌమిత్రికి వందనంబాచరించి సుగ్రీవునకు నమ
స్కరించి తమబాతమేలువార్త విననూహింపుచున్న రాఘవేశ్వరుతలంపెరింగి హనుమం
తుండిట్లని~~[illegible]~~॥ విన్నవించె॥
౨౫౧ గంటిన్ జానకి పూర్ణచంద్రవదనం కళ్యాణి నాలంకలో
కంటిన్ మీపదపంకజాత ముదిర్ కౌతూహలంబొప్పగా
కంటిన్ మీకరుణావిలోకనముచే ఖ్యాతంబుగా కీర్తినే
గంటిన్ యీ కపివీరబృందములతో గాంభీర్యపాథోనిధీ
౨౫౨ కట్టిన వస్త్రంబు కట్టుకొంగే తక్క జీర్ణమై పోయిన చీరతోడ
ప్రొద్దుగని వగలచే నోరంత ప్రొద్దున చెక్కిటనూనిన చెయ్యితోడ
ప్రడమపై బొరలాడ నొడల బూడిదె బృంగి నిరతంబు దొరుగు కన్నీరుతోడ
నిడుదపై నెరివేణి జడలుగా సవరించి నిత్యనిరాహార నియతితోడ
౨౫౩ కినుకఝుంకించు దైత్యకామినుల ~~తోడ~~ నడమ దపము శేయుచు దనుజభాషలకు నోర్చి
వనిత ప్రాణంబు దక్కయెవ్వంతనైన నిదురవర్జించి నిన్ను వర్ణింపుచున్న
౨౫౪ జానకి పొడగని ముసుమీ యానతి యిచ్చి పంపినట్టి విధంబున్
క్షేమమున నున్న జానకి ధీమతి కల్యాణి జూచె వేడుకతోడన్
౨౫౫ ॥యిట్లు వీర్దంబు నశీతచిహ్నంబులా రామచంద్రునికింజెప్పి తనకు శీతామహాదేవి దయచే
శిన రత్నంబు రామచంద్రునకు సమర్పించినం జూచి ఆనంద బాష్పంబులు గ్రమ్మదేర
మూర్ఛిల్లి గ్రక్కున దెలిశి హా వామలోచనా ఆ పద్మగంధి హా శీతా యనుచు శోకిం
౨౫౬ చి సుగ్రీవునిం జూచి శీతావియోగంబు యెవ్వరాదుగావున సుషేణ జాంబవంతాదుల
ననిపి కపులం బురస్కరించు కారమ్మని యానతిచ్చిన నతండునట్ల కావించె నని నవి నినా
రదునకు వాల్మీకమహామునీశ్వరుండుటు మీద కథావృత్తాంతంబెట్టిదనియడుగుటయును॥

జలజాక్ష భక్తవత్సల। జలజాసన వినుత పాద జలజాత సుధా
జలరాశి భవ్య కోఁజ్వల। జలజాకర చారుహంస జానకినాథా॥

గద్య॥ యిది శ్రీ గౌరీశ్వర వరప్రసాద సూరిజన వినుత కవితాచమత్కార ఆతుకూరి కేశంశెట్టి తనయ మొల్లవిరచితంబైన శ్రీమద్రామాయణ మహాకావ్యంబునందు సుందరాకాండ సర్వమున్నేకాశ్వాసము॥

శ్రీ విఘ్నమస్తు
శుభమస్తు

౧ శ్రీ నారద మహామునీశ్వరుండు వాల్మీకున కెరుంగించిన తెఱంగెఱింగించెదా॥
౨ యివ్విధంబున రాఘవప్రభావరుండు। కపులనంపంగ నందరు కలకలమున
లంక కేగుచు బహువిధారవములను। బోవుచుండంగ నంతల్లో ప్రొద్దు గ్రుంకె
౩ ॥యివ్విధంబున హనుమంతుండు లంక కరిగి మగుడి వచ్చి రామచంద్రున కుశేతావృత్తాం
తం బెఱింగించియు। రావణుండున్న చందంబును రాక్షసస్త్రీల సంవాదంబును యింద్రజిత్తా
దికాయాదికుమారవర్గంబును కుంభకర్ణాది విభీషణ సోదరులును। నయో ముఖ అ
యో ముఖ దుర్ముఖ లంఖిణీ మొదలైన చరవిడిచి వాళ్లున్న వారలచందంబును। లంకాపు
౪ రి ప్రకారంబును తమరు లంకలోనికిం బోవు చందంబును। వైదేహిం బొడగన్న చందంబు
ను రామచంద్రునకు సకలంబును నెఱింగించె। ముని కొనిచనిన కపుల చందంబు పతికిం జూ
పుచు। హనుమంతుండు రామలక్ష్మణులకుం బ్రియుండై కపులంగూడి పోవుచుండె నా
సమయంబునా॥
౫ పాదధూళి నిరజః పాళి నాళీకముల్। వారాశి ఇండిలి పండుగాగ
వీకతో గూడిన వృక్షజాతం బెల్ల। వ్రేల్మిడి కొమ్మలు విరిగి పడియె
బలువిడి తో బోర పక్షిజాతం బెల్ల। బెదరియు పోలికె భీరు పడియె
తోవల్లోపలివారు తాలుత వీరుల జూచి। రావణ బలిమిది రామచంద్ర
౬ పోరి కీరణము బారి పోవుచు జలధి। ననగ కపులెల్ల హర్షసమ్మదము లొదవ
నడుచు వారెల్ల నడుసు వేలా త్రి చేరి॥

౭ కొందరుమంతనంబులనుకొందరుతక్కినవాటుపాటులం
కొందరువచ్చిరాకలకుకొందరురాముని కెదురుచూచుచుం
కొందరుశేషవర్గములగూడగనిల్చుచునాడకాడకుం
కొందరుగూర్చుకొంచుమరికొందరునేగిరినిర్భిదంబునన్
౮ వచ్చుచుని ర్భిదంబులను వానరముఖ్యులు దుర్గమార్గముల్
గడచుచువెక్కిరింపుచును గంతులువైచుచుగుద్దులాడుచుం
పిడుగులరీతి తన్నుచును పెక్కులువ్రేలుచువచ్చుచుండగా
ప్రళయమయునాకసంబనగ బోల్పగరాదట బ్రహ్మదేవుకున్
౯ అక్కడరావణుండఖిలమంత్రులనెల్ల।రావించి తగనువారలకుననియె
మంత్రకోవిదులార మర్కటుండొకడేగు।దెంచి మనవీడెల్ల కాంచపరచి
రాక్షసవీరులరణమునందెగజూచి।వనమెల్లపెకలించి వార్ధిగడచి
పోవుచుకడలేనిపోకలబోవుచు।రఘురాముచెంద్రునిరాజసమున
౧౦ కాంచునేతెంచె మరలరక్షించిచూడ।యింతకార్యంబు ఘటనోయేదితెరుగు
వక్రకపివచ్చి మనలనుపెక్కు బెదర।జేశెయారాఘవేంద్రుండు శేయుటరుదె
౧౧ ॥యిట్లురావణేశ్వరుండుతేరాలగంబునడోలాయమానసుండై విచారించుచున్నసమయం
బున విభీషణుండు సంధ్యావిధిపూజ।వుచితకృత్యంబులుదీర్చితనమంత్రులుందానుసురా
గుకొలువుకేతెంచి అగ్రజునకు సాష్టాంగదండప్రణామంబులాచరించినతండునుసం
౧౨ తోషితహృదయుండై అనుజునకునర్హాపీఠంబుచూపిన నత్యాసన్నుండై కూర్చుండిరా
వణునవాక్యపద్ధతులెరింగి రాజ్యభారంబు దీర్చనిచ్చి।విభీషణుండురావణునకిట్లనియె॥
౧౩ అవధరింపుముదేవ అసురాధినాథుండు।వృత్తమాశ్యమువెల్ల వున్నతెరగు
అరయబంప్రమువేగమాస్త్రలసాందర।లరశివచ్చివారలనిరపతికి
౧౪ కవణంబునీరునుగడ్డియున్నడిగినియు।గూర్చుండికదలలేకున్నవయ్య
కంభాళుమెలగెడుగజవర్గమెల్లను।జవసత్వములుదూలి జడిశెనయ్య
హర్షంబుతోడుతహయవర్గములునెల్ల।మెడవెత్తుకొనిపుక్కిమెలగవయ్య
యింటింటగలహోమగుండంబులెల్లను।ప్రజ్వరిల్లక ఆరిపోవునయ్య

౧౫ అటుగాకయిన్నిటువత్సుదాధినాథుండు।శాంతిజైపెద నీకుతెలియవినుము
సీతనిచ్చిమ్రొక్కి శ్రీరామచెంద్రుని।శరణువేడుమయ్య సాహసేంద్ర
౧౬ సీతనుదెచ్చుటమొదలుగ।నాతతనయవాక్యసరణి నయమేన్నడులేదీ
చేతః ప్రీతిగనెంతయు।నాతనికిని సీతనిమ్ము నయగుణచరిత
౧౭ ॥అదియునుంగాక మొన్నమాపుశోకాసవనంబుననున్నరాక్షసస్త్రీలు నిద్రింపుచు
న్నత్రిజటదిగ్గున మేల్కాని స్త్రీలకుజెప్పినదుస్వప్నంబు వినుము।రామచెంద్రుండులం
కపైదండువిడువంగన్నదట।నీవును కుంభకర్ణుండును వుత్తరాభిముఖులై కాష్ఠవయం
౧౮ బుగానుబము।గార్దభంబునెక్కి పితృభూమికరుగంగన్నదట।యింద్రజిత్తాదికాయా
ధికుమారువర్గంబులుంగాగలగన్నదట।త్రిజటకలనిక్కల।రామచెంద్రుండేతెంచు
టయును।దారాశితటంబున సువేలాచలంబునవిడియుటయునిజంబురామ
౧౯ చెంద్రునిదూతలుయిటురాకమున్నె శ్రీరామచెంద్రునకుశీతనొప్పించుటయుమేలు
యింతచెప్పనేల మొన్నవొక్కదూతవానరవేషంబున వచ్చితనపరాక్రమంబునీకు
నుపరిచారంబునకునెరింగించెనదియునుంగుదురోయరుంగరోయని విభీషణుండు
బుద్ధిచెప్పుటకురోషమానసుండై దిగ్గునకొలువువిచ్చి అంతఃపురంబునకరిగెనాసమ
యంబునా॥
౨౦ మరునాడెపటుయత్నసు।సురచిరమతిగొలువుకాయబోధ్యంబయ్యెం
అటుకుంభకర్ణుడు మేల్కాని సరిసదనంబునకువచ్చె సరభసలీలన్
౨౧ ॥వచ్చిగృహప్రవేశంబుచేశి।స్నానాదిక్రియలునిర్వర్తించిభోజనమజ్జనంబులుదీ
ర్చితనమంత్రులందానును।అగ్రజుండుగూర్చున్నపేరోలగంబునకేతెంచెఅన్నతోడనే
౨౨ యువిభీషనుండునువచ్చె।అనుజద్వయంబును।నమస్కరించినంతనైకాని అర్హాసనం
బుచూపిన కుంభకర్ణుండు అత్యాసన్నుడయ్యె।విభీషణుండును స్థిరాసన్నుండయ్యె
నట్టియెడవిభీషణుండురావణునికిట్లనియె॥
౨౩ రామునెళ్లంగవచ్చునేరాజసమున।సీతనొప్పించిశ్రీరాముచరణములకు

సర్థి ప్రణమిల్లి శరణన్నఁగాచు నతఁడు। సత్యసంధుండు సుస్థిరా సన్నుతయశ॥
౨౪ చంపవచ్చిన యప్పుగ వానినైన। శరణు జొచ్చిన భయ ఆర్త కోటినైన
అభయమిచ్చియు రక్షించు ప్రతినబిరుదు। కాని నీవేగి సీత నొప్పించి బ్రతుకు
౨౫ అతని మాటకు హర్షాశ్రుకణములొలుక। రావణుండును ఆ విభీషణుఁ జూచి
నీవు తమ్ముడవై యుండి దాయగూడి। యిట్లు వర్తింపుచుండుట యెమి పనియు
౨౬ పటు విషంబారికైదు పాములతోనైన। చెటుల నిల్లయు ప్రత్తి జెందవచ్చు
దాంగ చేతికిత్తాళ్లు పదిలంబుగానిచ్చి। యింటు వారిని మేలు కొలిపినట్లు
విను కుంభకర్ణు నీవిటు రారమున్న నుచెడు బుద్ధి నాతోను జెప్పబూనె
ననుచు హుంకరించ నవ్విభీషణా నట్లు। ఖడ్గంబు ఝుళిపించి త్రేయువచ్చె
౨౭ నటప్రహస్తుడు దానికి నడ్డమేగి। దేవ నీకేల యిటువంటి కోపమొదవ
యూ విభీషణులే కున్నయాల లంక। బంట్లయెటు కియ్యా రాజ్యపదవియాల
౨౮ అని ప్రహస్తుండు రావణుంగోపంబుణాంచె। నతని కోపంబునకు కుంభకర్ణుండు వ
డవడవణంకి తనయన్నమాటలకెదురాడక తమ్ముని మాటలకు తగదనక గద్దియమీ
దగూర్చున్న అన్నకు మ్రొక్కి తన గృహంబునకు నిర్గమించె నని యెనప్పు విభీషణుండున్న స
౨౯ మయంబున రావణుండు విభీషణుంజూచి ఓరి నీవు విశ్వాసఘాతకుండవు। స్వామి ద్రో
హివి। నీవు నాకొక పేదనరుని జూపి పలికెదు। అతండు మే పారిషి। నీవు అతనిం జే
రి బ్రతుకుమని నడతం డిట్లనియె॥
౩౦ విను రాక్షసేశ్వర విరహాకారుండు రాముండు। రమేమిటు పేదనరుడు
అతని సత్ప్రకీర్తి అతని పరాక్రమం। బి ప్రుడు నీకెరుగంగ రాదు గాన
అవ్వీశు బాణాలు అతిరయంబున వచ్చి। దండించునపుడైన తలచు బుద్ధి
పర్వత శిఖరాల పగిది నీ తలలును। డుల్లెడునపుడైన నన్నుదలపు
౩౧ బుద్ధి చెప్పితి నీకింత కోపమేల। సీత నొప్పించి శ్రీరామచంద్రునకును
శరణు జొచ్చిన గాచును సాహసేంద్ర॥

౩౨ ॥అనువాక్యంబులకు వెండియు కోపాద్దీపిత మానసుండై యుండి ఆడ్డికూర్చు
న్న విభీషణు వక్షంబు వగులదన్నె। రామచంద్రుని కార్యార్థంబునకు తన్నులంబడి వి
భీషణుండు తనమంత్రులు నలువురుం దానును కైకశి నగరికేతెంచి సాష్టాంగదండ
౩౩ ప్రణామంబులాచరించిన అన్న నీ వచ్చిన కార్యంబెరుంగించుమన్న నతండును।
తన్నన గ్రజుండు చేసిన వృపేక్షలు దాశనంబులు తల్లికి నెరింగించె। ఆయమ్మయు
ననుమతంబున దీవెనాక్షతలు పుచ్చుకొని గమనోన్ముఖుండై సువేలాచలంబున రామ
చంద్రునింగని విభీషణుండిట్లనియె॥
౩౪ భానుకులోత్తంస గీర్వాణసన్నుత। సీతామనోహర శరణు శరణు
తాటకప్రాణేశ దక్షైక రఘురామ। వివిధలోకాస్తుత్య శరణు శరణు
గతి నీవెయని వస్త్రిపతి నీవె నమ్మితి। సతతంబు శ్రీరామచంద్ర
మాతాపితాగ్రజ భ్రాతలకైవడి। నమ్మితి నా ప్రాణనాథనాథ
౩౫ దాను వెరచినాడ రక్షించు రక్షించు। యిమ్ము నాకు అభయమిమ్ము యిమ్ము
చూడు చూడు శరణ జొచ్చితి జొచ్చితి। కావు కావు నన్ను కరుణతోడ
౩౬ ॥అని యిట్టి విధంబున రామచంద్రుని స్తోత్రంబు చేసిన సుగ్రీవుండు రామచంద్రునకు
విశ్వాసంబు చూపు వాడై దేవా రాక్షసు వేతెంచుచున్నారు వారిని జంపంబనుపుమ
నిన లక్ష్మణుండును। కపటంబునకు రాక్షసులు పుట్టినట్లుగాన చంపు కార్యంబని వద్దు
౩౭ శరణన్నఁగాచుట రాజధర్మంబుగాన తొల్లి శిబి చక్రవర్తి రాజ్యంబు సేయుచుండ నొ
క్క ఖగంబు వేతెంచి శరణంబు జొచ్చిన అభయంబిచ్చి రక్షించె। అటుగాన అతనిం గాచు
ట మహాసాహసంబు। అదియునుంగాక మోక్షంబు త్రోవయును। నతని తమ్ముని గా
౩౮ చుట రాక్షసేశ్వరునకు నదియె చంపుట సుమ్ము। రమ్మని పిలిచిన విభీషణుండు అ
యోధ్యాపతికి నమస్కరించి పెక్కుభంగుల భూషించిన రామచంద్రుండు ఆలింగనం
బు చేసి తనకుము ఖ్యుమతమ్ములు సుగ్రీవుండును గూడ నలుగురైరి అటుగాన
౩౯ నిన్ను ఆత్మలోనం గైకొంటి నమ్ము నమ్ముమని కార్ముకంబును। ఆయుధ సంచయం

బున్ను। శిరంబున నిడి। నమ్ము విభీషణా నా కావైరి లక్షణంబు వూకొక్కనిక్కంబు చె
ప్పుమనిన రామచెంద్రునకు విభీషణుండి ట్లనియె॥

౪౦ రావణుబల సత్వస్థితి। ఆ వలమంత్ర్యులను దేవతాశనులగుటం
వావిరి దారును గూడుకొ। దేవెంద్రుడు వెంటగొల్వ స్థిరముగజేశెర్

౪౧ వొక్కొక్కగవిని వాకిట। నాక్కటయె నూరు క్రోట్లు నొగిరాక్షసుల్
పెక్కువగా ప్రులు బెట్టుచు। తక్కిన నగరెల్లనేళ తాను నుదిరుగుర్

౪౨ ॥తనకుమారవర్గంబులు లక్షలుంబదివేలు గాన వారలకు నొక్కొక్క లక్షశ బంట్లునే
ర్చిలంక వీధులలోనం గొందరు నగళ్లచుట్టునుం గొందరు యెక్కడెక్కడ గుంపులుగూ
డి తిరుగాడుదురు అటుగాన లంక త్రికూటంబు గవయుట శక్యంబు గాదు గాన

౪౩ నింకవిజయా హోపంబున సముద్ర ప్రాక్షనంబు శాయవలయు ననిన సువేలాచలం
బుదల్లిదక్షణా భిముఖుండై సముద్రప్రాంత్యంబు నవిడిచి జాంబవంత హనుమంతాం
గద సుషేణ పవననీల జ్యోతిర్ముఖులం బిలిచి। వారలు చనిదిక్కులంగల పర్వతంబులు త్రిక్షం
బులుం గొనితెండంచు నుపంపిన వారలు చనిరి। తదనంతరంబా॥

౪౪ కూపారంబతి సంతసిల్లి రఘురాముం జూచి సొంపారగా
ఆపా స్వరి పొంగజొప్పె దివి జొల్లాసంబునం రాఘవ
క్షాపాలామణి కోపముంగదుర నీగర్వంబు నుంజూచిల
క్షా నా పెపెల్లం నణగింతు విల్లుదగ నివ్వాచిత్రముగన్

౪౫ రాముండేశిన వారధి। మూనవరూపంబు దాల్చిమరి చిత్రముగా
రామునికి మ్రొక్కి నాతడు। ధీమతి నిట్లనియె సర్వధీరవిచారా

౪౬ యింపయూలతడవు యిన కులాధీశ్వర। కప్రులబంపి వేగగట్టుడసుచు
గట్టుగ ట్టు దాటుక మలాక్ష కులచెంద్రు। నీయశోలతలకు నెలవుగాను.

౪౭ ॥మిమ్మున దక్షించుటకు మిన్నంటబొంగితి। నింతియె కానికపటంబునం బొంగినవా
డగాన నన్నకప్రులు పర్వతంబులు త్రిక్షంబులుం దెచ్చిరి। కట్టుం డుమనిన రామచెంద్రుం
డు సంతసిల్లి నీవుయ పేటుయట్లు యుండుమని యానతి జినయూసముద్రుండు

౪౮ రామచెంద్రుని యానతి ప్రకారంబున పరిపూర్ణుండై యుండె। తదనంతరంబా క
ప్రులు దెచ్చిన పర్వతంబులు ~~తెచ్చిన~~ త్రిక్షంబులు వారాశి నిక్షేపించి మరలి తేగదలిన

౪౯ ఆ పర్వతంబులు తిమితిమింగలంబులు మ్రింగె। నా సమయంబునా॥
తిరుగ దెచ్చి త్రెయ్యతినుచును నుండుట। అంతలోన సంశయంబు నొంది
రాజశింహుడ ప్రుడురమ్మనుపిలుపించి। అడుగుటయును తేగనినియె నతడు

౫౦ రావణుపంపున నే తెంచిచాపలు। తిని పోవుటయు గాని నెరుగననిన
తిమితిమింగలంబులు తిరుగుచునా యెందు। రాక్షసాపతి పంపు రమణజేయు
నలుడు గట్టక కానివారధి యునుగాని। అతని బంప్రుము రామ యనఘయనిన
తనరి సరిత్పతి తన రాకున కునరిగె। వీరలత్వరుట మహావీర్యవంత
తనరి సరిత్పతి తన రాపున కునరిగె। పంపు నాతసువారధి పరగగ ప్ప

౫౧ పర్వతంబులు దెచ్చియు భానుకులజు। పంపునాతసు వారధి పరగగప్ప
నలుడు ప్రార్థను పదియోజనములు పొడవు। అంతలోనర్కుడస్త్రాద్రి కరుగుచుండె

౫౨ ॥అంత సూర్యాస్తమయంబగుటయు। వారలు కాపలంబులతోడం గూడి వేగనం
దాక కాలుంటు సూర్యోదయంబగుటయు। మహాసత్వుండగు హనుమంతుండు శ్వేతా
ద్రి కరిగి ఆ పర్వతంబు సమాపంబున హేమాద్రి యను కొండకు ధరంబున నున్న శింహా

౫౩ చలంబును। నవి మూడు పర్వతంబులు నిమ్మపండ్లు మాట్ల నెగరవైచుచు ఆర్బుచు।
గంతులు వైచుచు। యేతెంచి నలునకందిచె। ఆ పర్వతంబులు మూడును తొంబది
యోజనంబులు పొడవువచ్చె। యిల్విధంబున శత యోజనంబులు వారధిబం
ధించి లంకలగ్గలువట్టు నుద్యోగించి సుగ్రీవుండు కప్రులం జూచి యిట్లనియె॥

౫౪ పవననీలును వుత్తర ప్రుగవినికరుగు। జాంబవంతుడ పడమటు చెంత కరుగు। గవ
యు నంతట దక్షణపు గవినికనిచి। తూర్పువాకిల హనుమంతుని విపెనంత

౫౫ ॥వీరలకుం దోడుగా అనంతంబులైన కప్రులనేర్పరచి అనిపిన। వారులం వాప్రరంబు
లగ్గలకుం జొచ్చి రాక్షసుల నుగ్గనూచంబు చేశినయిల్విధంబిట్లుండుటం జేశి రావ
ణుడత్యాశ్చర్యుండై రాక్షసుల వృంధ్వ యుద్ధంబునకుం బంపుటయు। వీరును సన్నద్ధులై రా

౫౬ క్షసుల నుగ్గనూచంబు చేశిన హతశేషులగు వారలే తెంచి రావణునకుం జెప్పిన చింతా
క్రాంతుండై దేవాంతక నరాంతక త్రిశిర మహోదర మహాపార్శ్వ అతికాయ వీరనా

ర్పరం జూచి మీరుచని రామలక్ష్మణులం జంపి శరంబులు గానిరమ్మని అనుప వారును
౪౭ దమతమ బలంబులుం దామును మరలి హనుమంతునింగని శికార్యజ్ఞుపైమడతలు గవి
శినక్లుర్ఘుంకారంబులతోడ కరిత్రుంగిన ప్రవాళంబుమాడ్కి నందర నిర్గతప్రాణు
లగావించిన అతికాయుండు బావకమరలి పచ్చి రావణునకు నమస్కరించి యిట్లని
నియె॥

౪౮ దేవా భానుకులావతంసుడగు సుద్దీప్తాహ్వ దంభోళియా
రావంబాపు గజంపిపోయె మరిరాగాదింకు వేకెవ్వరుం
గావింపంగన తెవాడ నేను పరగంగా బారియేతెంచుబో
భావింపంగనవేకపోరి మహాబళ్యోధినం జూచి రాఘ్రాత్తమా

౪౯ ॥అని అతికాయుండు పలికిన వాక్యంబుల కలిగి కుంభకర్ణుని నిద్రమేల్కొలపంబనిచిన
వారలనేకభంగుల నిద్రవేల్కొలిపిన లేచి రావణుకొలువుకేతెంచిన కుంభకర్ణుని జూచి
రావణుండిట్లనియె॥

౫౦ అనిలో రాముని జంపుము అనిలజ బలశాలియైన హనుమంతుని నిం
పొలియగ లక్ష్మణు జంపుము వినుశరములు గానుచు నీవు వేగమెరమ్మా

౫౧ అతడును గదలంగ అతికాయుడు నుగడ లే వెనువెంట కాశ్యపగోత్రమునగ
కర్పులపాలిటు కాల కౌశికులో యని ప్రరములో శ్రీవెల్ల రానిచూడ
కరూచితాశిన కుంభకర్ణాదికాయుల మీదికి రామలక్ష్మణులు వచ్చి
కుంభకర్ణుని సూర్యకులజుడంతటు జూచి వడిదలంచుచు పైభవంబులాపు

౫౨ దక్షిణోత్తర సముద్రములరీతి వీరవిరుపురు పైరాడవిహగయక్ష
సాధ్యగంధర్వపతులెల్ల బలముతోడ చూచుచుండంగ రాము డాశ్చర్యపడియె

౫౩ ॥యిద్ధంబున రామకుంభకర్ణులు పంచరాత్రులు బోరాడి బ్రహ్మాస్త్రంబునాతరాక్ష
సులందె గనేశె, నేయుటయు లక్ష్మణుని మీదికి నతికాయుండు లంఘించి మీ పరాక్రమ
బును మీలావుకాలందియు చూతాముగాక యెని గంధర్వబాణంబున లక్ష్మణు
౫౪ నినాపించిన నతండు కెరలియామ్యబాణంబు ప్రయోగించిన దానికిం బ్రతివాలు,

శరాలంబు ప్రయోగించిన ఆ రెండు శరంబులు నడుమనే పోరాడి మ్రగ్గె వెండియు
౫౫ అతికాయుండు రాక్షసబాణంబు ప్రయోగించిన లక్ష్మణుండదియును ద్రుంచె మరియు
లక్ష్మణుండును తనకు కౌశికుండిచ్చిన వారుణాస్త్రం ప్రయోగించిన వాని శిరంబు త్రుంచె నతం
డు నిర్గతప్రాణుండయ్యెనని విని రావణుండింద్రజిత్తునకిట్లనియె॥

౫౬ దేవాంతకుండింత దీనతతో జచ్చె కుంభకర్ణుడిల్లై కుంభియెందు
నతికాయుడును మ్రగ్గెనందుకు నగధీర వారి జంపిరమ్ము వసుధమీద
॥అని చెప్పి యింద్రజిత్తుని బంప నతండేతెంచె నా॥

౫౭ వనచర వీరులపై పైశ్రావనరుచేకొన్నయట్టి రథచాపములుం
వరబ్రహ్మాస్త్రములైకాని దురమొనరింపంగ జూచె దోర్బలశక్తిన్
॥తదనంతరంబ॥

౫౮ తండోపతండంబులుగా చండాంశుగ సమితి వరపిశైలశరాలిం
నిండుమనంబుగ జేయుచు భండన మొనరించె దైత్యపతి ప్రత్యుండున్

౫౯ మిన్నకరాముసౌమిత్రులతోడను ప్లవగశాలనలమీర బాహుశక్తి
బ్రహ్మాస్త్రమెడలించి బలునినాదంబుల బరతెంచి వానర ప్రతతి నెల్ల
బ్రహ్మాస్త్రమొడలించి బ్రహ్మమంత్రజ్ఞానపరులైన వారిని బంధనంబు
గా జుట్టి తక్కిన వారలుక్కర గానయ మహేంద్రకంటకుండురువణించి
౬౦ వైరమెల్లను నేఘుటో దీరెనను చుమించికేరుచు విశ్లేష్టడించి పోదలి
శ్రాంతవుననబోంది రాక్షస చక్రవర్తి కడకు నేగెను తగముద్భుకొడుకు గుత్ర

౬౧ మునినాంయక వినుమంతట తనమనమలపాటు దెలిశితనలో దానే
కనుగొనన జాలక పోయిన అనువున నుపరాభిలోన నర్కుడుగ్రుంకెన్

౬౨ అరవిందకర్తుభవుని కరుణను వరమందిన వాయుసుతుడు వసుమతిమీదన్
మరి బ్రహ్మమంత్రజపమున బిరుదైయున్నట్లు తగవిభీషణుదర్కన్

౬౩ ॥తక్కిన వారెల్లను మహామూర్ఛగతులయ్యెను చచ్చియట్లున్నసమయమయుంబున
వాయుసుతుండును విభీషణుండునుంగూడి తమలోశం జచ్చినవారెవరో వినదగున

నీ మహోగ్రాంధకారంబు వోడ మునింగల రణంబు గలయ శోధించుచుం వచ్చి శరం-
బునను న్న జాంబవంతునిం గని విభీషణుం డిట్లనియె॥
౭౪ భల్లూకేశ్వరుఁ డంతను నల్లన నృపసుతుల తోడ నిల మూర్ఛిల్లియుం
నేలంబడి చచ్చియున్నను తెల్లం బోవుచును దీని విధమెట్లున్నన్
౭౫ అనిన జాంబవంతుఁడ సురేశ నీవంక కన్నువిచ్చి చూడఁగానరాదు
వాయుసుతుని మేలు వార్త నాకిపుడు చెప్పులుసా కునట్లు చెప్పవయ్య
॥అనిన నతండును॥
౭౬ పదములుచే శిరము మ్రొక్కుచును పాణియుగంబులు జేర్చి మాృపం
బ్రతికినవాఁడ నన్ను నతి భక్తిని జారగజేశి నీ వునుం
బ్రతికినగాన కాశ్చనను పార్థివముఖ్యుని శాంతలన్నియుం
బ్రతికె నిజంబుగాని ఫుడు పావని యుంచు బ్రియంబు శేయుచున్
౭౭ ॥విను మాయునందన లవణసముద్రంబు దాఁటు హిమగిరింద్రంబును విషధాచలం
బునుం గడచి ప్రాణంబు వెత్తి మేరుశేఖరంబును రజితాచలంబును నతిక్రమించి ధ
౭౮ నిద్రోణగిరి మధ్యంబున యౌషధభూధరంబునం గల సంజీవితాది దివ్యౌషధంబులు
గా నివచ్చి రాఘవప్రతిగా సైన్యంబుల ప్రాణంబు వెత్తి కీర్తివడయుమని ప్రార్థించిన నియ్య
౭౯ కొని వాయుపుత్రుండు నా పవనవేగంబునం జని జాంబవంతుండు చెప్పిన యౌషధాచ
లంబుగా నివచ్చి సకలసైన్యంబుల ప్రాణంబులు వడశి నిమిషమాత్రంబున గొండతాల్చి
యున్న చోటను నిచె నయ్యవసరంబున॥
౮౦ యినుఁడుదయపర్వతంబున కనుపట్టినుదెల్ల వారె కటకంపుముులుం
జననాథుగాంచి మ్రొక్కిరి జనపతియును వాయుసుతుని సంతోషించెన్
౮౧ ॥ అంతయింద్రజిత్తు పరాక్రమంబు వలన సంతోషంబున తనవారల బలంబులు
చనుట నిజంబునుం గల్లయును దెలియ రావణుండునుం గూఢచారుల వలన నేతెం
౮౨ చునపుడు నుత్సాహంబున యుద్ధసన్నద్ధులై తెరలుచున్న వానరులం గనుంగొని
మరలిచనుదెంచి రామచంద్రుని బలంబులున్నతెరంగు విన్నవించిన విని కలంగియు

౮౩ కలగనుచందంబున నాశ్చర్యంబు నొంది వారిశైకుంభిని కుంభగవాక్ష ప్రజంఘశో
ణితాక్షులం బనిచిన వారునుం దమతమసైన్యంబులం గూడుకొని శింహనాదంబు
లు శేయుచు వానరసైన్యంబుపైఁ గవిశిన శరవర్షంబులు గురియుచు పరిఘలంజే
౮౪ రుశేయుచు నడిదంబుల వ్రేయుచు ముద్గరంబుల జెండుచు ముసలంబుల మో
దుచు గదలం జిమ్ముచు కరుల చే ఘట్టించుచు తురంగంబులచేత త్రొక్కించుచు రథం
౮౫ బులతో దాంపరలాడుచు మహారావంబు శేయు సమయంబున కపివీరులు ద
రుతరువులు నై కాని ప్రతిఘటించి పోరునా సమయంబునా॥
౮౬ కనుగొని శోణితాక్షుడు సుకంపము దోణము గొన్న పావినం
దనుని పయింను గ్రత నరగదార్థాని తాన రథంబు దోలినం
కనలుచునంగదుండు తురగంబులతో నదరంబు నుగ్గుగా
దనుజుని మీఁద నున్నరికి దాకిన వాడును గూలె నేలకున్
౮౭ అతడు నేలగూల నా ప్రజంఘుడును ఘనుడు యూపాక్షుండు గనలి వాలి
కొడుకు మీఁద రాగ రోషించి మైందుండు ద్వివిదుడంత లోన తెంపు మిగిలి
౮౮ దనుజుల గోల ప్రజంఘుండు కనుగొని యవాలిసుతుని కటుములు దాడువక్
గనలి నిశాచరు మస్తము ఘనతరముగ ముష్టి బొడిచె కనిపెందరకున్
౮౯ ఘనుఁడు ప్రజంఘుండు కదనంబులో బడ్డ నక్షయబలుఁడు యూపాక్షుఁడంత
గదగొని వేశిన గనితపు గుప్పించి భుజశక్తి నాతని బొడిచి పట్టి
కొనియున ఘుడువాడు కుప్పించియున్న శోణితాక్షుడు వచ్చి వాడి మిగిలి
విడుపించి కొనజూచి వడిమయిందుడు నుదాకి కలన యూపాక్షుని కదిశి పోరి
౯౦ సాహసంబున నోరులంగ జంపుటయును శోణితాక్షుండు విబుధుని జూచి పొడుత
అతడు మూర్ఛిల్లి తెప్పిరిలి అసురబట్టి శిరము గూలంగ నడిదం జబాతత్రేశె
౯౧ శోణితాక్షుండు పోరిలో చూర్ణమైన కుంభుఁడపుడు కుప్పించి కొనుచునారి
విబుధు నదరొమ్ము నాటంగఁ దీవ్రశరము త్రేశి వడి జంపె నాజిలో నేమి జప్పు

౯౨ తమ్ముని పాటది గనుగొని। హుమ్మని ఖైధుండు మేలు నురుతర ముష్టిం
హనుమ్మని బొడిచిన నతడా। లమ్మున గూలంగ నేశెనమరులు దలర్౯
౯౩ అంగదుడంత కుంభుని శతాంగముపై నొకపర్వతంబు భూ
షింగల త్రేయుటకు మేదిని కించిడదాటు వాలి ప్రుత్ర
నిగని దైత్యుడా గ్రహముతో ముసలంబున వేయ పేటుతా
గనుగొని వ్రుప్రాత్ముడు సగర్వము నంద గమోదినార్చుచున్
॥ అప్పుడు సమయంబున॥
౯౪ కాలాంతకాలరుద్రుని। పోలికెదగ కుంభుడపుడు భుజబలశక్తిన్
వాలితనూజుని ధరపై। గూలగవడినేశె నయిదు కోలలుబార్త౯
౯౫ ॥యిట్లు వాలికుమారుండు కుంభకర్ణాత్మజునింబాతంనొచ్చెడెరింగిరామచంద్రుండు
సుగ్రీవ జాంబవంత హనుమంతాదులంబనిచిన॥
౯౬ వారందర ధిపునాజ్ఞను। భూరుహములు గిరులు గొనుచు భూవనములదర్వ్౯
బోరున నార్చుచు కుంభుని। దారస ముత్రేశి రంత దానవు విూద౯
౯౭ వారలు త్రేశిన తరుగిరు। లారయ తనుదాకకుండ నదిదునియులుగా
క్రూరాస్త్రములదునుముచు। నారాచలములందువారి నాటగనేశె౯
౯౮ యేశిన కుంభుని దినవజు। డాసమయమునందు బొడిచె నదరంటంగా
త్రేశిన త్రుమ్మర రవిజుని। గాశిలి వక్షంబుబాడువ గానటు బెలుచ౯
౯౯ మూర్ఛవడి తెలశి రవిజుడ। మోఘముష్టి। ప్రాని దైత్యుని నడురొమ్ము బొడిచె నంత
శరధిమధియించు మందరాచలము మాట్కి। దెగిపోయి డిక్కరం దిరిగిపడియె
౧౦౦ కుంభుడు గూలినంగనలి కుంభుడు దాపరి ఘోరయుద్ధంబు సం
రంభమెలర్పు ద్రుప్పి దినరాజతనూభవుమీద రాగవి
శ్రంభముతోడ వాయుజుడు సత్వసమొప్పగ నడ్డమైనది
క్షంభిగముల్ వడింబగుల సముచవక్షముపై బియార్చుచున్
౧౦౧ త్రేశిన పరి ఘోరయుద్ధమద్వి వీసముననాటంగ వేకవిరిగిన మిగులం

గాశిలి పవనజు దైత్యుడు। నాసమయమునందునేశె నడిరముబార్త౯
౧౦౨ అంత హనుమంతుడుగ్రుడై అసురగళమ్ము నందు వాలంబు దగిలించిడెందమగుల
ద్రుప్పి ధరణీతలంబున ద్రెప్పగొట్టి। శింహనాదంబు చేశె నచ్చెరువుగాగ
॥ అట్టియెడ॥
౧౦౩ అతశేషులు కటుకర్ముని। సుతుడాహవభూమి దెగిన సుద్దులు లంకా
పతికెరుగించిన దుఃఖో। న్నతుడై కొంతదడవునకు నిట్లని యెన్౯
౧౦౪ తనకుగలయట్టి బాంధవ। పతులు సుతులు। దొరలు పరివారములు గంధకరులు హరులు
కుటిలకపియూధములకు బారుగొత్రేలగుచు। తగిలి మునిముట్టి నేటితో దేవకరుణ
౧౦౫ ॥ అని చింతింపుచు కొంత శేపునకు ధైర్యంబు నూలికొలిపి। మకరాక్షునింగనుంగొని
౧౦౬ దైతేయ వల్లభుండను। ధీరుని మకరాక్షు జూచి దానిట్లని యెం
మాతండ్రి ఖరుని జంపిన। నాతనిపై నడువ గరుగు మట నన్న౯
॥ అంత॥
౧౦౭ సింధుర రథ భట సైంధవంబులతో డ। తరుసైన పట్టు ఛత్రములతోడ
పటహ భేరీముఖ్య బహునాదములతోడ। మనినాయు డోలితోడ
వందిమాగద సూత వఖ్యానములతోడ। కైరలాడు బిరుదు టెక్కెములతోడ
బహుళ కాహళ శంఖ ఝంకారములతోడ। రాజిల్లనవమారురము తోడ
౧౦౮ నడచి దిగ్దంత ఝూదార నాగ కూర్మ। కులన నేత్రుది భూతలో ర్వుంకునగుచు
పదరభూజాత సచ్ఛిన్నభాగుడగుచు। దక్షుడైనట్టి మకరాక్షు దక్షణంబ
౧౦౯ ॥యిట్లు భయంకర ప్రయాణంబు గదలి బలిముఖ బలంబుల తోడం దలపడిబోరాడు నె
డ వానరులు బెడబారంగ రాజపుంగవుండు తానో హో వెరవకుడనుచు। తనమరువునకుమ
౧౧౦ రలించి కరకుదైత్యున కుమెరపు చూపి। చండకాండంబుల తలలుత్రుంచి హరుల శరంబుల
పాలుచేశి రథంబుల సారథుల తోడం గూడ నేలం గలపి। బలంబుల చలంబులం దరమి
శింహనాదంబు చేశినం గినిశి మకరాక్షుండక్షపడి యిట్లనియె॥
౧౧౧ మాతండ్రి ఖరుని జంపిన। నీ పోయి యుద్ధంబు శాయ నేటికి గలిగెం

కోదండంబున| మాతత్రిశిత సాయక| పాతంబుల పాలుచేతు పగవీరంగన్

౧౧౨ ॥ అని గర్వోక్తులు నాడుచుం గెరలి దివ్యాస్త్రంబు నారాజుపై తన బాహాబలశక్తి నేయగ
ని కోదండంబునం దక్షుచుం| వనజాప్తాన్వయుడేశె నటు గీర్వాణుల్ ప్రశంసింపగా|
దనుజుండేశెను రాముభూవరునిపై తద్బాణజాలంబులన్

౧౧౩ శరములు డిపి తాయొక్కా| శిరమున వాని చాప మధిపతుడు నియన్
ప్రేశిరదంబును పాడిగా| జేశన దైత్యుండు దానుశిర ప్రమెద్దరకున్

౧౧౪ ధరణి కురికినట్టి దనుజుండు గదద్రిప్పి| భానుకులుని నేయ దాని నాక్ష
బాణమున దునిమె వేగంబె విభుడన్ని| శరము వాడిగి వాని శిరము ద్రుంచె

౧౧౫ అయెడ మకరాక్షుడరిగె| సాయకములు దూరనాటు చచ్చుట విని కై
కేయుడు గుండె భగాలన్| దుఃఖముల పాలుబడి చింతించెన్

౧౧౬ ॥ యిట్లు చింతాక్రాంతుండై గొంత దడవు పూరకుండి మేఘనాధుం గని యిట్లనియె॥
అక్కడ నీవును నేనును| తక్కను మరిద క్కినట్టు దళములు దెగియం
బోక్కాక్క పియ్యైన గాని| అక్కడ వారందు జచ్చెననగా వింటె
॥ అదియునుంగాక॥

౧౧౭ నాగపాశంబుల నాడాజిలో జచ్చి| ప్లవగులే గతి గూడి బ్రతుకుటట్లు
బ్రహ్మాస్త్రమున గూడిపడి ధాత్రి బెడబాశి| పోయి నకపులెల్ల బుట్టుపెట్లు
కుంభకర్ణుడు బావ గాట్టు వేశినయట్లు వానర బలమెల్ల వచ్చుపెట్లు
అద్రికాయుడు డిగించి నట్లు కిశించి త్రిమ్మరకానెట్లు గళ్లుపెట్లు

౧౧౮ రాముడెన్నంగ ఆదినారాయణుండు| వనచరావళి తోయు దేవతలుమున్న
కాననేరతి నైనను కదనమునను| వారి గెల్వంగ నెవ్వరివశము చెప్పుమ

౧౧౯ ॥ అనిదీనాలాపంబులాడుచున్న తండ్రికి మేఘనాధుండిట్లనియె| ఆమోఘంబు
గానే టుతెూ పగర సాధింతుననిగజవాజి రధభటాది చతురంగబలంబులం గూ
౧౨౦ డి ఛత్రచామరాల వట్టంబులు| లాడుచున్న| ధ్వజంబులు మెరయ| భేరి మృదంగ
శంఖకాహళాది రవంబులు భయంకరంబులుగా మెరయ మాగధవైతాళికులు

బిరుదుకైవారంబులు చెలంగ భూనభోభాగంబు పిక్కటిల్లిన నట్టహాసంబు శేయు
౧౨౧ చు లంకాపురంబు వెడలి సంగ్రామభూమికిం జని తన బలంబులు చక్రాకారంబు
లుగా నిడి తన్మధ్యంబున రధాతరణంబు చేశి రక్తాంబరాది గంధమాల్యంబు లుద
౧౨౨ రియించి లోహపాత్రంబులు కృష్ణాంగుని రక్తంబున నించి| తర్పణంబులు శేయుచు
తద్విధియుక్తంబులైన హోమంబులు గావించు నెడ| నాక్షకశక్తి ప్రత్యక్షంబై మెచ్చి వరం
౧౨౩ బువేడుమనిన నతండు తానాకాశంబునందుండి భండనంబు శేయునెడ కపులకుం గా
నరాకుండ నంధకారంబుగావించిన నేనును వారి జయింతునని ప్రార్థించిన నియ్యకొని
౧౨౪ న మేఘనాధుండు రధంబు తోడ గగనంబునకెగశి మహోగ్రాంధకారం బాణంబేశిన
చీకటు గప్పి చీకాకులై పరచు వానరులం గని వాయునందనుండు నరేంద్రునకిట్లనియె॥

౧౨౫ వాంతకు వాయ్వస్త్రము చాతను| బాయును నేయంధకార బాణవిశేషం
బాయును నేయుడు శ్రీరఘు| నాయక యని విన్నవింప నవ్విభు నంతన్

౧౨౬ విల్లెక్కు వెట్టి మారుతి| భల్లము సంధించి శ్రీ వేచి పార్థివుడంతం
పెల్లాడియేశె గగనం| బెల్లను వడి దూలదైత్యు డిలపై గూలెన్

౧౨౭ రాజతిలకుడంబరంబునకెగయంగ| వాయుశరముతోడ గ్రీయదడవ
మాయశక్తి దలగిపోయిన నంతలో| మేఘనాధుండు భూమిపాద బడియె

౧౨౮ పడియును మేఘనాధుడు సుపర్వులు బెగ్గిలను గ్రహబాణముల్
దొడిగిక్షవంగ శానపయి తోరముగా నణగింప నంతలో
వెడవెడ నాప్రి మారుతి విభీషణులుగ్రతదానవావళిం
బొడిబొడి జేయ లక్ష్మణుడు ప్రాణికెనాతని దాకె యార్చుచున్

౧౨౯ అంతట దానవశౌనలు| పంతము చెడి తలలు విడగబారగ గని తా
నెంతయు వెరవకుడనుచును| గుత్తము ద్రిప్పుచును దైత్యకుంజరుడంతన్

౧౩౦ సౌమిత్రిం గని గర్వము ప్పుబలికెం సత్వంబు సంధిల్లగా
నా విూదం బలికించి తోరమరి నానాస్త్ర సంఘంబులం
నే విూవుం దరగల్గుఫల్ మరచితా నేడైన జింతింపుమా

నీనాసత్వ విశేషమెల్ల మదిలో నిక్కంబుగా నెంతయున్
॥ఆని బాణప్రయోగంబు చేసినాడు॥
౧౩౧ వానికి ప్రతిశరములు దాఁ బూనికెదిరియుంచి తృంచి భుజబలశక్తిం
దానవుని మూర్ఛ నొందెను భానుకులుండంత నొక్క బాణము చేతన్
౧౩౨ యింద్రజిత్తడపడు యినకులోద్భవుని చే మూర్ఛ బొంది తెలిసి మూర్ఛ మడర
రవిసమానమైన బాణత్రయంబున నతని నొప్పనేసి నాక్షణంత
౧౩౩ సౌమిత్రి వానిచే చాపంబున డిమికి ఘనతరాస్త్రంబు నందునుకచేసి
వడిబాణముల వాని బాహుమధ్యంబున నాటించి పోనీక నాయమైన
తురగంబులను నాల్గు తూపులుదునుమాడి సారథి నొక్కటు సంహరించి
శరవృష్టిగప్పిన సురవైరి కోపించి రౌద్రప్రయోగాస్త్ర సంఘంబు వేయ
౧౩౪ గరుడశరమున దునిమి లక్ష్మణుడు గినిసి వడిగు భైరవాస్త్రమతని పై వైవ నసుర
వరుణుడును దానియాగ్నేయ బాణమున ద్రుంచె॥
యిట్లు ద్రుంచిన॥
౧౩౫ వరుణాస్త్రంబున నేసెను సురరాజ విరోధిరాజసూనుని మాదం
కరమలరి రాము సోదరుఁడరుదారగ దాని ద్రుంచె నైంద్రాస్త్రమునన్
౧౩౬ గనవిద్యాన వుడతని పై గంధర్వప్పుస మితి నొప్పెడు గంధర్వశరము దాడిగి
ప్రేయగోపించి దశరథోర్వీసుతుండు ఖడ్గశశి బాణమున దాని గండణంచె
౧౩౭ ॥ఆంత గంధర్వశరంబు ద్రుంచి ఆంత టంబోకదేవేంద్రదత్తంబైన భుజంగాస్త్రంబు
వింట సంధించి వేదంబులు సత్యంబులగునేనియు రామభద్రుండు ధర్మపరుండగు
౧౩౮ నేనియు నింద్రాదిదేవతులకు యీపని ప్రియంబగునేనియు మునీంద్రులకు సం
తోషంబగునేనియు యీ శరంబున దానవుని శిరంబు ద్రుంచుగాకయనుచు
దాని పైలక్ష్యంబుచేసి ప్రత్యాలీఢపాదస్థుండై నిలిచి కర్ణాంతంబుగ డవందిగిచి విడిచి
౧౩౯ న నదియు నుంగాలగళాభీల నేత్రానలజ్వాలలు పుటిల్లుచు గగనంబున పుబర తెంచి
యీరాక్షసుని శిరంబు ద్రుంచిన॥

౧౪౦ కనుగొని దేవతులెల్లను తనుబాగడగ మరవిరాము తమ్ముడు విజయం
బున వచ్చి మ్రొక్కి నిలచిన వినయంబున కౌగలించి వెసని ల్లనియెన్
౧౪౧ నీ చేత విడుర్గంగురు భూచెక్రము కెల్లమేలు వొందెను వినుమీ
నా చేత దశముఖుండును నీ చుడుదెగుటెల్ల నిజము నిర్మలచరితా
౧౪౨ ॥యిట్లు సౌమిత్రిచాత నింద్రజిత్తుండు దెగెనని చెప్పిన నారదునకు వాల్మీకమహాముని
నీశ్వరుండటు మీదికథా ప్రవృత్తాంతం బెట్టిదనియడిగిన॥
౧౪౩ జలజాక్ష భక్తవత్సల జలజానన వినుత పాద జలజాత సుధా
జలరాశి భవ్యకోశ్రుల జలజాకర చారుహంస జానకినాథా
గద్య॥ ఇతి శ్రీ గౌరీశ్వర వరప్రసాదలబ్ధకవితా చమత్కార ఆతుకూరి కేశంశెట్టి
తనయ మొల్ల విరచితంబైన శ్రీమద్రామాయణ మహాకావ్యంబునందు యుద్ధకాండ ప్ర
థమాశ్వాసము॥ ---- ---- ----

శ్రీ విష్ణుమస్తు
శుభమస్తు

౧ శ్రీ నారద మహామునీశ్వరుండు వాల్మీకునకెరంగించిన తెరంగెరుంగింపెదా॥
౨ బారులరుగుదెంచి సౌమిత్రి చే నింద్రజిత్తు దెగియెననుచు జై పుడదవె
పంక్తిముఖుడు కొడుకు పలుమారు దడవుచు వగవ జొచ్చె నెల్లవారు వినగ
౩ ॥యిట్లు బహుప్రకారంబులం కుమారునకు బలువరింపుచున్న కొంత దడవునకు ధైర్యంబు
నూల్కొలిపి తన కుమారునిం జంపిన యుత నిన్నేడ వశ్యంబునం సంగ్రామస్థలంబున జంపు
దునని నియమంబు చేశి యక్షణంబా॥
౪ శైలసన్నిభమైన సామజంబులతోడ నానిలవేగములైన హరులతోడ
చటులనేమీరవ స్యందనంబులతోడ ప్రతిలేని తనమూల బలముతోడ
చాతుర్యమైనట్టి కేతనంబులతోడ తరుచుగా బట్టు ఛత్రములతోడ
భేరీమృదంగాది భూరివాద్యములతోడ వరశంఖ కాహళ ధ్వనులతోడ
౫ వందిశైవార వీరరావములతోడ పాదఘట్టిన చలిత భూభాగుడగుచు
వనధులెల్లను పిండిలి పండుగాగ నడచె లంకడ ధీకసన్నాహమునకు
౬ కరి ఘీంకార రవంబులం జవతురంగానేక హేషారముల్
వరకోదండ నినాదముల్ శుభరు దూర్యారావ ప్రహాసంబులం
గురుశంఖంబుల నాదముల్ వశదిశ క్రోధంబునం నొక్కపై
బరగం బంతిముఖుండు దానడచె కోపస్ఫూర్తి నిశ్వాసుడై
౭ ॥యిట్లు చతురంగ బలసమేతుండై లోకవిద్రావణుండగు రావణుండు చనుదెంచిన
ంతనికి రాఘవేశ్వరుండు దండనాయకులం బనిచిన వారలందరు గిరిపాషాణ పా

౮ ణులై యెదురు నడిచిన నరగి శింహనాదంబులు శేయుచు సుభటు బలంబులుం
దలపడి పోరాడు సమయంబున నసుర వీరులు శస్త్రాస్త్ర పాణులై అస్త్రవర్షంబులు
గురిశి నొప్పించిన నంత వానర బలంబులుం దానవావలిపై పాషాణ పాదపం
౯ బులదరించిన విరిగి పికాపికలై పరచు నంత పంక్తిముఖుండు సను గృంబైకెరలుచు
క్రూర నారాచంబులు చాపంబునం దొడిగి పసనపవనతనయ నలనీల ద్వివిధుదశర
భ కుముద గజ అంగద గంధమాదన మైందాదులను నాక్షాక్షరం బదేశి బాణంబులు
గదులుగా నశేశిన విరిగి వనచర శ్వానలునలిగిరయ్యవసరంబునా॥
౧౦ చేరియు వారల గనుగొని తేరిపయిం నొక్క నగము ధీరత తోడన్
నూరజుడ పుడుమిక్కిలి శూరత్వంబడర నేశి చూర్ణము చేశెన్
౧౧ రథము విరిగినంత రణమధ్యమున నాక్ష వారణంబు నెక్కి వచ్చునెడను
నుశ్వలనుచు గనిశి నురువడిం బొడిచిన నలిగి రవెని నడుమున రక దడవ
౧౨ నక్షయబలుడగు రవిసుతు దక్షణమున నుశ్రడగుచు నదరంతు విరూ
పాక్షుని వక్షము వాడిచిన రక్షోవీరుండు దుర్వారి రణమున నూలెన్
౧౩ హనుమ్మనియాతని కూరిమి తమ్ముడగు ప్రధుడు గన వి పవనత్ము
గమ్మున మాక్షాని జదిగా నమ్ముల వర్షంబు గురియగా నాలోనన్
౧౪ శరములుదాకకుండ నొకశైలము నంటగనోసరించిన
యరథము నుగ్గుగా కపికులాగ్రణి వైచిన వాడు నేలకుం
వరజవశక్తి వాటు కరవాలు ననేశిన తప్పరింకివా
నరపతి నొచ్చెనయ్యసుర నానము నెవ్వగ పాదపంబునన్
౧౫ కదనమున నొచ్చి దానవు నదలింపుచు భానుసుతుని యోదలపగులం
గదచేనడిచిన వానిం గుదియంగా బట్టు వైచె కుంభుని మీదన్
౧౬ అంత సుపార్శ్వుడు దన పంతము నెరపుచు నురథము పవనాత్మునిపై
యంతయు నెరపుచు బాణము నంతంతయు నేనాటనేయ నాసమయమునన్

౧౭ హనుమంతుడ్దైత్యుని అరథముపైదాఁకు। చక్రలువారంగ గొట్టివైచె
సైంధవంబుల జంపి సారథి ఫ్రులగొట్టి। గొడుగులు పడగులు పుడమిగలపి
పడివానిచేనున్న అడిదముఖక్కాని బిరుసుగా వైచిన ధరణిగూలి
గొబ్బున తెప్పిర్సి కోపంబుచే ఘట్టింప। ననిలజు నురముమూఁడంబికముల
౧౮ జాంబవంతుని నినుమడి సాయకముల। వడిగ వాక్షుని నైదింట వాలిసుతుని
నేడుబాణంబులంగూల నేశెనంత। నతని బడి వేచియుంగదుడాగ్రహమున
౧౯ వానిచేవిల్లు విరచిన వాడుగినసి। పరిఘుగొని త్రేయమూర్తి క్లిధరణివ్రాలి
తెలిసి వాయుజుడాదైత్యుదిగువనురము। పిడుగువేశినగతి ముష్టిబొదవుచంపె
౨౦ ॥యిట్లుసప్తపార్శ్వాదిరక్షోవీర నాయకులాక్షణంబునంగూలినా॥
౨౧ దనకంటెదురనుగూలిన। దనజులపెక్కండ్రజూచి దశకంధరుడుం
కనలుచు సూతినిబలికెను। జననాయకమీాద రథముచననిమ్మనుచున్
౨౨ అధిపునానతిదా వేవెనట్లసూతుండును। రామచెంద్రుమీాదరథము వరవ
నపుడుశంఖకాహళాదిరవంబులు। వందిజనులు నుతులుసందడింప
౨౩ ॥యిట్లుశతాంగధ్వజచతురంగహేషారవంబులును। బహళకికిణీఘంటనినా
దంబులును। ధరనేమినిస్వనంబులును। భేరిమృదంగనిసహాణాదిధ్వంకృతులును। శం
౨౪ ఖముఖ్యాది ఝాంకారరవంబులును। వందిసందోహ బిరుదుకైవారంబులును।
ధనుర్జ్యారావంబులును। దనుజభటాట్టహాసంబులును। ఘోరుకలంగ సంగరంబున కరు
గుదెంచిన నక్తంచరేశ్వరునకు సర్వేశ్వరుండును। ధనుర్ధనుండై ప్రతిఘటించుసమయంబున॥
౨౫ తనకెదురించిన రాముని। దనుజవిభుండులికి నుకగదురగశయ్యనసుగ్రా
గ్రాస్త్రంబును ధనువునగ్గి। వించియె శైతనభుజశక్తిన్
౨౬ అవివెళ్లగానక పోరిరి। నరనాయకుడు కినుకనసురాధిపునిం
దివిజారులు లికి పొరగ్రహ రవిసన్నిభమైనయట్టుబాణము వేశన్
౨౭ లంకేశుడవియల్లలక్ష్యంబుకాయక। తిమిరాంబుకంబులు సంధించియేయ
నిబడమైచీకటు నిండంగ బట్టిన। కపులందు భైయంత నదరి బెదరి
సర్వేశ్వరుండంత సుగ్రబాణంబుల। నంధకారంబెల్లననగజేసి
వాసవారాతిపై వహ్నిబాణము వేయు। నాతడు కాద్రాస్త్రమధిపునేశె
౨౮ రెండుబాణంబులును గూడ నండగొనుచు। పెనగియాకాశమున నుండి పృథివిమీాద
బడియెనద్భుతగతి జగత్త్రయము గను। సురలుదైత్యులుకపులును బొద్దొపడగ
॥అట్టిసమయంబున॥
౨౯ రాముని మేనను బాణ(స్త్రో)మంబులునాటనేశె సురరిపుడలుకన్
రాముడుఘనరాచ స్త్రోర్దామంబులునాటు నేశె సురరిపుడలుకన్
౩౦ ధరణిపైమీాద పన్నిడిగి దానవనాయకుడేశెనంతటే
కరశరభాషు కాకభయ గండణఘూకతభైకశూకరా
కరిశుకకూర్మశుకగార్ధభ ల్లూకనీల కంఠకే
సరిశుకవృశ్చికీట బకసైరిభ సైంధవచక్రబాణముల్
॥యిట్లేశినా॥
౩౧ పరువడిమీాదవచ్చుపటుబాణచయంబుల జూచిరాఘవుం
డురుదుగవానినన్నిటివియత్తలవీధినిద్రుంచిక్రమ్మరం
దానే ప్రమీాదనేసి బలుసహాధనముఖ్యులుజూచిమెచ్చని
బ్బరపుగనగ్నిబాణమున బంబునగీతలు పర్వుచుండగన్
॥అమ్మహాస్త్రంబువలన॥
౩౨ తనముఖములగనుశరములు। గనుగహానంబున దాల్చునట్టిఘనతరశరముల్
మిహిరముఖంబులశరములు। బహుళముగాగల్గి దైత్యపతి పయిబర్వెన్
౩౩ అంతదానవేంద్రుడా బాణతతులెల్ల। తృణముగాగనతడు దృంభివైచి
మంతునిబాతగాన్న మహానియ్యమగుశంబు। మనెడిశరముదాఁకినధిపునేశె
౩౪ ఆశస్త్రము బహుశస్త్రములాపుగ గ్గితిత్రప్పియరుదేరన్
త్రేశనుమదనాంబకమున। అనిమిషపతులలరరాముడన్నియుదునిమెన్

॥ అంత॥

౩౫ శంబమనెడి శరము జగతీశు బాణంబు। వాడి జడకరాము వక్షమదర
నాటులంతలోన నా కారి పైనేశె। వివిధబాణతతులు వేయునేర్పు॥

౩౬ రావణుడా బాణములకు। వేవేగన ప్రతిఘటించి ప్రేశిన శరముల్
బారమిడదాకి ధాత్రి వలయంబందు బడియె వ్రాహింపంగన్॥

౩౭ తల్లడమందిరా ఘవ సుధావరు కద్దము బాచ్చి లక్ష్మణుం
డుల్లము నొవ్వ నాడుచు మహోన్నతి కోపముతోడ దైత్యుని
విల్లును నన్నియుందునియ నేశి వడింశర సత్తకంబులం
బల్లిదుడైన దైత్యపరిపాలుని వక్షము దూలి యార్చుచున్॥

౩౮ అంత విభీషణుండును యమాశెంక్రాంతకుని రథంబు గూలన టయేశిన న
త్యంతబలంబున ధరణి క్రిగంతుకొని వ్వరిగ పంక్తికంధరుడలకన్॥

౩౯ ॥యిట్లు తన రథంబు గూలనేశిన విరథుండై రావణుండు మయదత్తంబైన శక్తియత్తుకొని
తమ్ముని నేయంజూచునంత శరణాగతుండైన విభీషణుని తను వెనక నిరయెదిర్చి నంగని రావ
౪౦ ణుండును నీవు నాపగర పైకడ్డంబు వైతివి గానని నా శక్తిబాత హతుండవు గమ్మని మెఱయు
నదియును శత ఘంటికారజతంబును। పావక జ్వాలభీల కీలాన్వితంబును। నైపరవే
౪౧ రంగని సురేంద్రాది దేవగణంబులు భయంబందిరాముతమ్మునకు దీర్ఘాయురని దీవిం
ప జగంబులు తల్లడిల్లి సముద్రంబులు ఘూర్ణిల్లి కులాచలంబులు వణంక చంద్రార్క
౪౨ బింబంబులు దలంక। పరతెంచి సౌమిత్రి యురంబు నాటినం బడియెన య్యవసరం
బున॥

౪౩ పంక్తికంధరుడేయు బాణంబుల విశిఖ్యా యుక తారామచంద్రుడంత
తమ్ముని పైనాటు ధరణిగాడిన శక్తి। యొగివారలదిదియ్యనోపకున్న
తపవీలదానియొంట్యునదీశిషో వైచి। ఘనుడైనవారలకావు వెట్టు
నే నురాముడనైతి నేని మజ్జనకుండు। ధశరథుండగు నేని తపకుండ
౪౪ కలనకెదిరించి నాతోడ కయ్యమొరవని విచె నేనియు దనుజేంద్రు నిజముగాగ

చంద్రుదును నెండెగాక నే జత్త్ర నొండె। వినుడు కపులార నామాటవీనులలర
౪౫ రాముడు రావణుడనగా। భూమిపయిం నిరువురు నాకి పాసగదు సుండూ
నామాట వినుడు తెలియగ। రాముడనే నొండె లేదు రావణుడొండెన్॥

౪౬ ॥అని వీరాలాపంబులాడుచు। రామచంద్రుండు ధనుర్ధరుండై శరవర్షంబులు
గురియించిన న సురేశ్వరుండును। ప్రతి శరంబుల వానినన్నిటినిం దూలవుచ్చినం
గనలి రామభద్రుండు వాడిగినయెమ్ములను। వెడలు దూపులను విల్లు గుడుసుపడు
౪౭ టయు విచ్చుటయు। నెరుంగరాని చందంబున పింజవారవేచి పారు నట్లుగా హ
స్తంబులు ముడుచుటయు। బాచుటయును దెలియరాక। రావణు కాలు చెయ్యి
డ నుండ శరలాఘవంబులు నెరపుచు। నేయు రఘుడు విరిగి। శశికిరణ భూషణం
౪౮ బులు రాలకిరీటంబులు డుల్ల తలలు వీడ। మరలి చూచుచు। వ్యగేంద్రునిం గన్న గజం
బు చందంబున భీతచేతస్కుండై దశముఖుండు లంకానగరంబు బొచ్చెనంత। తదనం
తరంబున॥

౪౯ ఆవేళల లాపుచూ పుచు। రావణుచే శక్తి దాకి రణమధ్యమునం
బావచెడి పడినలక్ష్మణు। దేవునిడగ్గరగ రాము దేవుడు వచ్చెన్॥

॥యిట్లేగుదెంచిన॥

౫౦ రక్తశిక్తాంగుడై ధాత్రి యొత్తిగిల్లి। యున్నతమ్ముని గనుగొని హాయన్సురనుచు
దుఃఖితయుతోడ నేలొంగిలింప। తొడలపై దిగిచి బాష్పములు దొరుగుచుండ

౫౧ హా భానుకులదీప హా సత్యసల్లాప। హా సద్గుణోద్దామ హా సురూప
హా పద్మసంచార హా వైరి సంహార। కీర్తివిస్తార హా సుధీర
హా నిత్యసుజ్ఞాన హా పుణ్యసంధాన। హా పద్మసస్థాన హా నిధాన
హా శిష్టగుణ శ్రేష్ఠ సన్నుత హా చిత్త। సున్నుత హా ప్రసిద్ధ
౫౨ హా మునీశ్వర సంరక్ష హా సురేంద్ర। హా గురుస్తోత్ర సత్పాత్ర అబ్జనేత్ర
హా సదాచార సంపన్న హా ప్రసన్న। అనుచు శోకార్తరార్తుడై యంత కొంత
౫౩ జనకుని వంపున నడవికి। చనుదెంచియు నిడుము కోర్చి సన్ముని వృత్తిన్

నను గూర్చి కొల్వ నేర్చిన। అనుజన్మాంతుండు పోయి వయ్యాతలపర్

౪౪ వనమున గల ఫలమూలములు। అనుదినమును భుక్తిముక్తి నభ్యంపుచుమ
జ్జనకుని భంగిన నున్నను। జనక జపోషించి రయంబు చను తే తంత్రి

౪౫ నీ వంటి తోడబుట్టువు। నీ వంటి గుణాను కూలి నిజమూహింపర్
భూవలయమందు గలడే। భావింపగ నీవె లక్ష్మణ పావన చరితా

౪౬ నెరవుగ నిద్రాహారము। తెరవుగ పదునాలుగేళ్లు హిత మతి నైమ
మ్మరలేక రక్షించిన నన్నును। మరవదగునే నీ తిగల్గ మనుజులకెల్లన్

౪౭ నిన్ని చలదించి పుంకిని। చన్నపుడే కన్నతల్లి చనుదెంచి నను
నిన్నడుగ దడవమదిలో। చిన్నం బోవుచును యేమి చెప్పుదు తంత్రీ

॥అని మరియును॥

౪౮ వినుడు కపింద్రులార పలమించుచు మజ్జనకుండు నాకమున్
చనియె ధరాత నూభవుని శాచరుచే జరపోయి నేటితో
ననుజుడు దీరెనింక అకియాసలు మానుడు ధర్మశీలమే
చనుడుని జాత్రముంబులకు సంశయమేటికి మారుపేగనన్

॥అని విభీషణుని గనుంగాని॥

౪౯ అక్కడ నీకు నుంగలుగు నట్టి సబాంధవ కోటి బాసి నీ
విక్కడికే గుదెంచితి ననేకము దంబున మమ్ము నమ్మి పెం
పెక్కగ రావణుండు తగనే వెడలు లంకగణింక నీకు నే
దక్కొని యిస్తి నా ప్రతిన దప్పె విభీషణ నృపో నృపా

౫౦ ॥అని యనేక ప్రకారంబులం ప్రలాపించుచున్న రామ భూపాలునకు సుషేణుండిట్లని విన్నవించె॥

౫౧ దేవర నీకు నీగతి మదిం దలపోయగ నేల తీవ్రమై
రావణుచే తిశక్తి బవరంబున నాటుట జేసి లక్ష్మణుం

డే విధినుండె గాని ధరణీశ్వర చూడుము ముఖారవిందమున్
వాడదు బావదియ్యదును జాలగ నమ్ము మనంబులో పలన్

౫౨ పున్నమ చంద్రునిం దగిలి పొందె సలాడుచు మోము దమ్మియుం
కన్నులు కళ్లికేకులను కాంతి వహించెడు గాని శక్తియున్
జన్నవాలంగు చున్నలరి చేతులు పాదములం దలంపగా
వున్నవి వక్షములగ లిగి పోజదలంపగలేవు భూవరా

౫౩ ॥అని విన్నపంబు చేసి హనుమంతునిం గని సుషేణుండిట్లని విన్నవించె॥

౫౪ యితని ప్రాణము లెత్తగ। వాయుజనా నౌషధములు వడినే విచటికి
తడయక పోయితు రావలయు ప్రొద్దు బొడవకమున్నే

॥అని భూకాంతుండు హనుమంతునకిట్లనియె॥

౫౫ రమ్మా వాయుతనూభవ। యిమ్మహి సక్తి పడయు మీతని ప్రాణము
లిమ్ము గరక్షింపుము నా। తమ్ములలో నీవు యొక్క తమ్ముడ వరయన్

॥అని వాయుంజని కౌగిటం జేర్చి అనిపిన య్యవసరంబునా॥

౫౬ పదములాక్రాంత గానిడి వదనమెత్తి। చేతులూపుచు వాడలును జిక్కబట్టి
యుగళి కుప్పించి నింగికి వడిన దాటి। చనియె గగన వీధిన నిలసుతుడు

॥అట్టి సమయంబునా॥

౫౭ దనుజేశుడా వార్త విని కాలనేమింటు। క్రక్రరాత్రుం జేగి న తనితోడ
తనబాత హతుడైన ధరణీశు తమ్ముని। ప్రాణంబు లెత్తంగ పవనసుతుడు
చనుచున్న అమ్మహౌషధి విఘ్నమొనరింప। గ్రమమున నటుపోయి రమ్మటన్న
కాలనేమతనికి కార్యంబుగా దన్న। వినక కోపించిన వేగనరిగి

౫౮ ద్రోణ శైలంబు చేరువ త్రోవయందు। వనముగావించి తగరుషీశ్వరుని రీతి
జపము శేయుచు కన్నులు జాలమూసి। నడుము నిక్కించి పద్మాసనమున నుండే

౫౯ అప్పుడా కాశ మార్గంబున జనుచున్నవాడు। వడియెటౌషధములే
గానిరావలె వేగమెతో। చిన భావించి త్రోవ జెప్పుము నాకున్

౨౦ ॥అని ప్రార్థించి దాహంబున కుదకంబు వేడిన। నక్రపట వ్రతపతి యిట్లనియె॥
౨౧ పవనతనయ రామ భృత్యుని పనిమాకు। దెల్పవలయు గాన నేర్పుతోడ
ప్రాణరక్షకై పుడు ద్రోణాద్రి కరుగంగ। వలదు వినుము నాదు వనమునందు
౨౨ ఘనతమైనట్టి సంజీవికరణి మొదలు। గాగ దివ్యౌషధంబులు గలవు గాన
కొంచుపోవుదు గాని కోరిక గలవంట్లు। తనియ దినుము నీళ్లు ద్రావుమనుచు
౨౩ ॥తన హస్తంబున విషయుక్తంబైన కమండలోదకంబులు జూపిన సంగని। అవి అల్పోదకంబు
లు నా కుంజాలవని నక్రపటముని యొండు క్రూరమకరస్థలంబైన కమలాకరంబు చూపి
న పవనాత్మజుండు చనిచని॥
౨౪ విమల మకరంద లుబ్ధ భ్రమర చయ యక్ష పవన కంపిత తత్కమనీయ
కుముద కైరవ కమలంబులు గలుగు కొలను గన గాంచి యచటన్
౨౫ మడుగులోపల జొచ్చి కడ పార నుదకంబు। గ్రోలంగ నందున్న ఘోరమకరి
పాదముల్ పరికించి పట్టిన చరణంబు। విడిపించి పట్టి విడువకున్న
కడు సూక్ష్మరూపమై కడుపులోపల జొచ్చి। వేగంబుగా చించి వెడలె నంత
అదిదేవకన్యయై యాకాశమున నుండి। తన దుర్వృత్తాంతయును జెప్పి
౨౬ వీడు దైత్యుండు నమ్మకవీని జంపు। పొమ్ము సంజీవి కొండకు ప్రొద్దు వట్లు
నీ కతంబున శాపంబు నాకు నుడిగె। ననుచు దీవించ నరిగె దా నమరపురికి
౨౭ ॥ అంత హనుమంతుండు మగుడి తేజోవంతుండగుచు నరుగుదెంచె కపటపు సయ్యమిం
గనిన నతండిట్లనియె॥
౨౮ తడశితి వేలయింత వడి దాపున నే వశియించు నట్టింటా
మడుగున కేగి రాకునికి మాకనుమానము దోచె నయ్యయి
ఘుడు గల దేని కొంత గురుపూజ విశేషము గాన బెట్టి నీ
వడుగుము మందులే మిటు ప్రియంబగునట్టివి నీకు నిచ్చెదన్
౨౯ అనవుడు కోపమెత్తి పవనాత్మజుడప్పుడు నీకు పూజగా
మ్మనియురముష్టి మై బొడువ నాతడు దీక్షానవక్షిరూపమై

తను గదియంగ వచ్చుటయు దానికి పక్షియుగంబు ద్రుంచి నా
గనిశి మృగేంద్రుడై పొడువ కేసరి పుత్త్రుడు దాని గూల్చినన్
౪౦ అంత సుగ్రీవుడై వచ్చి అనిలతనయ। బ్రతికె సౌమిత్రి మందులు పనిదలంప
వలదు రమ్మని నన్ను భూవరుడు బంపె। మగుడి వారము పద మన్న మాట దెలిసి
౪౧ ॥సుగ్రీవుండని విచారించియు। కాకుండుట యెరింగి వాని బాహుమధ్యంబు వక్షి న
~~వడిచిన~~। నతం డా రూపంబు విడిచి శతశృంగుండై తన్ను నొప్పించిన నలిగి జగత్ప్రాణాత్మ
౪౨ జుండు నాలంబున నడచి। కరంబులం బీడించి। శిరంబు ద్రుంచి పోవైచి సింహనాదంబు
చేసి విజయంబు నైకొని ద్రోణాద్రికిం జనియెనద్భుతా॥
౪౩ ద్రోణాద్రి కరిగి మందులు। వెదకిన లూపన్నో గనిశి వేగంబున న
క్షోణీధర మగలించుచు। పాణితలాగ్రమున బెరికి పట్టుకరాగన్
౪౪ కావలియున్నట్టి గంధర్వగణములు। పదునాల్గువేలు కోపంబుతోడ
నాహవంబొనరింప నందరఁ జొటుకు। వాలముఖంబున వసుధ గూల్చి
గగనవీధిని తీవ్రగతి బోవ మరలి నం। దిగ్రామపురమునందు
తైలయుక్తంబైన తలలతో బొర్లాడ। గలిగిన రామలక్ష్మణుల తెరగు
౪౫ భరతుడా రాత్రి పొడగని భయము దోచి। తోడ రిదుస్స్వప్నదోషంబు తొలగిపోవ
విప్రవరులకు దానంబు వేత్కనిచ్చి। వెలపటనున్న భూపాలు విభుని గాంచి
౪౬ రాముడోయంచు నూహించి రాముడేల। వచ్చు నిచటుకి సౌమిత్రి వనచరాలి
జనకనందన తగడించి జగమెరుంగ। పగర జంపక రానేమి పనిదలంప
౪౭ ॥అని సంశయంబు నొంది కాడని నిశ్చయించి మనోవేగంబున నుదధి దరియం జనుచున
ఘుడు దశానను పంపున మాల్యవంతుండు శానలంగూడి పయోధి మధ్యంబున కునద్దంబు వ
చ్చి హనుమంతుని నదలించి శస్త్రాస్త్రంబులు ధరియించి నతనిపై దారగించి నొప్పించినం
౪౮ గని వాతాత్మజుండు వాలమల్లార్చియార్చి దనుజదళంబులం జలంబున దరమి।
గళంబులం జుట్టి నానాముఖంబులం బారవైచి నంగని మాల్యవంతుండును అతనితో

ప్రశరంబులనొప్పించిన సుదర్శియుద్ధానవెంభుని కంఠంబున వాలంబు దగిలించి రిఝు
రఝురంధ్రిప్పి సముద్రమధ్యంబున బడవైచినవాడును పాతాళంబునకుం జనియె
నక్షణంబా॥

౮౯ మాల్యవంతుని బోకార్చి మానసమున। గగనమండలమెల్లను వగలనార్చి
వచ్చునపుడు శతకోటి వారిజాక్ష। దీప్తిగనుపట్టె ప్రాచీన దిక్కునందు

౯౦ ॥యిట్లువెలుగుచున్న మహౌషధాచలంబు దివ్యదీప్తులుగనుంగొని రామప్రవేశ్వరుల దిసూ
ర్యోదయంబని మనంబునందలంకి। కపిరాజులకిట్లనియె॥

౯౧ అరుగనుగాంటిరే కలయనర్కుడు పూర్వగిరీంద్రశృంగముః
దుదయమునొంది నింక కడునొచ్చిన తమ్మునిప్రాణవాయువుల్
బ్రతుకుటదుర్లభంబనుచు బల్మరు పొక్కెడు చోట మాకుదా
నియ్యడశల్యుడయ్యె కపులార వినుండును మీకుజెప్పెదర్

౯౨ మాకులంబున కెల్లను మహిదలంప। తానె కర్తను చున్నబో ధర్మమగునె
హృదయమందంగమనమది ట్లున్నదయ। డను। కోరిచు పాలుపగవారిగూడినట్లు

౯౩ యీలాగున ద్రాబాడిచిన। మా లక్ష్మణు ప్రాణమేల మగుడును తన్నుర్
గూలగనే శరవిల్లుం। గోలలుదెమ్మనుచునందు కొనునాలోనర్
॥ అనిననృపాలు శేఖరునకు జాంబవంతుండిట్లనియె॥

౯౪ భానుడుగాడు చూడు నరపాలక మందుల కొండ దీప్తులం
మానమువేడు వినుండు వేడ్కతో
వానరశాన లంసెదుర వాయుతనూజుని గారవింపగా
మానవనాథ పంపుమను మాత్రము వచ్చె నతండు తీవ్రతన్

౯౫ అనిమిషులు సన్నుతింపగ। హనుమంతుడు ద్రోణశైలమతిశీఘ్రమునం
గొనివచ్చి నిలిచి రఘురా। మునిశ్రీపాదములకెలమిమ్రొక్కినయంతన్

౯౬ ॥రామచంద్రుండతనిం గాగలించుకొని సుషేణునిం జూచి। నీవీయౌషధంబువ
లనసౌమిత్రి ప్రాణంబులు వడయుమనిన నయ్యధిపునాజ్ఞ శిరంబున దాల్చి వనచర

సహితుండై యపర్వతంబెక్కి తొల్లి దేవతలు అమృతపానంబు చేసినతావులును। నా
రాయణుండు రాహుశిరంబు ద్రుంచినచోటును। బలిచక్రవర్తి యాగంబు చేసినతావు
ను। రాక్షసులు జన్మించినచోటును। యీశ్వరుడు పార్వతిని వివాహంబాడినతావుసు
ను। రాక్షసులు జన్మించిన చోటును యీశ్వరుడు పార్వతిని వివాహంబాడినతావును
యివిమొదలుగా ననేకతావుల ఆనవాళ్లు వానరులకుం దెలుపుచు। నగ్గిరీంద్రంబు
నందు మహౌషధంబులు గానివచ్చి। ప్రయోగింపదడవ యౌషధసామర్థ్యంబువలన।
లక్ష్మణుప్రాణంబులు మగుడి వచ్చె నంత సకలవానరులు ఆనందరసాబ్ధిం దేలిర పుడు సౌ
మిత్రి రామునకు నమస్కరించి కౌగిలించి హనుమంతుని సంతోషించు యీపర్వతంబు
తొల్లి యెక్కువనే యుంచిరమ్మనిన నట్లగావించె ననిన నారదునకు వాల్మీక మహా
మునీశ్వరుండటమీదికథా వృత్తాంతంబెట్టిదని యడిగినా॥

౯౭ జలజాక్ష భక్తవత్సల। జలజాసన వినుతపాద జలజాతసుధా
జలరాశిభవ్యకోజ్వల। జలజాకరచారుహంస జానకినాథా

గద్య॥ ఇతిశ్రీగౌరీశ్వరవరప్రసాదకవితాచమత్కారనారీజనోత్తమ విచక్షణ నిత్యశైవా
చారసంపన్న గురులింగజంగమార్చనవినోద సూరిజనవినుత ఆతుకూరి కేసనశెట్టితన
యమొల్లి విరచితంబైన శ్రీమద్రామాయణమహాకావ్యంబునందు యుద్ధకాండ ద్వితీయా
శ్వాసము॥

14-4-

నెం.	గ్రంధనామము.	విషయము.	కవినామము.	పద్య,	ద్విప,	వ,	కాకితము.	తెలుగులిపి.	పుటలు.	పఙ్త్రులు.	సమగ్ర
[illegible]	[illegible]	[illegible]	[illegible]	ప	〃	〃	〃	〃	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	ప	〃	〃	〃	〃	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	ప	〃	〃	〃	〃	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	ప	〃	〃	〃	〃	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	ప	〃	〃	〃	〃	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	〃	ద్విప	〃	〃	〃	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	〃	〃	వ	〃	〃	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	〃	ద్విప	〃	〃	〃	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	〃	ద్విప	〃	〃	〃	[illegible]	[illegible]	[illegible]